www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

బుధవారం | 14-3-2018 | పేజీలు: 20 + 20 | వెల: రూ. 5.00 | సంపుటి: 58 సంచిక: 328 | విజయవాడ సిటీ*

శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: ద్వాదశి మ. 3.46 తదుపరి త్రయోదశి; నక్షత్రం: శ్రవణం మ. 3.06 తదుపరి ధనిష్ఠ; వర్జ్యం: రా. 7.27-9.11; దుర్ముహూర్తం: మ. 12.01-12.49; అమృతఘడియలు: తె. 5.54 ము.; రాహుకాలం: మ. 12.00-1.30; సూర్యోదయం: 6.28; సూర్యాస్తమయం: 6.22

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

విజయవాడ సిటీ

ఆంధ్రజ్యోతి

బుధవారం 14-3-2018

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ఏపీ కనపడదా?

ఢిల్లీని తలదన్నే రాజధాని ఇస్తామనలేదా?
ఇప్పుడు 1500 కోట్లిచ్చి హేళన చేస్తారా?

ప్రత్యేక హోదా ఐదేళ్లిస్తామని చెప్పలేదా?

నాలుగేళ్లయ్యాక ప్యాకేజీకి 'ఎస్పీవీ' అంటారా?

ఆరు నెలల్లో అన్నీ తేల్చాలని చట్టంలో లేదా?

ఇన్నేళ్లయ్యాక కాదూ, కుదరదని చెబుతారా?

సెంటిమెంటు పేరిట ప్రత్యేక రాష్ట్రం ఇవ్వలేదా?

కట్టుబట్టలతో వస్తే మాత్రం నిధులు ఇవ్వరా?

హైవేల ద్వారా కేంద్రానికి మేం చేసిందే ఎక్కువ

బీజేపీని, కేంద్రాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

రాజధాని, కెమికల్ కాంప్లెక్స్‌తో కేంద్రానికీ డబ్బు

రెవెన్యూ లోటుపై రెండో ఏడాది నుంచే కొర్రీలు

చట్టంలోనివి, హామీలన్నీ తీర్చాల్సిందే: బాబు

ఇంత నిర్లక్ష్యమా?

న్యాయం చేయాల్సింది కేంద్రమే.. సభలో ప్రత్యేక తీర్మానం

భావోద్వేగంతో బాబు కంట తడి

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): "ఎన్నికల ముందు బీజేపీతో పొత్తు ఎందుకు పెట్టుకున్నాం? రాష్ట్రాన్ని తిరిగి కోలుకునేలా చేస్తామని, అభివృద్ధి చేస్తామని, ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మిస్తామని చెప్పారు. ప్రత్యేక హోదా ఐదేళ్లపాటు ఇస్తామన్నారు. అందుకే చేతులు కలిపాం! సెంటిమెంటుతో తెలంగాణ ఇచ్చారు. 60ఏళ్లు కష్టపడిన తర్వాత కట్టుబట్టలతో వచ్చేసిన వారికి మాత్రం సెంటిమెంట్‌తో నిధులు ఇవ్వరా?" అని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని, బీజేపీని గట్టిగా నిలదీశారు.

నవ్యాంధ్రకు న్యాయం

మిగతా 17వ పేజీలో...

60 ఏళ్ల కష్టార్జితం పోతే..

విష్ణుకుమార్ రాజూ... 60ఏళ్ల పాటు సంపాదించుకున్న ఆస్తులు పోతే మీరు ఎలా ఫీల్ అవుతారు? ఇప్పుడు రాష్ట్రం కూడా అలాగే బాధపడుతోంది. సెంటిమెంట్‌తో నిధులు ఇవ్వలేమని కేంద్రం అంటోంది! మరి... అదే సెంటిమెంట్ పేరుతో రాష్ట్రాన్ని విభజించారు కదా? కట్టుబట్టలతో వచ్చిన వారికి మాత్రం నిధులు ఇవ్వరా?

ఏమయ్యాయి ఆ మాటలు..?

'ఢిల్లీని తలదన్నేలా రాజధాని నిర్మిస్తాం. ఐదేళ్లు హోదా ఇస్తాం. నెల్లూరు బిడ్డ వెంకయ్య వల్లే హోదా ఇస్తున్నాం' అని మోదీయే అప్పుడు చెప్పారు. ఆ తర్వాత హోదా ఇవ్వలేం, ప్యాకేజీ ఇస్తామన్నారు. నాలుగేళ్లలో పైసా ఇవ్వలేదు. ఇప్పుడు... ఎస్పీవీ ఏర్పాటు చేసుకోమంటున్నారు! నాలుగేళ్లు గడిచిపోయాక ఏమిటిదంతా?

- చంద్రబాబు



మంగళవారం అసెంబ్లీలో ఉద్వేగంగా ప్రసంగిస్తూ కంటతడి పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు





తిరుపతిలో క్రేన్‌కు తలకిందులుగా వేలాడుతూ నిరసన తెలుపుతున్న శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్

హోరెత్తిన హోదా పోరు

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ సంఘాల ర్యాలీలు

విజయవాడలో స్వర్ణకారుల బంద్

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్‌పై ఉద్యోగ సంఘాల జేఏసీ పోరు హోరెత్తింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉద్యోగ సంఘాలతోపాటు ప్రజలు స్వచ్ఛందంగా ఆందోళనబాట పట్టారు. ఏపీ ఎన్‌జీవోస్ ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం విశాఖ, ఒంగోలు, శ్రీకాకుళం, విజయవాడ, గుంటూరు పట్టణాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు నిర్వహించారు. విభజన సమయంలో ఇచ్చిన 19 హామీలను అమలు చేయాలని విశాఖలో ఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌పై శ్రీకాకుళంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల జేఏసీ గొంతెత్తింది. ఏపీఎన్‌జీవోస్ రాష్ట్ర సహాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు, జిల్లా జేఏసీ చైర్మన్ హనుమంతు సాయిరాం ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో జిల్లా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేక హోదా-ఆంధ్రుల హక్కు నినాదంతో విజయవాడలో శ్రీకామాక్షి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో

మిగతా 18వ పేజీలో...

ఆహా.. ఏం లాబీయింగ్!

కోవింద్ అభ్యర్థిత్వం నాకంటే ముందే ఎలా తెలిసింది?

ప్రధాని వద్దకు ఏ1, ఏ2 ఎందుకు, ఎలా వెళ్తున్నారు?

విశ్వాసం అంటూనే... అవిశ్వాసం ఎలా?

కుట్రలు చేసిన వారికి శాశ్వతంగా నష్టమే

వైసీపీపై సీఎం చంద్రబాబు ధ్వజం

వైసీపీతో తమకు పొత్తేమీ లేదని బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు అంటున్నారు! సరే...! ఏ1, ఏ2లు ప్రధానమంత్రి దగ్గరకు ఎందుకు వెళ్తున్నారు? అదే విషయం ప్రధానినే అడిగాను. వారు అక్రమంగా సంపాదించిన ఆస్తులు రాష్ట్ర ప్రజలవి. అవి రాష్ట్రానికే చెందాలి. రాష్ట్రపతి అభ్యర్థిగా ఎవరిని ఎంపికచేశారన్నది నాకంటే ముందు వైసీపీకి ఎలా తెలిసింది? బిహార్ గవర్నర్‌గా ఉన్న కోవింద్ దగ్గరకు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అందరికంటే ముందుగా వెళ్లి అభినందనలు ఎలా చెప్పగలిగారు? కోవింద్ రాష్ట్రపతి అభ్యర్థి అని ఆ తర్వాతే నాకు తెలిసింది. అహా! ఎంత

మిగతా 17వ పేజీలో...

జగన్‌తో రహస్య ఒప్పందాల్లేవు

హోదా వస్తుందో లేదో చెప్పలేను

రైల్వే జోన్ రాదని ఎవరు చెప్పారు?

తెచ్చే బాధ్యత బీజేపీదే

బీజేపీ పక్ష నేత విష్ణుకుమార్‌రాజు

18

కేంద్రం అదే మాట...

వేతన బకాయిల పోటు రాష్ట్రానిదే!

లోటులో భర్తీ చేయలేం.. రెవెన్యూ లోటు 4117 కోట్లే

కాకినాడ సోలార్ సిటీకి గడువు ముగిసింది

ఇకపై దానికి నిధులు ఉండవు: కేంద్రం

విందు రాజకీయం

సోనియా విందుకు 19 పార్టీల నేతల హాజరు

టీడీపీ, టీఆర్ఎస్, బీజేడీలకు అందని పిలుపు

స్నేహపూర్వకమే.. రాజకీయాలు లేవు

కాంగ్రెస్ ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా వెల్లడి

20



విందుకు హాజరైన విపక్ష నేతలతో సోనియా

ఆధార్‌కు గడువు లేదు

31 డెడ్‌లైన్ పొడిగింపు

రాయితీలు పొందాలంటే అనుసంధానం తప్పదు

మొబైల్ ఫోన్లు ఆగిపోవు



16

ఎస్‌బీఐ కస్టమర్లకు ఊరట

పెనాల్టీ చార్జీలు 75% తగ్గింపు

ఏప్రిల్ 1 నుంచి అమలులోకి

15

గేట్ తరహాలో ఐఐటీ-జేఈఈ

ఉపసంఘం నిర్ణయం

ఆన్‌లైన్‌లో పరీక్షలు

మే 20న 2 సెషన్లలో..

20



శాసన సభ్యత్వం రద్దుకు నిరసనగా దీక్ష చేపట్టిన కోమటిరెడ్డి, సంపత్‌లతో జానా, భట్టి

ఇద్దరిపై వేటు

కోమటిరెడ్డి, సంపత్ శాసనసభ్యత్వం రద్దు

తెలంగాణ అసెంబ్లీ సంచలన నిర్ణయం

తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ చరిత్రలో తొలిసారి

ప్రతిపక్ష నేత సహా కాంగ్రెస్ పక్షమంతా సస్పెండ్

బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకూ అమలు 20

జానారెడ్డితోపాటు మొత్తం 11 మందిపై చర్య

మండలిలోని ఆరుగురు కాంగ్రెస్ సభ్యుల వెలి

22 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు

'ఫిరాయింపు' పిటిషన్‌పై కౌంటర్‌కు హైకోర్టు ఆదేశం 17

జనంలోకి జనసైన్యం!

17

జనసేన పార్టీ ఆవిర్భావ మహా సభ నేడే

పవన్ పార్టీ దశా, దిశా వెల్లడి

నాగార్జున వర్సిటీ ప్రాంతంలో సభా వేదిక

భారీగా జన సమీకరణ.. బస్సుల ఏర్పాటు

ఏర్పాట్లు పరిశీలించిన జనసేన అధినేత





మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేదికపై కళాకారుల రిహార్సల్స్



మందుపాతర పేలుడుతో తలకిందులైన వాహనం

మావోయిస్టుల ప్రతీకారం

సీఆర్‌పీఎఫ్ వాహనం పేల్చివేత.. 9 మంది జవాన్లు మృతి

పేలుడు సమయంలో 100 మంది నక్సల్స్ అక్కడే

బైక్‌లపై అనుసరిస్తున్న జవాన్లపైనా కాల్పులు, బాంబులు

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా అడవుల్లో ఘటన

భద్రాచలం, చింతూరు, రాయ్‌పూర్, మార్చి 13: ఛత్తీస్‌గఢ్ అడవులు భారీ పేలుడు, కాల్పుల మోతతో దద్దరిల్లాయి. ఇటీవల పోలీసులు జరిపిన ఎన్‌కౌంటర్‌లో 10మంది సహచరుల మృతిపై రగిలిపోతున్న మావోయిస్టులు ప్రతీకారం తీర్చుకున్నారు! సీఆర్పీఎఫ్ బృందం ప్రయాణిస్తున్న వాహనాన్ని లక్ష్యంగా చేసుకొని.. పెద్ద మొత్తంలో ఐఈడీ బాంబులు పేల్చారు! ఈ ఘటనలో కనీసం 9మంది సీఆర్పీఎఫ్

మిగతా 16వ పేజీలో...

కయ్యం – వియ్యం

ఇంతకాలమూ కాలుదువ్వినవారే ఇప్పుడు చర్చలకు సిద్ధపడటం చూసి ప్రపంచం నిర్ఘాంతపోతున్నది. అమెరికా ట్రంప్‌కు, ఉత్తరకొరియా కిమ్‌కు అనేక సారూప్యాలున్నాయి. స్వభావాలు ఒక్కటి కాబట్టే, ప్రణాళికబద్ధంగానూ, విస్తృతమైన సంసిద్ధతతోనూ, నిర్దిష్టమైన ఎంజెడాతోనూ జరగాల్సిన శిఖరాగ్ర సమావేశం ఇట్టే నిర్ణయమైపోయింది. ఇప్పటిదాకా ఒకరిమొఖం ఒకరు చూసుకోనివారు, జంధ్యాల సినిమాలో మాదిరి నోటికొచ్చిన పదాలన్నింటితోనూ తిట్టుకున్నవారూ ఇలా హఠాత్తుగా శాంతికాముకులుగా మారి, కూర్చుని మాట్లాడుకోబోతున్నామని అంటే ప్రపంచం నిర్ఘాంతపోదా?

'సన్నాహాలూ, సంసిద్ధతలతో నిమిత్తం లేదు, ఎదురెదురుగా కూర్చుని మాట్లాడుకుందాం' అని ప్రతిపాదించిన కిమ్‌నూ, వెంటనే తలూపిన ట్రంప్‌ను అభినందించాల్సిందే. సమయం, తేదీ ఖరారు కాలేదని అమెరికా అంటున్నప్పటికీ, మే నెలలో జరుగుతాయన్న ఉత్తరకొరియా మాటే నిజం కావచ్చును. దక్షిణకొరియా ఒలింపిక్స్‌లో ఉత్తరకొరియా పాల్గొనడం, ట్రంప్‌కుమార్తె ఇవాంక అక్కడకు పోవడం ఈ పరిణామాలకు పునాది. ఈ ప్రతిపాదనలో కిమ్ అనేక హామీలు ఇచ్చినట్టు అమెరికా చెబుతున్నది. అణునిరాయుధీకరణకు సిద్ధమనీ, కనీసం సమావేశం ముగిసేవరకూ క్షిపణిపరీక్షలు జరపబోనని కిమ్ హామీ ఇచ్చినట్టూ వైట్‌హౌస్ అంటున్నది. ఆ లేఖలోని హామీలు, కోరికలు ఏమిటో ఎవరికీ తెలియదు కానీ, ఈ కీలకమైన సందర్భంలో కిమ్ కిమ్మనకపోవడం విశేషం. కిమ్ ప్రతిపాదనలో నిజాయితీ ఉండబట్టే ట్రంప్ తక్షణం సరేనన్నారని కొందరి విశ్లేషణ. ఉత్తరకొరియా ధాటికి గడగడలాడిపోతున్న దక్షిణకొరియా ఎప్పటినుంచో కిమ్‌ను రెచ్చగొట్టవద్దని ట్రంప్‌ను ప్రాధేయపడుతున్నది. కిమ్‌ను నయాన తప్ప భయాన లొంగదీయడం అసాధ్యమని ఆ దేశం అంటున్నది. ఈ నేపథ్యంలో, కిమ్ ప్రతిపాదనపట్ల దక్షిణకొరియా వెలిబుచ్చుతున్న ఆశాభావానికి విలువ ఇవ్వకపోయినా, నిరంతరం కిమ్‌ను అనుమానించే, నిందించే జపాన్ వైఖరిలో వచ్చిన మార్పు కూడా కొంత విశ్వాసం కలిగిస్తున్నది. కిమ్ ప్రతిపాదనలు నమ్మశక్యం కానివనీ, ట్రంప్ అంగీకారం సరైనది కాదని తొలుత వ్యాఖ్యానించిన జపాన్, దక్షిణకొరియా ఇంటలిజెన్స్ అధినేత రాక తర్వాత సానుకూలంగా మారిపోయింది.

ఎక్కడ, ఎప్పుడు, ఎలా అన్న విషయాలు ఇదమిత్థంగా తేలలేదు కనుక, ఎవరికి తోచింది వారు చెబుతున్నారు. ఉభయకొరియాల మధ్యా ఉన్న సంధిగ్రామం పాన్ మున్జుమ్‌లో వీరిద్దరూ భేటీ అవుతారని కొందరూ, రెండుదేశాలతోనూ సంబంధం లేని చైనా వంటి మరోచోట భేటీ జరుగుతుందని మరికొందరూ, ట్రంప్ రమ్మంటే వాషింగ్టన్ వెళ్ళడానికి కూడా కిమ్ సిద్ధంగా ఉన్నారని ఇంకొందరూ అంటున్నారు. సముద్రం మధ్యలో చర్చలు జరుపుతారనీ, ఎలాగూ ఫలితానివ్వవు కనుక అక్కడే ముంచేసి తిరిగొస్తారని కొన్ని అనుమానపక్షులు అంటున్నాయి. అధికారం చేపట్టిననాటినుంచి ఒక్క విదేశీ అధినేతను కూడా కలవని కిమ్ ఈ చర్చలకు ముందు దక్షిణకొరియా అధ్యక్షుడు మూన్ జే ఇన్‌ను కలుసుకోబోతున్నారు. పరస్పరం కలబడే ఇద్దరినీ ఒకచోట కూర్చోబెడుతున్నది ఆయనే. అమెరికా–ఉత్తరకొరియా మధ్య ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరిన తరువాత కూడా నేరుగా అధ్యక్షులనే చర్చలకు ఒప్పించగలగడం చిన్న విషయం కాదు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికకాగానే ఓ శక్తిమంతమైన క్షిపణిని ప్రయోగించి వెల్‌కమ్ చెప్పినదాది క్షిపణి ప్రయోగాలతోనూ, హైడ్రోజన్ బాంబు పరీక్షలతోనూ కిమ్ ఆయనను ఎంతో రెచ్చగొట్టాడు. కిమ్ గిల్లుతున్న కొద్దీ ట్రంప్ మరింత రెచ్చిపోతూ యుద్ధవిమానాలతోనూ, సైన్యంతోనూ, మారణాయుధాలతోనూ కొరియా ద్వీపకల్పాన్ని నింపేయడం ఆరంభించారు. ఇక ఇద్దరి మధ్యా మాటల యుద్ధానికి అంతే లేకపోయింది. ఐక్యరాజ్యసమితి తొట్టతొలి ప్రసంగంలోనే కిమ్‌ను అవమానకరమైన పేర్లతో సంబోధించిన ఘనత ట్రంప్‌ది. ఇంతటి ఉద్రేకపూరితమైన వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయినందునే అత్యధికులకు ఈ చర్చల మీద నమ్మకం కలగడం లేదు. తొందరపాటు నిర్ణయాలకు, ఆవేశానికీ ప్రతీకైన ట్రంప్ ప్రమాదాలను పసిగట్టకుండా కిమ్ హామీలకు తలూపివచ్చేస్తారని కొందరి భయం. రెండు దేశాల అధ్యక్షులు చర్చలకు కూర్చోబోయే ముందు దిగువ, మధ్యస్థాయి భేటీలు అనేకం జరిగి, కీలకమైన అంశాల్లో అడుగుముందుకు పడి, వివాదాస్పదమైనవి పైస్థాయి చర్చల్లో పరిష్కారం కావడం సహజంగా జరిగే ప్రక్రియ. అంతాసవ్యంగా, పరిష్కారానికి వీలైన వాతావరణం ఉన్నదనుకున్నప్పుడే అధ్యక్షులు నేరుగా చర్చలకు కూర్చుంటారు. ఇంతవరకూ ఘర్షణలు, ఆంక్షలు, వ్యతిరేకతలే తప్ప సానుకూల వాతావరణం అంటూ ఏదీలేని స్థితిలో ఇలా అధ్యక్షులు నేరుగా భేటీకావడం వల్ల విఫలం తప్ప విజయం అసాధ్యమని కొందరి వాదన. ఈ స్థాయి చర్చలు ఒకసారి విఫలమైతే యుద్ధమే తప్ప మరోపరిష్కారం మిగలదని వారి భయం. అణునిరాయుధీకరణ, అణ్వాయుధాల తయారీ, అణ్వాయుధ దేశంగా ఉత్తరకొరియాను గుర్తించడం, కొరియా ద్వీపకల్పం నుంచి అమెరికా తన సమస్త సైనికశక్తినీ ఉపసంహరించుకోవడం ఇత్యాదివి సులువుగా పరిష్కారమయ్యే అంశాలు కావు. కిమ్, ట్రంప్ వైఖరి తెలిసిన ప్రపంచం ఈ భేటీని అనుమానిస్తున్నప్పటికీ, భేటీ సజావుగా సాగి ఈ అంశాల్లో ఎంతోకొంత పురోగతి సాధించగలిగితే ఇరువురూ చరిత్రలో నిలిచిపోతారు.

'స్మార్ట్' సంఘాలు!

రాచరిక వ్యవస్థ అమలులో ఉన్న ఏ దేశంలోనైనా ప్రజాసంఘాలకు స్థానముండదు. భావస్వేచ్ఛకు, వాక్ స్వాతంత్ర్యానికి అసలే ఆస్కారముండదు. అలనాడు హైదరాబాద్ సంస్థానం ప్రజా జీవితంలో ఎటువంటి సంఘాలు ఉండేవి కావు. సంఘ నిర్మాణం జరగకుండా నిజాం ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు తీసుకొనేది. ప్రజలు సంఘటితమవ్వడాన్ని ప్రజాస్వామ్య పాలకులూ సహించలేరు కదా. మరి కట్టుదిట్టమైన రాచరిక పాలనలో ఉన్న నేటి గల్ఫ్ దేశాలన్నింటిలోనూ ఎవరు కూడా ఏ రకమైన సంఘాన్ని ఏర్పాటు చేయడానికి అవకాశం లేనే లేదు. అందునా జీవనోపాధికి వచ్చిన ఇతర దేశాల ప్రజలు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం పూర్తిగా చట్ట విరుద్ధం.

ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు కొందరు సంఘాల పేరిట దుబాయిలో ఫేస్‌బుక్ ఖాతాలు తెరిచారు. అయితే దుబాయి ప్రభుత్వం హెచ్చరించడంతో ఆ అకౌంట్లు డిలీట్ చేసారు. ఫేస్‌బుక్‌లో ఒక రాజకీయ వ్యాఖ్య చేసినందుకు ఒక తెలుగు ప్రవాస యువకుడు జైలు పాలయ్యాడు. కారాగారంలో మగ్గుతూ దాదాపుగా మతిస్థిమితం కోల్పోయాడు. ఆ యువకుడిని ఆదుకోవడానికి మన దౌత్యాధికారులు ప్రయత్నించినా అతనికి కనీసం బెయిల్ కూడా దొరకలేదంటే గల్ఫ్ దేశాలలో చట్టాలు ఎంత కఠినంగా ఉంటాయో ఊహించుకోవచ్చు.

ఈ ఎడారి దేశాలలో పెద్ద సంఖ్యలో నివసిస్తున్న వివిధ దేశాల వారు, ముఖ్యంగా భారతీయులు తమ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా అప్పుడప్పుడు స్థానిక చట్టాలకు లోబడి ఏమైనా సాంస్కృతిక కార్యకలాపాలు అదీ నాలుగు గోడల మధ్య జరుపుకొంటుంటారు. అటువంటి సందర్భాలలో భారతీయ అధికారుల విజ్ఞప్తితో స్థానిక ప్రభుత్వాధికారులు అందుకు అనుమతిస్తారు. ఈ వేడుకలు, కార్యకలాపాలలో రాజకీయాలు లేదా సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ అరబ్బులను, వారి సంప్రదాయాలను, చట్టాలను వేలెత్తి చూపడం నిషేధం. నిజానికి ఈ విషయమై గల్ఫ్ దేశాల అధికారుల కంటే ముందు భారతీయ అధికారులే అభ్యంతరం తెలుపుతారు.

> **గల్ఫ్ లేఖ**
>
> **ఒక్క స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు పలువురు ప్రవాసులు రాత్రికి రాత్రి సంఘాలుగా ఏర్పడుతున్నారు. ఈ సంఘాల నాయకులకు సేవాభావం తక్కువ. హైదరాబాద్ వెళ్ళి మీడియా ముందు మాట్లాడడానికి వీరికి సమయం, సందర్భం లభిస్తుందిగానీ తమ కళ్ళెదుట ఎవరైనా నిస్సహాయంగా ఉంటే వారిని కనీసం కారులో ఎక్కించుకొని ఆస్పత్రికో లేదా లేబర్ కోర్టుకో తీసుకు వెళ్ళే తీరిక ఉండదు!**

ఈ నేపథ్యంలో కార్యక్షేత్రంలో నలుగురిలో నారాయణగా ఉంటూ కొందరు సేవా దృక్పథంతో వ్యవహరిస్తుంటారు. వివిధ అంశాలపై ఒక స్పష్టమైన అవగాహన ఉండడంతో పాటు రాజకీయ ఆసక్తిని కూడా వీరు ప్రదర్శిస్తుంటారు. ఇటువంటి వారు ప్రవాస ప్రముఖులుగా గుర్తింపు పొందేవారు. మరి కొందరు తమ కుటుంబాల ఉల్లాసం కొరకు నలుగురితో కలిసి అప్పుడప్పుడూ విందులు, వినోదాలు ఏర్పాటు చేసుకోవడానికై భాషా సంస్కృతుల పేరిట సంఘాలు నెలకొల్పుకోవడం జరిగేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోతోంది. ఎజెండా అవసరం లేకుండా ఒక్క స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు చాలామంది రాత్రికి రాత్రి సంఘాలుగా ఏర్పడుతున్నారు. ఈ సంఘాలకు నాయకులు అడ్డగోలుగా పుట్టుకొస్తున్నారు. వీరికి సేవాభావం తక్కువ. ఈ నాయకుల తాపత్రయమంతా సామాజిక మాధ్యమాలలో చౌకబారు ప్రచారం కొరకేనని చెప్పక తప్పదు.

తమ ప్రయోజనాలను సాధించుకోవడానికి సమస్యలను అన్వేషిస్తున్నారు. ఎవరెవరో మాటలను మరీ అరువు తెచ్చుకొని మాట్లాడుతున్నారు. తాము లేవనెత్తుతున్న సమస్యలపై వీరికి కనీస అవగాహన ఉందని కూడా చెప్పలేము. అటు ఇటు తిరిగి ఎక్కడో ఏడారిలో స్థానిక ప్రభుత్వం చేయవల్సిన పనిని స్వదేశంలోని రాష్ట్ర ప్రభుత్వాల నెత్తిన మోపి చేతులు దులుపుకొంటున్నారు. పని వేళలు ముగించుకొని వచ్చిన తర్వాత సాయంత్రం కాలక్షేపం కొరకు ఫేస్‌బుక్ సేవలు చేయడానికి వస్తున్న నాయకుల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతున్నది. గల్ఫ్ దేశాలలో ఫేస్‌బుక్‌తో కాకుండా క్షేత్ర స్థాయిలో ఒక ప్రభుత్వ కార్యాలయం నుంచి మరొక ప్రభుత్వ కార్యాలయానికి తిరగవల్సి ఉంటుంది. ఇది డిజిటల్‌గా సాధ్యం కాదు. అదే కనుక సాధ్యమైతే సినీ నటి శ్రీదేవి కేసు వ్యవహారం ఈ–మెయిళ్ళ ద్వారా జరిగి వుండాల్సింది. కానీ ఆ విధంగా జరుగలేదనే వాస్తవాన్ని గుర్తించాలి.

మన కేరళ సోదరులు క్షేత్రస్థాయిలో ఉండి పని చేస్తారు. అందరికీ వీలైన విధంగా తోడ్పాటు అందిస్తారు. మరి మనమో? మనతో అది కాని పని. అదే ఫేస్‌బుక్‌లో కామెంట్ అంటే ఒకే గానీ కష్టాల్లో ఉన్న వ్యక్తిని, ఎంతదూరంలో ఉన్నా వెళ్ళి ఆదుకోవడం అంటే కుదరని పని. హైదరాబాద్ వెళ్ళి మీడియా ముందు మాట్లాడడానికి తెలుగు ప్రవాస నాయకులకు సమయం, సందర్భం లభిస్తుంది. అయితే తమ కళ్ళెదుట ఎవరైనా నిస్సహాయంగా ఉంటే వారిని కనీసం కారులో ఎక్కించుకొని ఆస్పత్రికో లేదా లేబర్ కోర్టుకో తీసుకు వెళ్ళే తీరిక ఈ నాయకులకు ఉండదు.

■ **మొహమ్మద్ ఇర్ఫాన్**
ఆంధ్రజ్యోతి గల్ఫ్ ప్రతినిధి

ప్రియమైన పదవతరగతి విద్యార్థులారా!

ఇన్నాళ్ళు అమ్మచాటు బిడ్డగా, నాన్న ప్రేమ మూటగా, గురువు జ్ఞాన అర్థిగా సాగిన మీ జీవితం ఇప్పుడు బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టబోతుంది. అందుకు తొలిమెట్టయిన పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న మీ అందరికీ శుభాకాంక్షలు.

మిమ్మల్ని మీరు నిరూపించుకునే ఈ ప్రయత్నంలో మీకు అంతా శుభమే జరుగుతుంది. ఎందుకంటే సంవత్సరమంతా కష్టపడి అభ్యాసం ఆరోప్రాణంగా బతికారు కదా! అటువంటి మీ కష్టం జీవితమంతా శుభంగా నిలవాలంటే, సమయాన్ని వృథా చేయకండి. అలాగే జవాబులు రాసే విషయంలో కూడా మీమీద మీరు నమ్మకాన్ని కలిగి ఉండండి. ఇతరులపై ఆధారపడితే మీ ముందు జీవితంలో కూడా ఇంకొకరిపై ఆధారపడే పరిస్థితి రావచ్చు. అంతేకాదు మనం చదివిన చదువూ జీవితానికి ఉపయోగపడాలి కానీ సర్టిఫికెట్‌కి కాదు. అట్లా నేర్చుకోకుండా సంపాదించుకున్న మార్క్స్ మిమ్మల్ని ఎప్పటికీ విజయతీరాన్ని చేర్చలేవు. అందుకే ఒక ప్రణాళిక ప్రకారం సమయాన్ని విభజించుకొని పద్ధతిగా చదవండి. అప్పుడు విజయం మీకు దాసోహమవుతుంది. రాని విషయాల గురించి ఎక్కువగా గాబరాపడకండి. వచ్చిన వాటినే సంతోషంగా రాసి, రానివాటిని కొద్దికొద్దిగా నేర్చుకొనే ప్రయత్నం చేయండి. ప్రతి ఒక్కరు అన్ని విషయాల్లో నిష్ణాతులు కాలేరు. ఒక్కొక్కరు ఒక్కో విషయంలో ప్రతిభ కలిగి ఉంటారు.

అంతేకాదు పిల్లలూ! కష్టపడి పని చేసే తత్వం, కొద్దిపాటి ఆలోచనా జ్ఞానం, ప్రణాళికతో కూడిన పయనం మీకుంటే చాలు. మీకిష్టమైన ఏ రంగంలోనైనా తిరుగులేని విజేత అవుతారు. కానీ పదవతరగతి మాత్రం మీరు కఠినమనుకున్న సబ్జెక్టుల్లో అయినా కనీసం పాస్ కావాలి కదా! అందుకు కొంచెం కష్టపడాల్సి ఉంటుంది అంతే.

మన భారతీయ విద్యార్థులు, అందులో తెలుగు తేజాలు జగతికి జ్ఞాన బీజాలని ఎప్పుడూ ఋజువు అవుతున్నదే కదా!అదే స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలతో,

సదా మీ విజయాన్ని కాంక్షించే,
తెలుగు ఉపాధ్యాయిని,

– పద్మ త్రిపురారి

సభా ప్రతిష్టంభన ఎవరికి మేలు?

స్థూలంగా చూస్తే పార్లమెంట్‌ను స్తంభింపచేస్తున్నది ప్రతిపక్షాలు అనే అభిప్రాయం కలుగుతుంది. రకరకాల విన్యాసాలు, వేషధారణలు, ప్లకార్డులతో సభల్లో నినాదాలు చేస్తున్నవారిదే అంతా తప్పు అనిపిస్తోంది. వారిని ఆ పరిస్థితికి పురికొల్పిందెవరో ఆరా తీస్తే అది అధికార పక్షమేనని అర్థమవుతుంది.

ఇండియాగేట్



■ ఎ. కృష్ణారావు

శీతాకాలం చెదరి, ఆకులు రాలే కాలం వసంతాగమనానికి సూచికను అందిస్తున్న వేళ భారత ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమైన వ్యవస్థకు చిహ్నమైన పార్లమెంట్ భవనం బీటలు వారినట్లు కనపడుతోంది. లోక్‌సభలో చర్చలు ఆలకిం చేందుకు, నేతల్ని చూసేందుకు ఉదయాన్నే బారులుకట్టిన వీక్షకులు, స్కూలు పిల్లలు కనపడతారు. వారు తమకు కేటాయించిన సమయానికి గంట ముందు లోపలికి వచ్చి, అడుగడుగునా తనిఖీలకు గురై, విశాలమైన ప్రాంగణాన్నీ, భవనాన్ని చూసి ఆశ్చర్యపోతూ గేట్ నంబర్ 2 గుండా ప్రవేశించి మెట్లెక్కి గ్యాలరీలో కూర్చుని కూర్చోగానే ఎంపీలు నినాదాలుచేస్తూ వెల్‌లోకి దూసుకు రావడం, స్పీకర్ మరుసటి రోజుకు వాయిదా వేయడం క్షణాల్లో జరిగిపోతుంది. అంతే భద్రతా సిబ్బంది వారిని మళ్లీ బయటకు పంపిస్తే ఉదయం నుంచీ లోపలికి రావడానికి తాము పడ్డ కష్టాలు గుర్తుకు వచ్చి, 'చోటా మోదీ బడా మోదీ ఏక్ హై.... వీ వాంట్ స్పెషల్ స్టేటస్, కావేరీ బోర్డును ఏర్పాటు చేయాలి' అన్న నినాదాలు తమ చెవుల్లో మార్మోగుతుండగా ఇంటి దారిన పడతారు. కనీసం రాజ్యసభలోనైనా వారికి ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు ఎంపిల ధోరణిని నిరసిస్తూ, పార్లమెంట్ ప్రమాణాలు గుర్తుచేస్తూ చేసే అనర్గళ ప్రసంగం వినే అవకాశం లభిస్తుంది. ఏమైనా పార్లమెంట్ నినాదాలు వినేందుకు, ధర్నాలు చూసేందుకు, ఒకరిపై ఒకరు దూషణ భూషణలు చేసేందుకు ఉపయోగించుకునే



ప్రదేశం అనే అభిప్రాయం వారి మనస్సుల్లో స్థిరపడిపోతుంది.

ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్లమెంట్ తొలివిడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత మొత్తం 9 రోజుల్లో కేవలం నాలుగు రోజులు మాత్రమే సభ సజావుగా జరిగింది. రాష్ట్రపతి ప్రసంగం, ఆర్థిక సర్వే, బడ్జెట్ ప్రవేశపెట్టడం, వాటిపై చర్చ పూర్తి కాగానే సభ్యులు వెల్‌లోకి దూసుకురావడం ప్రారంభించారు. ప్రధానంగా ఎన్డీఏ భాగస్వామ్య పార్టీ అయిన తెలుగుదేశం సభ్యులు బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరగడం, ఇతర డిమాండ్లను పరిష్కరించకపోవడంతో నిరసన తెలిపారు. సభ మధ్యంతర విరామం కోసం వాయిదా పడి మళ్లీ మార్చి 5న మలివిడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. ఈ సారి డిఎంకె, అన్నాడిఎంకె, తృణమూల్ కాంగ్రెస్ తదితర పార్టీల సభ్యులు కూడా వెల్‌లోకి ప్రవేశించి ప్లకార్డులతో నినాదాలు చేయడం కొనసాగించారు. దాదాపు ఏడు రోజులుగా పార్లమెంట్ సాగడం లేదు. పార్లమెంట్‌లో బిజెపి బలం 274 కాగా కాంగ్రెస్ బలం 48. ఈ 322 మంది సభ్యులు పోగా ప్రస్తుతం 214 మంది ప్రాంతీయ పార్టీలు, వామపక్ష పార్టీలకు చెందిన వారే. ఒక పార్టీ మెజారిటీ సభ్యులతో అధికారంలోకి వచ్చినప్పటికీ ఒక బలమైన ప్రతిపక్ష పార్టీ లేకపోతే పార్లమెంట్‌లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రస్తుతం సభ జరుగుతున్న తీరే నిదర్శనం. 2019లో ఈ పరిస్థితి మరింత తీవ్రతరమవుతుందా, కాంగ్రెస్ పుంజుకోకపోతే బిజెపి, కాంగ్రెసేతర పార్టీలు ఎలా పార్లమెంట్‌ను శాసిస్తాయి అన్నది ఆసక్తికరమైన పరిణామం.

విచిత్రమేమంటే రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్‌పై చర్చ పూర్తి కావడం, ముఖ్యమైన బిల్లులు ఆమోదం పొందేలా చూసుకోవడం తప్ప ప్రభుత్వానికి పార్లమెంట్ సజావుగా సాగాలన్న ఆసక్తి ఉన్నట్లు కనపడడం లేదు. బడ్జెట్ సమావేశాల మొదటి నాలుగు రోజులు మాత్రం అడపాదడపా ఉభయ సభల్లో తళుక్కుమని మెరిసి, ప్రసంగ పాటవం ప్రదర్శించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ తర్వాత తన దృష్టి విదేశీ పర్యటనలు, విదేశీ అతిథుల ఆహ్వానం, ఎన్నికల రాజకీయాలు వంటి పార్లమెంట్ వెలుపలి కార్యకలాపాలపై మళ్లించారు. బిజెపి అధ్యక్షుడు అమిత్ షాకు కూడా ఎన్నికల వ్యూహరచనపై దృష్టి మళ్లించేందుకు పార్లమెంట్ ప్రతిష్టంభన అవకాశం కలిగించింది. గతంలో పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రులుగా ఉన్న కమల్ నాథ్, గులాంనబీ ఆజాద్, వెంకయ్యనాయుడు లాంటి వారు సభ సజావుగా జరిగేందుకు ఇతర పార్టీల నేతలతో చర్చించేవారు. యుపిఏ హయాంలో ప్రస్తుతం బిజెపికున్న సంఖ్యాబలం లేనందువల్ల కమల్ నాథ్ అన్ని రకాల మార్గాలను ఉపయోగించి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపచేసుకునేవారు. ఇప్పుడు ఆ వ్యూహరచన చేసే శక్తి గానీ, స్వతంత్రత కాని ప్రస్తుత పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి అనంత్ కుమార్‌కు లేవు.

నిజానికి తాము ప్రతిపక్షంగా ఉన్న రోజుల్లో పార్లమెంట్‌ను ప్రతిష్టంభింపచేసిన బిజెపితో పోలిస్తే ఇవాళ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రతిష్టంభన తక్కువ. 2జీస్పెక్ట్రమ్, బొగ్గుబ్లాకుల కేటాయింపులు, కామన్ వెల్త్ క్రీడలపై బిజెపి నేతలు ఉభయ సభల్లో రోజుల తరబడి గందరగోళం సృష్టించారు. 'పార్లమెంట్ సాగేందుకు అనుమతించకపోవడం కూడా ప్రజాస్వామ్యంలో ఒక పద్ధతి' అని అప్పుడు ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ సమర్థించుకున్నారు. ఇక రాజ్యసభలో బిజెపి నేతగా ఉన్న అరుణ్ జైట్లీ కూడా 2012 లో రాసిన ఒక వ్యాసంలో సభను ప్రతిష్టంభింపచేయడం ద్వారా తాము ఒక సందేశం పంపామని చెప్పారు. 'పార్లమెంట్ లో జవాబుదారీ విధానాన్ని కాలరాసినప్పుడు, చర్చలను ఈ జవాబుదారీ విధానాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఉపయోగించుకుంటున్నప్పుడు, పార్లమెంట్‌ను స్తంభింపచేయడం ప్రతిపక్షాలు అవలంబించే న్యాయసమ్మతమైన వ్యూహం' అని ఆయన చెప్పుకున్నారు. 'పార్లమెంట్ పని సాగనివ్వకపోవడమే ముఖ్యమైన పని..' అని ఆయన వాదించారు. ఇప్పుడు అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రి అయ్యారు. నాడు పార్లమెంట్ స్తంభింపచేయాడన్ని వ్యూహంగా భావించిన జైట్లీ ఇప్పుడు ప్రతిపక్షాలను సభా కార్యకలాపాలకు విఘాతం కలిగించే శక్తులుగా అభివర్ణిస్తున్నారు.

స్థూలంగా చూస్తే ప్రస్తుతం పార్లమెంట్‌ను స్తంభింపచేస్తున్నది ప్రతిపక్షాలు, ఇతర పార్టీల సభ్యులు అనే అభిప్రాయం కలుగుతుంది. రకరకాల విన్యాసాలు, వేషధారణలతో, ప్లకార్డులతో సభల్లో నినాదాలు చేస్తున్న వారిదే అంతా తప్పు అని అనిపిస్తోంది. కాని వారిని ఆ పరిస్థితికి పురికొల్పిందెవరో ఆరా తీస్తే అది గతంలోనైనా, ఇప్పుడైనా అధికార పక్షమేనని అర్థమవుతుంది. కొన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించగలిగి ఉండి కూడా పరిష్కరించడానికి సంసిద్ధత వ్యక్తం చేయకపోవడానికి కూడా కారణాలు ఉండవచ్చు. ఉదాహరణకు కర్ణాటక, తమిళనాడుల మధ్య నదీజలాల వివాదాన్ని పరిష్కరించేందుకు బోర్డును ఏర్పాటు చేసే విషయంపై ఒక పథకాన్ని రూపొందించేందుకు సుప్రీం కోర్టు ఆరు వారాల పాటు సమయం ఇచ్చింది. బోర్డు ఏర్పాటు చేసినా, పథకాన్ని ప్రకటించినా కర్ణాటక ఎన్నికల్లో ప్రజలు తమను వ్యతిరేకిస్తారని బిజెపికి తెలుసు. ఎన్నికల కమిషన్ షెడ్యూలుతో పాటు ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చి నిర్ణయాన్ని వాయిదా వేసేందుకు అవకాశం కోసం ప్రభుత్వం సహజంగానే ఎదురు చూస్తుంది. మరి తమిళనాడు ఎంపిలు వెల్‌లోకి వచ్చి నిరసన తెలిపితే పార్లమెంట్ ప్రతిష్టంభనకు ఎవర్ని నిందించాలి?

యుపిఏ హయాంలో బడ్జెట్ ఆమోదించడానికి తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్ ముఖర్జీ తెలంగాణ ఎంపిలను ప్రాధేయపడాల్సి వచ్చింది. ఆతర్వాత కొద్ది రోజులకు ఆంధ్రా ఎంపిలు నిరసన తెలిపితే అధికార పక్షమే చూస్తూ ఉండిపోవాల్సి వచ్చింది. ఒక సమస్యను అన్ని వర్గాలకూ సానుకూలంగా ఎలా పరిష్కరించాలో తెలియకుండా వ్యవహరించినందువల్లే నాడు ఆ పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు మళ్లీ ఎన్డీఏ భాగస్వామ్యంలో ఉన్న తెలుగుదేశం ఎంపిలే గందరగోళం సృష్టించడానికి కారణం కూడా అధికార పక్షమే. నిజానికి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన హామీలను ఇరు వర్గాలకు ఆమోదయోగ్యంగా అమలు చేసిఉంటే, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్నేహపూర్వక వాతావరణం ప్రదర్శించివుంటే నాలుగు సంవత్సరాల తర్వాత తెలుగుదేశం ఎంపిలు వెల్‌లోకి ప్రవేశించే అవసరం ఉండేది కాదు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం కోరిన రిజర్వేషన్‌పై చర్చలు జరిపి ఉంటే వారూ వెల్‌లోకి దిగేవారు కాదు. సుప్రీంకోర్టు ఆదేశించిన విధంగా కావేరీ నదీ జలాల బోర్డు ఏర్పాటు చేసి ఉంటే తమిళనాడు ఎంపిలు వెల్‌లోకి వచ్చే వారు కాదు. అన్నిటికన్నా ముఖ్యంగా నీరవ్ మోదీ ఉదంతంపై ఏ రూపంలోనైనా చర్చకు తాము సిద్ధమేనని సమావేశాలకు ముందే ప్రకటించి ఉంటే, వాయిదా తీర్మానాలను అంగీకరించి ఉంటే ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించి ఉండేవి కావు. కాని నీరవ్ మోదీ ఉదంతంపై చర్చ జరిగితే ఆ చర్చ ఎటువైపైనా మళ్లవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలిపోవడానికి కారణాలపై చర్చ జరగవచ్చు. వాట్సాప్‌లో, ఫేస్‌బుక్‌లో ఏ ఆరోపణలనైనా, ఎవరి పైనైనా కుమ్మరించి ప్రచారాల్నీ, దుష్ప్రచారాల్నీ సాగించడానికి అవకాశం ఉంటుంది కాని పార్లమెంట్‌లో చర్చ జరిగినప్పుడు దాచేస్తే దాగని సత్యాలు బయటకు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎన్నికల సంవత్సరంలో ఇలాంటి చర్చలు తమకు ఆరోగ్యకరం కావని ప్రభుత్వానికి తెలుసు. ఇవికాక తెర వెనుక తేల్చాల్సిన ఎన్నో రాజకీయ సమస్యలు ఉన్నాయి. కొన్ని కొన్ని సార్లు కాంగ్రెస్ పార్టీ నిరసన ప్రదర్శించేందుకు అసలు కారణాలు వేరే ఉండవచ్చు. కొన్ని పార్టీలు నిరసన తెలపకపోవడానికీ కారణాలు ఉండవచ్చు. పార్లమెంట్ రాజకీయాలను నిశితంగా గమనించేవారికి ఈ ముసుగులో గుద్దులాట అర్థమవుతుంది. కాని అధికార పార్టీ వాటిని అర్థం చేసుకుని పరిష్కరించుకోకపోతే పార్లమెంట్ సమావేశాలు ఇలాగే సాగుతాయి.

పార్లమెంట్‌ను ఏదో రకంగా వాయిదా వేసి, ఆర్థిక పద్దులను మూకుమ్మడిగా గిలటిన్ చేసి ఆమోదించి ప్రజాక్షేత్రంలో ప్రవేశించడమే అసలు లక్ష్యమని మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఎజెండాను చూస్తేనే అర్థం అవుతుంది. అసలు ఎజెండా వేరే ఉండగా పార్లమెంట్ ఎజెండాపై ప్రభుత్వానికి ఎందుకు శ్రద్ధ ఉంటుంది?

(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)

కరపత్రం


తెలుగుకు ఉగాదుల్లేవు, ఉషస్సుల్లేవు

తెలుగు తల్లి సాక్షిగా తెలుగు భాష రోజురోజుకూ మనుగడ కోల్పోతున్నది. తెలుగులో బోధన, పరిపాలన కలలోని మాటగా మారింది. మన పొరుగున్న కర్నాటకలో రైల్వే టికెట్లు కూడా కన్నడంలో ముద్రిస్తారు. తమిళనాట తమిళంలో పేరులోని దుకాణంగానీ, కార్యాలయంగానీ కనిపించదు. పేరుగొప్ప ఊరు దిబ్బ అని నానుడి. మన తెలుగు పరిస్థితీ ఇదే.

అలనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1996లో అధికార భాషా చట్టం చేసి చేతులు దులుపుకుంది. దాని అమలు అతీగతీ లేదు. అనంతరం 'తెలుగు ఆత్మ గౌరవం' నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. "భాషా ప్రయుక్త రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఏర్పడి పాతికేళ్ళు గడిచినా తెలుగు భాష అమలుకాని దౌర్భాగ్యస్థితిలో ప్రజలున్నారు" అంటూ ఆనాడు తెలుగుదేశం పార్టీ ఆక్రోశం వెలిబుచ్చింది. 1982 మేలో తిరుపతిలో ఘనంగా భాషా విధాన ప్రకటన చేసింది. సచివాలయం మొదలు సమితి కార్యాలయం వరకూ తెలుగు, ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు బోధనా భాష తెలుగు, గవర్నరు పిల్లల మొదలు శ్రామికుని బిడ్డల వరకు బాలబాలికలందరికీ ఒకే విధమైన విద్యాభ్యాసం, తెలుగు ప్రాంతంలోని కేంద్ర ప్రభుత్వం సంస్థల్లో కూడా తెలుగులోనే కార్యకలాపాలు, తెలుగునాడులోని సమస్త సంస్థలూ తెలుగులోనే కార్యక్రమాలు.. అని అంటూ తెలుగు దేశం పార్టీ దశసూత్ర పథకం ప్రకటించింది. "ఇంతకాలంగా సాగుతూ వచ్చిన మోసపూరిత విధానాలను ఇకముందు సాగనివ్వం" అని కూడా పార్టీ హెచ్చరిక చేసింది. తెలుగు భాషకు స్వర్ణయుగం వచ్చిందని ప్రజలు సంబరపడిపోయారు. కానీ ఏమైంది? తెలుగు భాషాభివృద్ధి ఎక్కడవేసిన గొంగళి అక్కడే వుంది. ఉగాది పండుగ, గిడుగు జయంతి వేదికల మీద బూటకపు వాగ్దానాలు కురిపిస్తూ నాయకులు ప్రజల్ని మభ్యపెడుతున్నారు. తెలుగుభాషకు కాంగ్రెస్ పార్టీనే కాదు, తెలుగు దేశం పార్టీ కూడా చేసింది గుండుసున్న. కీశే నందమూరి తారకరామారావుగారి భాషా స్ఫూర్తి వీరికి రవ్వంతైనా లేదు.

అయ్యా ముఖ్యమంత్రిగారూ, 1) ప్రాచీన భాషా కేంద్రాన్ని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసేస్తున్నామనీ, అందుకు భవనాన్ని సైతం కేటాయించేశామనీ ప్రకటించారు. ఈనాటికీ నిజం లేదు. 2) రాజమండ్రిలో వున్న తెలుగు విశ్వవిద్యాలయం వవాఖను నవ్యాంధ్రకు ప్రత్యేకంగా పూర్తిస్థాయి తెలుగు విశ్వవిద్యాలయంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. చేయలేదు. 3) 1 నుంచి 10వ తరగతి వరకూ తెలుగు మాధ్యమంలో విద్యా బోధన గురించి జి.వొ.నెం.86/2003 మీరు అమలు చేయాలి, చేయలేదు. 4) ఇంటర్మీడియెట్‌లో సంస్కృతాన్ని (మార్కుల దొంగ) తీసివేసి తెలుగును పెడతామని పలుమార్లు గిడుగు జయంతి సభల్లో చెప్పారు, చేయలేదు. 5) తెలుగు ప్రాధికార సంస్థను 2016లోనే స్థాపిస్తామని ప్రకటించారు. ఏమైంది? 6) తెలుగు మంత్రిత్వ శాఖ పేరుకే వుంది. దానికి బడ్జెట్ కేటాయింపు ఎందుకు లేదు? గత నాలుగేళ్ళుగా ఆ శాఖ చేసిన పనేమిటి? 7) మన రాష్ట్రం భాషా సంయుక్త రాష్ట్రం. అంటే ప్రభుత్వ పాలనంతా (కోర్టులతో సహా) తెలుగులోనే సాగాలి. తెలుగుకు సాధికారత రావాలి. ఇదే ఎన్‌టిఆర్ కోరింది కూడా. చివరికి నవ్యాంధ్ర సచివాలయ శంకుస్థాపన శిలాఫలకంలో సైతం తెలుగుకు చోటులేకుండా పోయిందే! ఇంతకంటే విషాదమా?

అందుకనే, అయ్యా ముఖ్యమంత్రిగారూ, మీ మాటల్ని వినలేం! మీ వాగ్దానాల్ని నమ్మలేం!



ఈ పరిస్థితి పట్ల మా నిరసనను తెలియజేసేందుకు మార్చి 16 ఉదయం 9గం॥ల నుంచి మ.12గం.ల వరకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముంగిట చెవులకు గంతలతో నిరసన దీక్ష చేపడుతున్నాం. ఈ దీక్షలో తెలుగు భాషోద్యమసమితి, శంకరంబాడి సాహితీ పీఠం, సాహితీ స్రవంతి, ఈతరం కవితా వేదిక, చిత్తూరు జిల్లా రచయితల సంఘం, అభ్యుదయ రచయితల సంఘం, దూర్జటి రసజ్ఞ సమాఖ్య తదితర సంస్థలతోపాటు, భాషోద్యమ సారథులుగా తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షులు సామల రమేష్ బాబు, ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు, తెలుగు భాషోద్యమ శాఖ ప్రధాన కార్యదర్శి వెన్నిసెట్టి సింగారావు పాల్గొంటారు.

> **ఉగాది పండుగ, గిడుగు జయంతి వేదికల మీద బూటకపు వాగ్దానాలు కురిపిస్తూ నాయకులు ప్రజల్ని మభ్యపెడుతున్నారు. తెలుగుభాషకు కాంగ్రెస్ పార్టీనే కాదు, తెలుగు దేశం పార్టీ కూడా చేసింది గుండుసున్న. కీశే నందమూరి తారకరామారావుగారి భాషా స్ఫూర్తి వీరికి రవ్వంతైనా లేదు.**



■ **తెలుగు భాషోద్యమ సమితి**

ప్రాణం అలంకారమైతే మరణమే మంచిది!

నాటి 'రతినం వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసు మొదలు నిన్నటి 'జియాన్ కౌర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్' వరకు 'మనిషి ఇష్టపూర్వకంగా మరణించగలిగే స్వేచ్ఛ.. రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా ప్రసాదించిన పౌరులు స్వేచ్ఛగా జీవించగలిగే హక్కులో అంతర్భాగమా? కాదా?' అన్న విషయం దశాబ్దా తరబడి భారత ప్రధాన న్యాయస్థానం ముందు పదే పదే చర్చకొస్తున్నది. జియాన్ కౌర్ కేసులో సుప్రీం కోర్టు 'మరణించే స్వేచ్ఛ రాజ్యాంగ హక్కు కాదని' స్పష్టం చేసింది. కామన్ కాజ్ అనే సంస్థవేసిన కేసులో భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా ఆధ్వర్యంలోని నలుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం, ఇష్టపూర్వక మరణం రాజ్యాంగ హక్కు కాదంటూనే 'మరణం అనివార్యం అయినప్పుడు గౌరవ ప్రదమైన మరణాన్ని పొందటం' కూడా రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కులో భాగమే అని ప్రకటించింది. దీంతో, దశాబ్దాల తరబడి తిరస్కరిస్తూ వస్తున్న యుథనేసియాను (మెర్సీ కిల్లింగ్– గౌరవ ప్రదమైన మరణం) చివరికి భారతదేశం ఆమోదించినట్లయింది.

వారి వయసు 18 అయినా, 80 అయినా కూడా మనుషులందరూ వీలున్నంత వరకు జీవించడానికే ఇష్టపడతారు, ఎవరూ జీవితాన్ని పండుటాకులా భావించరు, రాలిపోవడానికి అంగీకరించరు. అయినప్పటికీ అనుకోని సందర్భాలలో కొంతమంది దేహంగాలు సహకరించక పోవచ్చు. సహజమైన జీవితాన్ని కోల్పోయినపుడు మనిషి మరణానికి సున్నితమైన మార్గాన్ని చట్టబద్ధంగా చూపడం సాధ్యమా? అన్న విషయాన్ని ధర్మాసనం క్షుణ్ణంగా పరిశీలించి 'వైద్యాన్ని తిరస్కరించే హక్కు వ్యక్తుల సహజ హక్కు, తిరస్కరణకు గల కారణాలు చెప్పాలంటూ ఒత్తిడి తెచ్చే అధికారం చట్టాలకు, రాజ్యాంగానికి కూడా లేదు' అని ప్రకటించింది.

ఆధునిక వైద్యం మనిషి మరణించే పరిస్థితులను సంక్లిష్టం చేస్తూ, జీవం లేని జీవితకాలాన్ని పెంచుతూ రోగికీ, అతని ఆత్మీయులకు బాధను, వేదనను పెంచుతోంది. కోలుకోవడం అసాధ్యమైన స్థితిలో జీవితాన్ని బలవంతంగా పొడిగించడం గౌరవంగా జీవించడమనే హక్కును భంగపరచడమే అవుతుంది. ఆస్ట్రేలియా, కెనడా, యుకె, సింగపూర్, డెన్మార్క్ లాంటి ఎన్నో దేశాలలో ఖచ్చితంగా కోలుకోవడం సాధ్యం కాని రోగులకు నొప్పి, ఇతరత్రా బాధలు లేని మరణాన్ని అందించే ఏర్పాట్లు, చట్టాలు ఉన్నాయి. యంత్రాల సాయంతో కేవలం ప్రాణాలను నిలిపి ఉంచడం అర్థంలేని చర్య, ప్రకృతి విరుద్ధం కూడా. సున్నితమైన మరణం మనిషి ప్రాథమిక హక్కు.

యుథనేసియా రెండు రకాలు. 1) ఆక్టివ్ యుథనేసియా 2) పాసివ్ యుథనేసియా. విషపూరితమైన మందులు ఇతరత్రా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రాణాలు తీయడం ఆక్టివ్ యుథనేసియా. వైద్యసేవలు, చికిత్స నిలిపివేయడంలాంటి చర్యల ద్వారా ప్రాణాలు తీయడం పాసివ్ యుతనేసియా. దాదాపు ప్రపంచంలో అత్యధిక దేశాలు పాసివ్ యుతనేసియానే అంగీకరించాయి, భారత సర్వోన్నత న్యాయస్థానం కూడా దీనికే అంగీకారం తెలిపింది. రోగిని చంపడం వేరు, రోగిని చనిపోనివ్వడం వేరు. పాసివ్ యుథనేసియా ద్వారా రోగిని చనిపోనివ్వడానికి మాత్రమే ఆస్కారమున్నది.

సునాయాస మరణాన్ని (యుథనేసియా) అంగీకరిస్తూ సుప్రీం కోర్టు అనేక నిబంధనలు విధించింది. పార్లమెంటు ప్రత్యేకమైన చట్టం చేసేవరకు సుప్రీం కోర్టు ఆదేశాలు అమలులో ఉంటాయి. మానసికంగా దృఢంగా ఉన్న వయోజనుడు, తాను అచేతనుడైన సందర్భంలో తిరిగి కోలుకోలేని పరిస్థితులు ఏర్పడినప్పుడు వైద్యసేవలు, చికిత్సను నిరాకరించవచ్చు. అటువంటి సందర్భంలో సంబంధిత హాస్పిటల్ నిర్వాహకులు టీం ఆఫ్ డాక్టర్స్‌తో తీర్మానించి అతని కోరిక సరియైనదే అని భావిస్తే ఆ విషయం కుటుంబసభ్యులకు తెలియచెప్పి, తదుపరి సంబంధిత జిల్లా కలెక్టర్‌కు తెలియజేయాలి. సదరు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన



> **యంత్రాల సాయంతో కేవలం ప్రాణాలను నిలిపి ఉంచడం అర్థంలేని చర్య, ప్రకృతి విరుద్ధం కూడా. సున్నితమైన మరణం మనిషి ప్రాథమిక హక్కు.**

వైద్య అధికారి నాయకత్వంలో 20 సంవత్సరాలకు తగ్గని సీనియారిటీ కలిగిన వివిధ విభాగాలలో నిష్ణాతులైన ముగ్గురు డాక్టర్లతో కూడిన కమిటీ వేయాలి, సదరు కమిటీ తమ అభిప్రాయాన్ని స్థానిక ప్రథమశ్రేణి న్యాయమూర్తికి తెలియజేయాలి, సదరు న్యాయమూర్తి అన్నీ పరిశీలించి, రోగిని, అతని ఆత్మీయులను సంప్రదించిన పిదప తీర్మానిస్తే సంబంధిత డాక్టర్లు వైద్యం నిలిపివేయడం చేయవచ్చు. ఒకవేళ రోగి ఎటువంటి వీలునామా రాయలేకపోయినా సంబంధిత డాక్టర్లు అతను మరణించడం అనివార్యమనీ, అచేతనంగా ఉండటం మినహా కోలుకోలేడనీ భావిస్తే సదరు రోగి కుటుంబ సభ్యుల సమ్మతి తీసికొని, సంబంధిత కలెక్టరు ద్వారా నిపుణుల కమిటీకి పంపించి, తదుపరి న్యాయమూర్తి ఆధ్వర్యంలో రోగికి వైద్యం నిలిపివేయవచ్చు. అచేతనావస్థలో ఉన్న మనిషికి సునాయాస మరణం అందించడం డాక్టర్ల వృత్తి ద్రోహం కాదు, వారు క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాదు.

మరణం తప్ప మరోమార్గం లేని దుర్భర పరిస్థితుల్లో సున్నితమైన, అనవసర పొడగింపు లేని మరణాన్ని పొందగలగడం కూడా గౌరవప్రదమైన జీవితమే అవుతుంది.

■ **చందుపట్ల రమణకుమార్ రెడ్డి**
న్యాయవాది




వైభవంగా తిరుమంజనం

తిరుమల, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) వైభవంగా జరిగింది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందుగా వచ్చే మంగళవారం రోజున కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేయడం ఆనవాయితీ. ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు, సిబ్బంది శుద్ధి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

కార్చిచ్చుకు నవబంధం బలి!

చెన్నై, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తమిళనాడులోని తేని జిల్లా బోడినాయకనూరు సమీపంలోని కురంగని కొండపై సంభవించిన కార్చిచ్చులో 36 మంది బృందం అగ్ని వలయంలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడినవారిలో 10 మంది అప్పటికే, సోమవారంలో మృతి చెందగా, మంగళవారం దివ్య అనే నవవధువు ప్రాణాలు కోల్పోయింది. ఈరోడ్ జిల్లాకు చెందిన దివ్య, మదురై రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. ఆమె భర్త వివేక్ మంటల్లోనే ముందే ప్రాణాలు కోల్పోయారు.



నవదంపతులు వివేక్, దివ్య (ఫైల్)

టీటీడీ పథకాలకు రూ.30 లక్షలు వితరణ



టీటీడీ ఆధ్వర్యంలోని మూడు పథకాలకు ఓ దాత రూ.30 లక్షలు వితరణ చేశారు. విశాఖకు చెందిన సీఎంఆర్, ఎంపీలర్ సంస్థ యజమాని వెంకటరమణ కుటుంబసభ్యులతో కలిసి మంగళవారం స్వామిని దర్శించుకున్నారు. ఆలయ బలిపీఠం వద్ద ఆయన రూ.30 లక్షల డీడీని జేఈవోకు అందజేశారు.



దూరవిద్య విద్యార్థినిగా మంత్రి అఖిల ప్రియ

ఏఎన్‌యూ, మార్చి 13: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం విద్యార్థినిగా మంత్రి భూమా అఖిల ప్రియ ప్రవేశం పొందారు. మంగళవారం వర్సిటీ డైక్‌మెన్ ఆడిటోరియంలో జరిగిన టీఎన్ఎస్ఎఫ్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన మంత్రి అఖిల ప్రియకు సీడీఈ దరఖాస్తును అందజేశారు.

మంచినీరివ్వలేమా?

గుంటూరులో ప్రజల ప్రాణాలతో చెలగాటం.. అతిసారం ఘటనపై టీడీపీ ఎమ్మెల్యేల ఆగ్రహం

- **ముస్సిపాలిటీ నిర్లక్ష్యం వల్లే మరణాలు**
- **విచారణకు ఆదేశించాలని డిమాండ్**

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పరిపాలనా ప్రాంతానికి ముప్పై కిలోమీటర్ల దూరంలో ఉండే ఒక నగరానికి రక్షిత మంచినీరు అందించలేని దుస్థితిలో మనం ఉండటం బాధాకరమని గుంటూరు జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు ఆగ్రహంతో కూడిన ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు పది లక్షల జనాభా ఉన్న గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఈనెల 4 నుంచి కలుషిత నీరు తాగి పది మంది మరణించడం సిగ్గుచేటని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో మంగళవారం ప్రశ్నోత్తరాలు ముగియగానే గుంటూరు నగరంలో కలుషిత తాగునీటి అంశంపై స్వల్పకాలిక చర్చకు స్పీకర్ కోడెల శివప్రసాదరావు అనుమతిచ్చారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జీవీ ఆంజనేయులు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ఈ అంశంపై మాట్లాడారు. మున్సిపల్ మంత్రి నారాయణ, అధికారులను ధూళిపాళ్ల నిలదీశారు. గుంటూరులో తాగునీరు కలుషితమై మనుషులు చనిపోతుంటే పురపాలకశాఖ చోద్యం చూస్తోందని మండిపడ్డారు. నలభై ఏళ్లనాటి పైపులంటూ వాటిపై నెపం నెట్టేస్తున్న పురపాలకశాఖ కనీస పర్యవేక్షణ కూడా చేయడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. డ్రైనేజి కాల్వల్లో తాగునీటి పైపులైను తీసుకెళ్లి ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ-కొలి బాక్టీరియా నీటిలో కలవడం వల్లే కిడ్నీలు దెబ్బతిని పది మంది చనిపోయారని వైద్యులు చెబుతుంటే నీటిలో ఎలాంటి సమస్యా లేదని పురపాలకశాఖ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. మంత్రి సైతం 'అయ్యిండొచ్చు.. కావొచ్చు' అంటూ సమాధానం చెప్పడం నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోందని నరేంద్ర మండిపడ్డారు. ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. మోదుగుల, ఆలపాటి మాట్లాడుతూ ఏదైనా తప్పు జరిగినప్పుడు హడావుడి చేయడం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గుంటూరులో ఇంత జరుగుతున్నా ఆ ప్రాంత వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా సభకు వచ్చి ప్రస్తావించకపోవడం దారుణమన్నారు.

డ్రైనేజీలో తాగు నీటి పైపులా?: నారాయణ

గుంటూరులో చాలా చోట్ల 347 తాగునీటి పైపులు డ్రైనేజీలో ఉన్నట్లు గుర్తించామని మంత్రి నారాయణ సభకు వెల్లడించారు. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటుకు ఫిబ్రవరి చివరి వారంలో టెండర్లు పిలిచామని అంతలోనే ఈ దుర్ఘటన జరిగిందన్నారు. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించే యోచనలో ఉన్నట్టు తెలిపారు.

అశ్రద్ధే కారణం: స్పీకర్ కోడెల

స్పీకర్ కోడెల సైతం ఎమ్మెల్యేలతో ఏకీభవించారు. గుంటూరులో తాగునీరు కలుషితం బాధాకరమన్నారు. కేవలం అశ్రద్ధ వల్లే ప్రజల ప్రాణాలు పోయాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. పదిలక్షల జనాభా ఉన్న నగరంలో తాగునీటి సరఫరాలో ఎప్పటికప్పుడు శాంపిల్స్ తీసే విధానం కూడా అమలు చేయరా? అని ప్రశ్నించారు.

టెన్‌స్టార్ రేటింగ్ అభివృద్ధి

- **ప్రతి పంచాయతీకి డంపింగ్ యార్డు**
- **వైఫై సహా పది సదుపాయాలు: మంత్రి లోకేశ్**



అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రతి పంచాయతీని టెన్‌స్టార్ రేటింగ్‌తో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీకి డంపింగ్ యార్డు, పంచాయతీ కార్యాలయంలో వైఫై ఉండాలన్నది టీడీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు, గృహ విద్యుత్, గ్యాస్, నీటికుళాయి కనెక్షన్, ఘన వ్యర్థాల నిర్వహణ, రోడ్ కనెక్టివిటీ, ఫైబర్‌నెట్, కుటుంబానికి రూ.10వేల ఆదాయం, జీరో డ్రాపవుట్ విద్య, ఆరోగ్య పౌష్టికాహారం తదితర పదింటిని అమలు చేయనున్నట్లు వివరించారు. పల్లెల్లో పరిశుభ్రత పెంచేందుకు ప్రతి ఇంటికీ గ్రీన్, బ్లూ డస్ట్‌బిన్లు ఇచ్చామని, ఎప్పటికప్పుడు చెత్త సేకరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. 2019 మార్చి నాటికి రాష్ట్రంలోని 12,918 పంచాయతీల్లో డంపింగ్ యార్డులు, ఈ ఏడాది డిసెంబరులోపు వైఫై సౌకర్యాన్ని పూర్తి చేయాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రతి అంశంపైనా లోతుగా చర్చించామని ఉదాహరణకు రూ.10వేల ఆదాయం ఎలా సాధ్యమంటే ఆ ఇంట్లో భూమి, పశుసంపద తదితర వివరాలు సేకరించి ప్రణాళిక అమలు చేస్తామన్నారు. వైఫై కోసం గూగుల్‌తో ఒప్పందం చేసుకున్నామని, గిరిజన ప్రాంతాల్లో చిన్న గ్యాస్ సిలిండర్లను అందుబాటులోకి తెస్తామని లోకేశ్ వివరించారు.

పాడి పశువుల కోసం దాణామృతం

- **రూ.61 కోట్లతో జిల్లాకో తయారీ యూనిట్**
- **మంత్రి ఆదినారాయణరెడ్డి వెల్లడి**

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): పశు గణాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నదని మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి చెప్పారు. పాడి పరిశ్రమ వృద్ధి కోసం పశువులకు బలవర్ధక ఆహారాన్ని చౌకధరకు అందించేందుకు వీలుగా దాణామృతం తయారీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. 12 యూనిట్ల ఏర్పాటుకు ముందుకువచ్చిన పారిశ్రామికవేత్తలకు మంగళవారం వెలగపూడి సచివాలయంలో మంత్రి సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.61.01 కోట్లతో ఏర్పాటుచేసే దాణామృతం తయారీ యూనిట్లకు 50% రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. జిల్లాకో యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దాణామృతం తయారీలో నాణ్యతా లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పశువులను ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేసుకునేందుకు రైతులకు వెసులుబాటు కల్పించామని చెప్పారు. రవాణా ఖర్చులను ప్రభుత్వమే సమకూర్చే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామన్నారు.

తల్లి చేతిలో కొడుకు హత్య

చిన్నబచ్చలవానిపేట: శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం చిన్నబచ్చలవానిపేటకు చెందిన బచ్చలకుమారి తన కుమారుడు లోకనాథం(30)ను మంగళవారం ఇనుప రాడ్డుతో కొట్టి హత్య చేసింది. భార్య మాటలు విని ఆస్తి కోసం నిత్యం వేధిస్తుండడంతో ఆమె ఈ ఘాతుకానికి పాల్పడింది. అనంతరం ఆమె కూడా ఆత్మహత్యాయత్నం చేసింది.

హోం శాఖ కార్యదర్శి వ్యాఖ్యలతో అలజడి


- **రైల్వేజోన్‌పై త్వరగా నిర్ణయం తీసుకోండి**
- **కేంద్రమంత్రికి ఎంపీ రామ్మోహన్ లేఖ**



న్యూఢిల్లీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు కాకపోవచ్చని కేంద్ర హోంశాఖ కార్యదర్శి వ్యాఖ్యలు చేశారని, ఇలాంటి వ్యాఖ్యలు రాష్ట్రంలో అలజడిని సృష్టిస్తాయని టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. రైల్వేజోన్ అంశంపై మంగళవారం ఆయన రైల్వేమంత్రి పియూష్ గోయల్‌తో పాటు రైల్వే శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్ సుదీప్ బందోపాధ్యాయ్‌కు లేఖ రాశారు. రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలోని షెడ్యూల్ 13లో పేర్కొన్నారని, వాల్తేర్, గుంటూరు, గుంతకల్, విజయవాడ డివిజన్లను కలుపుతూ జోన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సూచించిందని గుర్తు చేశారు. విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు కూడా కేంద్రానికి అనేక సార్లు విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాలను నేరుగా ప్రభావితం చేసే ఈ అంశాన్ని సానుకూలంగా పరిష్కరించాలని, రైల్వేజోన్ ఏర్పాటుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు.

రైల్వేజోన్ ఏర్పాటులో జాప్యమెందుకు?

- **రైల్వే, ఏపీ సర్కార్‌లను ప్రశ్నించిన హైకోర్టు**



హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేజోన్ ఏర్పాటు చేయాలంటూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు స్పందించింది. రైల్వేజోన్ ఏర్పాటులో జాప్యమెందుకు జరుగుతుందని ప్రశ్నించింది. ఈ దిశగా తీసుకున్న చర్యలను వివరిస్తూ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రైల్వేశాఖతోపాటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాయలసీమలోని గుంతకల్లులో రైల్వేజోన్ ఏర్పాటు చేసేలా ఆదేశించాలంటూ అనంతపురం జిల్లాకు చెందిన శ్రీనివాసచౌదరి దాఖలు చేసిన పిల్‌ను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది.

ఏడేళ్ల చిన్నారికి రేషన్ కార్డు!



ఇది వర్షిణికి మంజూరైన రేషన్ కార్డు. వర్షిణి ఎవరూ అంటారా...ఏడేళ్ల చిన్నారి. అందేంటి ఈ అమ్మాయికి రేషన్ కార్డు ఎలా వచ్చింది.. అంటే..అది అంతే. విజయనగరం జిల్లా అధికారుల నిర్వాకం మరి. చిత్రంగా ఉందా..ఇంకో విచిత్రం చేశారు అధికారులు. చీపురుపల్లికి చెందిన ఈమె తండ్రి జన్మభూమిలో రేషన్‌కార్డుకోసం దరఖాస్తు చేసుకుంటే...అతని భార్య రజని, ఏడేళ్ల కుమార్తె వర్షిణి పేరుతో రెండు రేషన్ కార్డులను మంజూరుచేశారు. రెండిటిలోనూ వెంకటేశ్వరరావు పేరులేదు. దీంతో వీరికి రేషన్ తెచ్చుకునే అవకాశం దక్కలేదు. ఇదీ సంగతి!!

–చీపురుపల్లి, ఆంధ్రజ్యోతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

శ్రీయుత జిల్లా కలెక్టరు, ప.గో.జిల్లా, ఏలూరు వారిఉత్తర్వుల ప్రకారం

రి.క.నెం. ఇ-1023310/2017 /జె2 తేది: .10.03.2018న ఆమోదించబడినది

ఫారం నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్-19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్25, సబ్‌రూల్ (1) ననుసరించి

రూఢీ ప్రకటన

ఈ క్రింద షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములకు మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముకై అనగా కోటిపల్లి - నరసాపురం మధ్య ఏర్పాటు చేయదలిచిన క్రొత్త బ్రోడ్ గేజ్ రైల్వే లైన్ నిర్మాణంకు సంబంధించి యలమంచిలి మండలము, కలగంపూడి గ్రామము లోని రి.స.నెం. 15,16,17,18,19,23,44,45,46,47,48,49,59,64,65,70,71,77 మరియు 78 లలో య. 36.13 సెంట్లు భూమి కావలయునని శ్రీయుత జిల్లా కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు వారు భావించినందున 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి అభ్యంతరములు కోరగా వచ్చిన అభ్యంతరములు సెక్షన్15, చట్టం 30/2013ననుసరించి విచారణ జరపడమైనది. దరిమిలా శ్రీయుత జిల్లా కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు వారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. అందుపై ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీయుత జిల్లా కలెక్టరు, పశ్చిమగోదావరి, ఏలూరు వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనములకై కోటిపల్లి - నరసాపురం మధ్య ఏర్పాటు చేయదలిచిన క్రొత్త బ్రోడ్ గేజ్ రైల్వే లైన్ నిర్మాణంకు అవసరమైనదని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

మండలం : యలమంచిలి						గ్రామము : కలగంపూడి					
క్ర. సం.	సర్వే నెం.	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం (య. సెం.)	భూసేకరణ నిమిత్తం తీసుకున్న భూమి సుమారు విస్తీర్ణం (య. సెం.)	ప్రస్తుత అనుభవదారు	సరిహద్దులు: ఉత్తరం	తూర్పు	దక్షిణం	పడమర	చెట్లు, కట్టడములు వగైరాల వివరములు: కట్టడములు	చెట్లు
1	15-10B	G.W	0.71	0.10	శ్రీ భూపతిరాజు శ్రీనివాసరాజు తండ్రి/ - రామరాజు	15-10A	17-1	గొంది గ్రామం	గొంది గ్రామం	పాక 1	6 కొబ్బరి చెట్లు
2	15-10C	G.W	0.71	0.11	శ్రీ భూపతిరాజు శ్రీనివాసరాజు తండ్రి/ - రామరాజు	15-10A	17-1	గొంది గ్రామం	గొంది గ్రామం		
3	16-3D2	G.W	0.90	0.06	శ్రీ భూపతిరాజు పెద సూర్యనారాయణరాజు తండ్రి/ - బంగార్రాజు	16-3D1	16-3E2	17-2	16-3D1		
4	16-3E2	G.W	0.84	0.26	శ్రీ భూపతిరాజు పెద సూర్యనారాయణరాజు తండ్రి/ - బంగార్రాజు	16-3E1	18-2B	17-2	16-3D1		
5	16-3E2	G.W	0.84	0.12	శ్రీ జేను దుర్గా ప్రసాద్ ఆంజనేయ కుమార్ తండ్రి/ - వెంకటసత్యనారాయణ	16-3E1	18-2B	17-2	16-3D1		
6	17-1	G.W	1.68	1.68	శ్రీ పొత్తూరి రామకృష్ణంరాజు తండ్రి/ - వెంకట సుబ్బరాజు	17-1A	17-2	గొంది గ్రామం	15-10B,10C	చిన్న పాక-1	4 కొబ్బరి చెట్లు
7	17-2	G.W	1.58	1.58	శ్రీ రుద్రరాజు శ్రీహరి రాజు తండ్రి/ - వెంకట నరసింహరాజు	16-3D2,3E2	17-3	గొంది గ్రామం	17-1	పెద్ద- 1, బోరు- 1	47 కొబ్బరి చెట్లు 2 నిమ్మ
8	17-3	G.W	1.45	1.45	శ్రీమతి పొత్తూరి వరలక్ష్మి భర్త/ - అచ్యుత రామరాజు	18-2B,8B,9B	17-4	గొంది గ్రామం	17-2	పాక- 1, బోరు- 1	28 కొబ్బరి చెట్లు, 5 చిన్న కొబ్బరి చెట్లు, 5 వేప, 13 తాడిచెట్లు, 1 చింత, 8 కల్లు గీత ఈత చెట్లు
9	18-2B	G.W	1.13	0.38	శ్రీ జేను దుర్గా ప్రసాద్ ఆంజనేయ కుమార్ తండ్రి/ - వెంకటసత్యనారాయణ	18-2A	18-8B	17-3	16-3E2	చిన్న పాక 1	1 వేప
10	18-2B	G.W	1.13	0.01	శ్రీ జేను గేగుల శివ నాగేంద్ర తండ్రి/ - వెంకటసత్యనారాయణ	18-2A	18-8B	17-3	16-3E2		
11	18-8B	G.W	0.96	0.52	శ్రీ తోటకూర భాస్కరరాజు తండ్రి/ - సత్యనారాయణరాజు	18-8A	18-9B	17-3	18-2B		1 వేప
12	18-9B	G.W	0.41	0.18	శ్రీ తోటకూర భాస్కరరాజు తండ్రి/ - సత్యనారాయణరాజు	18-9A	19-11	17-3	18-8B		9 కొబ్బరి చెట్లు 6 తాడిచెట్లు
13	19-2B	G.W	1.04	0.21	శ్రీ పొత్తూరి వెంకట సుబ్బరాజు తండ్రి/ - అప్పలరాజు	19-2A	19-3B	ఏనుగువాని లంక గ్రామం	19-11		30 కొబ్బరి చెట్లు తాడి చెట్లు1 2మామిడి
14	19-2B	G.W	1.04	0.50	శ్రీ పొత్తూరి సీతారామరాజు తండ్రి/ - అప్పలరాజు	19-2A	19-3B	ఏనుగువాని లంక గ్రామం	19-11		87కొబ్బరి చెట్లు నిద్ర గన్నేరు 1 2 చింత 2 కుంకుడు 1 దూది తాడి చెట్లు 7
15	19-2B	G.W	1.04	0.02	శ్రీ పొత్తూరి రామలింగరాజు తండ్రి/ - చంద్రరాజు	19-2A	19-3B	ఏనుగువాని లంక గ్రామం	19-11		8 కొబ్బరి చెట్లు 1 తాడిచెట్లు
16	19-2B	G.W	1.04	0.02	శ్రీ పొత్తూరి బంగార్రాజు తండ్రి/ - రామరాజు	19-2A	19-3B	ఏనుగువాని లంక గ్రామం	19-11		9 కొబ్బరి చెట్లు
17	19-3B	G.W	1.16	0.91	శ్రీ పొత్తూరి రామకృష్ణంరాజు తండ్రి/ - వెంకట సుబ్బరాజు	19-3A	19-4A2	ఏనుగువాని లంక గ్రామం	19-2B		67 కొబ్బరి చెట్లు 1 చింత 2 వేప 1 టేకు 6 తాడిచెట్లు
18	19-4A2	G.W	0.99	0.79	శ్రీ పొత్తూరి రామలింగరాజు తండ్రి/ - చంద్రరాజు	19-4A1	19-4B	ఏనుగువాని లంక గ్రామం	19-3B		78 కొబ్బరి చెట్లు 20 చిన్న కొబ్బరి చెట్లు 1సపోట 30 అరటి 1 వెదురుగుంపు 7 తాడిచెట్లు 1 నిమ్మ 1 మామిడి
19	19-4B	G.W	0.97	0.97	శ్రీమతి ముదునూరి సత్యవతి భర్త/ - సుబ్బరాజు	19-5B,6B	19-10	ఏనుగువాని లంక గ్రామం	19-4A2	బోరు 1	67 కొబ్బరి చెట్లు 6 తాడిచెట్లు మామిడి 2
20	19-5B	G.W	0.10	0.0025	శ్రీ పొత్తూరి నరసింహరాజు తండ్రి/ - గోపాలరాజు	19-5A	19-6B	19-4B	19-4A1	20*20 బిల్డింగు లో ఒక మీటరు	1 కొబ్బరి చెట్లు 3 సీతాఫలం చెట్లు 1 పనస చెట్లు 1నారింజ చెట్లు
21	19-5B	G.W	0.10	0.0025	శ్రీ పొత్తూరి వెంకట సత్యనారాయణరాజు తండ్రి/ - గోపాలరాజు	19-5A	19-6B	19-4B	19-4A1	పెంకుటిల్లు లో ¼ భాగం	2 కొబ్బరి చెట్లు
22	19-5B	G.W	0.10	0.0050	శ్రీ పొత్తూరి శ్రీకర్ రాజు గోపాల వర్మ తండ్రి/ - రఘు వర్మ	19-5A	19-6B	19-4B	19-4A1	బిల్డింగ్ 1/2 భాగం,	
23	19-6B	G.W	0.11	0.0175	శ్రీ పొత్తూరి గాంధీరాజు తండ్రి/ - గోపరాజు	19-6A	19-7B	19-4B	19-5B	పెంకుటిల్లు ఒక మీటరు భాగం	8 కొబ్బరి చెట్లు 1సపోట 2 మామిడి 2 అరటి
24	19-6B	G.W	0.11	0.0125	శ్రీ పొత్తూరి సుబ్బరాజు తండ్రి/ - వెంకటరాజు	19-6A	19-7B	19-4B	19-5B		2 కొబ్బరి చెట్లు 10 అరటి 1 సపోట 2 సీతాఫలం మునగ 2
25	19-7B	G.W	0.20	0.02	శ్రీ పొత్తూరి సీతారామరాజు తండ్రి/ - అప్పలరాజు	19-7A	19-9B	19-10	19-6B	1 బిల్డింగు, 1 కిచెను బిల్డింగ్	సీతాఫలం1, మామిడి 1, జామ 1
26	19-7B	G.W	0.20	0.02	శ్రీ పొత్తూరి వెంకట సుబ్బరాజు తండ్రి/ - అప్పలరాజు	19-7A	19-9B	19-10	19-6B	1 బిల్డింగు, 1 కిచెను బిల్డింగ్	
27	19-7B	G.W	0.20	0.04	శ్రీ పొత్తూరి రామలింగరాజు తండ్రి/ - చంద్రరాజు	19-7A	19-9B	19-10	19-6B	1 బిల్డింగు	3 కొబ్బరి చెట్లు జామ 1,బొప్పాయి 1, పెంపర పనస-2
28	19-9B	G.W	0.24	0.0425	శ్రీ ఇందుకూరి రామలింగరాజు తండ్రి/ - సత్యనారాయణరాజు	19-9A	23-16B	19-10	19-7B,10	20*20 ఆర్.సి.సి. బిల్డింగు ¾ భాగం, వంట షెడ్డు 1	7 కొబ్బరి చెట్లు
29	19-9B	G.W	0.24	0.0325	శ్రీ పొత్తూరి పాండురంగ రామకృష్ణంరాజు తండ్రి/ - సూర్యనారాయణరాజు	19-9A	23-16B	19-10	19-7B,10		6 కొబ్బరి చెట్లు 1 సపోట 1 మామిడి 1 అరటి 1 నిమ్మ
30	19-9B	G.W	0.24	0.0650	శ్రీ పొత్తూరి వెంకట శ్రీనివాసరాజు తండ్రి/ - సూర్యనారాయణరాజు	19-9A	23-16B	19-10	19-7B,10		6 కొబ్బరి చెట్లు 1 మామిడి 4 అరటి 1 మునగచెట్లు
31	19-9B	G.W	0.24	0.04	శ్రీ పొత్తూరి సీతారామరాజు తండ్రి/ - అప్పలరాజు	19-9A	23-16B	19-10	19-7B,10	బాత్ రూమ్ 1	7 కొబ్బరి చెట్లు 2 తాడిచెట్లు 1 చింత
32	19-10	G.W	1.24	0.6250	శ్రీ పొత్తూరి పాండురంగ రామకృష్ణంరాజు తండ్రి/ - సూర్యనారాయణరాజు	19-7B,9B	23-16B,17,18,19	ఏనుగువాని లంక గ్రామం	19-4B		72 కొబ్బరి చెట్లు 6 తాడిచెట్లు 15 మామిడి 6 అరటి
33	19-10	G.W	1.24	0.6150	శ్రీ రుద్రరాజు పవన్ కుమార్ వర్మ తండ్రి/ - సుబ్బరాజు	19-7B,9B	23-16B,17,18,19	ఏనుగువాని లంక గ్రామం	19-4B		42 కొబ్బరి చెట్లు 1 సపోట 1నారింజ చెట్లు 4 మామిడి 2 మునగ చెట్లు, 1పనస
34	23-4B	G.D	0.17	0.02	శ్రీ గుబ్బల తాతారావు తండ్రి/ - రామన్న	23-4A	23-10	23-14,15	23-16B	1 దూళ్ళ పాక	5 కొబ్బరి చెట్లు
35	23-4B	G.D	0.17	0.01	శ్రీ గుబ్బల సత్యనారాయణ తండ్రి/ - వెంకన్న	23-4A	23-10	23-14,15	23-16B	1 రేకులషెడ్డు (దూళ్ళ)	1 కొబ్బరి చెట్లు
36	23-9B	G.D	0.05	0.01	శ్రీ గుబ్బల లక్ష్మణుడు తండ్రి/ - నారాయుడు	23-9A	23-11B	23-10	23-4B		1 కొబ్బరి చెట్లు 1 మామిడి 1 సపోట 1 తాడిచెట్లు
37	23-10	G.D	0.05	0.05	శ్రీ గుబ్బల మంగయ్య తండ్రి/ - రామన్న	23-9B	23-11B	23-13,14	23-4B	తాటాకు ఇల్లు-1	2 కొబ్బరి చెట్లు
38	23-11B	G.D	0.41	0.02	శ్రీ కడలి సోమేశ్వరరావు తండ్రి / - సత్యనారాయణ	23-11A,12B	23-12B, 44-9	23-22	23-9B,10,13	1 -రేకుల షెడ్డు (దూళ్ళ)	5 కొబ్బరి చెట్లు 1 తాడిచెట్లు 3 మునగచెట్లు
39	23-11B	G.D	0.41	0.1150	శ్రీ పొత్తూరి వెంకట సుబ్బరాజు తండ్రి/ - అప్పలరాజు	23-11A,12B	23-12B, 44-9	23-22	23-9B,10,13		11 కొబ్బరి చెట్లు 3 తాడిచెట్లు
40	23-11B	G.D	0.41	0.1150	శ్రీ పొత్తూరి సీతారామరాజు తండ్రి/ - అప్పలరాజు	23-11A,12B	23-12B, 44-9	23-22	23-9B,10,13		12 కొబ్బరి చెట్లు 4 తాడిచెట్లు
41	23-11B	G.D	0.41	0.03	షేక్ మెహబూబ్ మున్నీషా భర్త/ - మీరావలి	23-11A,12B	23-12B, 44-9	23-22	23-9B,10,13		1 తాడిచెట్లు 24 సీతాఫలం
42	23-11B	G.D	0.41	0.03	శ్రీ పొత్తూరి వెంకట సత్యనారాయణరాజు తండ్రి/ - గోపాలరాజు	23-11A,12B	23-12B, 44-9	23-22	23-9B,10,13		24 సీతాఫలం 1 ఉసిరి 1 మామిడి
43	23-12B	G.D	0.28	0.13	శ్రీమతి. పొత్తూరి పార్వతి భర్త/ - గాంధీరాజు	23-12A	44-1B2,9	23-11B	23-11B		15 కొబ్బరి చెట్లు 2 తాడిచెట్లు 1 బొప్పాయి చెట్లు కొబ్బరి సూది మొక్కలు 106
44	23-13	G.D	0.17	0.17	శ్రీ పొత్తూరి వెంకట శ్రీనివాస రాజు తండ్రి/ - సూర్యనారాయణరాజు	23-10	23-11B	23-21,22	23-14		13 కొబ్బరి చెట్లు 2 తాడిచెట్లు
45	23-14	G.D	0.19	0.19	శ్రీమతి ముదునూరి సత్యవతి భర్త/ - సుబ్బరాజు	23-4B,10	23-13	23-20,21	23-15,16B		23 కొబ్బరి చెట్లు చింత 1
46	23-15	G.W	0.10	0.10	శ్రీమతి పొత్తూరి నర్సమ్మ భర్త/ - వెంకట్రాజు	23-4B	23-14	23-16B	23-16B		12 కొబ్బరి చెట్లు 1 వేప 1 జామ చెట్లు, 1 నిమ్మ, 6 సీతాఫలం, 1 చింత
47	23-16B	G.D	1.16	0.27	శ్రీ గుబ్బల నాగరాజు తండ్రి/ - లక్ష్మణుడు	23-16A	23-14,15	23-17,20	19-9B,10	20*27 రెండు అంతస్థుల బిల్డింగు	20 కొబ్బరి చెట్లు
48	23-16B	G.D	1.16	0.28	శ్రీ గుబ్బల రాంబాబు తండ్రి/ - లక్ష్మణుడు	23-16A	23-14,15	23-17,20	19-9B,10		20 కొబ్బరి చెట్లు 1 సపోట 2 మామిడి 2 చింత చెట్లు 2 పనస చెట్లు 4 పెద్ద ఉసిరి 1 చిన్న ఉసిరి 2 నిమ్మ 1 మునగ
49	23-16B	G.D	1.16	0.18	శ్రీమతి పేరిచర్ల అనసూయ భర్త/ - నరసింహరాజు	23-16A	23-14,15	23-17,20	19-9B,10		14 కొబ్బరి చెట్లు
50	23-16B	G.D	1.16	0.22	శ్రీమతి నడింపల్లి సావిత్రి భర్త/ - కృష్ణంరాజు	23-16A	23-14,15	23-17,20	19-9B,10		14 కొబ్బరి చెట్లు 2 తాడిచెట్లు
51	23-17	G.W	0.13	0.13	శ్రీ పొత్తూరి వెంకట శ్రీనివాస రాజు తండ్రి/ - సూర్యనారాయణరాజు	23-16B	23-20	23-18	19-10		17 కొబ్బరి చెట్లు 4 తాడిచెట్లు 9 మామిడిచెట్లు
52	23-18	G.W	0.14	0.02	శ్రీ పొత్తూరి రామలింగరాజు తండ్రి/ - చంద్రరాజు	23-17	23-20	23-19	19-10		
53	23-18	G.W	0.14	0.02	శ్రీ పొత్తూరి నరసింహరాజు తండ్రి/ - గోపాలరాజు	23-17	23-20	23-19	19-10		
54	23-18	G.W	0.14	0.10	శ్రీ పొత్తూరి వెంకట శ్రీనివాస రాజు తండ్రి/ - సూర్యనారాయణరాజు	23-17	23-20	23-19	19-10		2 చింత చెట్లు
55	23-19	G.W	0.11	0.0350	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నరసింహరాజు	23-18	23-20	23-23	19-10		1 మామిడిచెట్లు 40 అరటిచెట్లు 1 చింత చెట్లు
56	23-19	G.W	0.11	0.0350	శ్రీ పొత్తూరి వెంకట రామరాజు తండ్రి/ - నరసింహరాజు	23-18	23-20	23-23	19-10		4 కొబ్బరి చెట్లు 4 చిన్న కొబ్బరి చెట్లు 2 మామిడిచెట్లు వేప చెట్లు 1

(మిగతా 7వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

57	23-19	G.W	0.11	0.04	శ్రీ పొత్తూరి సుబ్బరాజు తండ్రి/ - నరసింహరాజు	23-18	23-20	23-23	19-10		8 కొబ్బరి చెట్లు 1 తాడిచెట్టు 1 మామిడిచెట్టు
58	23-20	G.W	0.54	0.29	శ్రీ పొత్తూరి రామలింగరాజు తండ్రి/ - చంద్రరాజు	23-16B,14	23-21	23-23	23-17,18,19		35 కొబ్బరి చెట్లు 3 తాడిచెట్లు 3 మామిడిచెట్లు
59	23-20	G.W	0.54	0.1250	శ్రీమతి. ముదునూరి సత్యవతి భర్త/ - సుబ్బరాజు	23-16B,14	23-21	23-23	23-17,18,19		11 కొబ్బరి చెట్లు 1 తాడిచెట్టు
60	23-20	G.W	0.54	0.0625	శ్రీ పొత్తూరి వెంకట సుబ్బరాజు తండ్రి/ - అప్పలరాజు	23-16B,14	23-21	23-23	23-17,18,19		8 కొబ్బరి చెట్లు 2 తాడిచెట్లు
61	23-20	G.W	0.54	0.0625	శ్రీ పొత్తూరి సీతారామరాజు తండ్రి/ - అప్పలరాజు	23-16B,14	23-21	23-23	23-17,18,19		10 కొబ్బరి చెట్లు 2 తాడిచెట్లు 1 చింత చెట్టు
62	23-21	G.W	0.22	0.22	శ్రీ పొత్తూరి వెంకట శ్రీనివాస రాజు తండ్రి/ - సూర్యనారాయణరాజు	23-13,14	23-22	23-23	23-20		22 కొబ్బరి చెట్లు 1 నేరేడు చెట్టు 11 మామిడి 1 చింత చెట్టు
63	23-22	G.W	0.26	0.12	శ్రీ పొత్తూరి నరసింహరాజు తండ్రి/ - గోపాలరాజు	23-11B,13	44-9,10	23-23	23-21		14 కొబ్బరి చెట్లు 1 మామిడి 1 చింత చెట్టు
64	23-22	G.W	0.26	0.14	శ్రీ పొత్తూరి వెంకట సత్యనారాయణరాజు తండ్రి/ - గోపాలరాజు	23-11B,13	44-9,10	23-23	23-21		17 కొబ్బరి చెట్లు 1 నారింజ చెట్టు 11 మామిడి 4 కుంకుడు చెట్లు 4 మునగచెట్లు
65	44-1B2	G.W	0.29	0.16	శ్రీ మానేపల్లి నాగేశ్వరరావు తండ్రి/ - తాతయ్య	44-1B1	44-7B	44-9	23-12B		26 కొబ్బరి చెట్లు 2 చింత చెట్లు, తాడి చెట్లు2
66	44-3B	G.W	0.84	0.05	శ్రీమతి పెన్మత్స అనుష భర్త / - కృష్ణ వర్మ	44-3A	44-4B	44-4B	44-4B		6 కొబ్బరిచెట్లు, తాడి చెట్టు 1
67	44-4B	G.W	1.94	0.40	శ్రీమతి పొత్తూరి జ్యోతి భర్త - నరసింహరాజు	44-3B,4A	45-2B	44-10	44-5B,6,8		40 కొబ్బరి చెట్లు 25 అరటి 1 చింత చెట్టు 8 మామిడి,సీతా ఫలం 10, తాడి చెట్టు 1
68	44-4B	G.W	1.94	1.10	శ్రీ పొత్తూరి నరసింహరాజు తండ్రి/ - గోపాలరాజు	44-3B,4A	45-2B	44-10	44-5B,6,8		90 కొబ్బరి చెట్లు 175 అరటి 1 చింత చెట్టు 12 మామిడి 3 బత్తాయి చెట్లు 4 జామచెట్లు తాడి చెట్లు 5, సీతా ఫలం 49
69	44-5B	G.W	0.10	0.05	శెట్టిబలిజ సంఘం	44-5A	44-4B	44-6	44-7B		3 చింత చెట్లు 2 గన్నేరు చెట్లు 1 తాడిచెట్టు 1 వేప చెట్టు
70	44-6	G.W	0.05	0.05	శెట్టిబలిజ సంఘం	44-5B	44-4B	44-8	44-7B		5 కొబ్బరి చెట్లు
71	44-7B	G.D	0.15	0.09	శ్రీ పొత్తూరి నరసింహరాజు తండ్రి/ - గోపాలరాజు	44-7A	44-5B,6	44-8	44-1B2		11 కొబ్బరి చెట్లు 2 తాడి చెట్లు
72	44-8	G.W	0.49	0.49	శ్రీ పొత్తూరి నరసింహరాజు తండ్రి/ - గోపాలరాజు	44-6,7B	44-4B	44-10	44-9		40 కొబ్బరి చెట్లు
73	44-9	G.W	0.80	0.80	శ్రీమతి దంతులూరి కళ్యాణి భర్త/ - శ్రీనివాస వర్మ	44-1B2	44-8	44-10	23-11B,22		64 కొబ్బరి చెట్లు 2 తాడిచెట్లు
74	45-2B	G.W	1.02	0.54	శ్రీమతి కమ్మెలి భవాని భర్త/ - వెంకట దుర్గా ప్రసాదరాజు	45-2A	45-6B	45-7	44-4B	బోరు- 1	31 కొబ్బరి చెట్లు 1 మామిడి చెట్టు
75	45-5B	G.W	1.64	1.20	శ్రీ ఇందుకూరి బాలరాజు తండ్రి/ - నరసింహరాజు	45-5A	45-8,46-1B	45-7	45-6B	పెద్దు- 1 బోరు- 1	49 కొబ్బరి చెట్లు 2 వేప చెట్లు మునగ 2
76	45-6B	G.W	0.90	0.61	శ్రీ పొత్తూరి పెద్దిరాజు తండ్రి - మార్తాజు	45-6A	45-5B	45-7	45-2B	పాక- 1, ట్రాన్స్ ఫార్మర్1	30 కొబ్బరి చెట్లు
77	46-1B	G.W	3.19	0.14	శ్రీ పొత్తూరి రామకృష్ణంరాజు తండ్రి/ - మార్తాజు	46-1A	47-10	45-8, 46-2	45-5B		14 కొబ్బరి చెట్లు
78	46-1B	G.W	3.19	0.20	శ్రీమతి గాదిరాజు వెంకట నరసమ్మ భర్త/ - రంగరాజు	46-1A	47-10	45-8, 46-2	45-5B		5 కొబ్బరి చెట్లు
79	46-1B	G.W	3.19	0.19	శ్రీ పొత్తూరి మార్తాజు తండ్రి/ - రామరాజు	46-1A	47-10	45-8, 46-2	45-5B		25 కొబ్బరి చెట్లు
80	46-1B	G.W	3.19	1.00	శ్రీమతి పొత్తూరి దుర్గమ్మ భర్త/ - పెద్దిరాజు	46-1A	47-10	45-8, 46-2	45-5B	1 పెద్దు, కరెంటు మీటరు 1	48 కొబ్బరి చెట్లు 3 తాడిచెట్లు
81	46-2	G.W	1.30	1.30	శ్రీ పొత్తూరి సుబ్బరాజు తండ్రి/ - పెద్దిరాజు	46-1B	47-10	46-3,47-11	45-7,8	బోరు- 1, పెద్దు 1	40 కొబ్బరి చెట్లు 4 మునగచెట్లు 7 వేప చెట్లు
82	47-2B	G.W	1.88	1.24	శ్రీమతి రుద్రరాజు సుజాత భర్త/ -శ్రీహరిరాజు	47-2A	47-12	47-3,5	47-10	బోరు- 1, కరెంటు మీటరు 1, పెద్దు దిమ్మ 1	35 కొబ్బరి చెట్లు 8 తాడిచెట్లు వేప 1
83	47-2B	G.W	1.88	0.04	శ్రీమతి పొత్తూరి పార్వతి భర్త/ - రామలింగరాజు	47-2A	47-12	47-3,5	47-10		
84	47-2B	G.W	1.88	0.04	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నారాయణరాజు	47-2A	47-12	47-3,5	47-10		
85	47-2B	G.W	1.88	0.14	శ్రీమతి పొత్తూరి పద్మ భర్త - రామకృష్ణంరాజు	47-2A	47-12	47-3,5	47-10		
86	47-3	G.D	0.17	0.05	శ్రీమతి పొత్తూరి పార్వతి భర్త/ - రామలింగరాజు	47-2B	47-12	47-4	47-2B		9 కొబ్బరి చెట్లు
87	47-3	G.D	0.17	0.05	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నారాయణరాజు	47-2B	47-12	47-4	47-2B		15 కొబ్బరి చెట్లు 4 తాడిచెట్లు 3 వేప చెట్లు 1 సపోట చెట్టు
88	47-3	G.D	0.17	0.05	శ్రీమతి పొత్తూరి పద్మ భర్త - రామకృష్ణంరాజు	47-2B	47-12	47-4	47-2B		
89	47-3	G.D	0.17	0.02	శ్రీమతి రుద్రరాజు సుజాత భర్త/ -శ్రీహరిరాజు	47-2B	47-12	47-4	47-2B	పాక 1	
90	47-4	G.W	0.14	0.14	శ్రీమతి పొత్తూరి పద్మ భర్త/ - రామకృష్ణంరాజు	47-3	47-12,8A	47-7A,8A	47-5		
91	47-5	G.W	0.34	0.34	శ్రీమతి పొత్తూరి పద్మ భర్త - రామకృష్ణంరాజు	47-2B	47-4,7A	47-6A	47-11		62 కొబ్బరి చెట్లు 5తాడిచెట్లు 7 వేప చెట్లు
92	47-6A	G.W	0.16	0.04	శ్రీమతి పొత్తూరి పద్మ భర్త/ - రామకృష్ణంరాజు	47-5	47-7A	47-6B	47-10		
93	47-7A	G.W	0.24	0.01	శ్రీమతి పొత్తూరి పద్మ భర్త/ - రామకృష్ణంరాజు	47-4,5	47-8A	47-7B	47-5		
94	47-8A	G.D	0.29	0.02	శ్రీమతి పొత్తూరి పద్మ భర్త/ - రామకృష్ణంరాజు	47-4	47-12	47-8B	47-4		
95	48-1A	G.D	0.12	0.12	శ్రీమతి రుద్రరాజు సుజాత భర్త/ -శ్రీహరిరాజు	47-12	48-2	48-1B1	78-5		

96	48-1B1	G.D	0.20	0.19	శ్రీమతి పొత్తూరి సుబ్బలక్ష్మి భర్త/ - శ్రీనివాస రాజు	48-1A	48-2	48-3A,78-8A	78-5		25కొబ్బరి చెట్లు 9 తాడి చెట్లు
97	48-2	G.D	0.12	0.12	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నారాయణరాజు	47-12	48-5A2	48-3A	48-1A,1B1		25 కొబ్బరి చెట్లు
98	48-3A	G.D	0.40	0.04	శ్రీమతి పొత్తూరి సుబ్బలక్ష్మి భర్త/ - శ్రీనివాస రాజు	48-1B1	48-3B	78-8A	78-8A		కొబ్బరి చెట్లు 15, తాడి చెట్లు 1
99	48-3C	G.D	0.40	0.02	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నారాయణరాజు	48-2,5	48-5A2	48-3B	48-2		కొబ్బరి చెట్లు 2, తాడి చెట్లు 6
100	48-4B1	G.D	0.03	0.01	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నారాయణరాజు	48-5B2,8	48-8B	48-4B2	48-5B2		
101	48-5A2	G.D	0.25	0.21	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నారాయణరాజు	47-12,5A1	48-5B2	48-5A3	48-2,3C		కొబ్బరి చెట్లు 35, తాడి చెట్లు 4
102	48-5B2	G.D	0.23	0.18	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నారాయణరాజు	48-5B1	48-7B,8B	48-4B1	48-5A2	పాక- 1	
103	48-7B	G.W	0.55	0.19	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - నారాయణరాజు	48-7A	48-7A	48-8B	48-5B2		17 కొబ్బరి చెట్లు అరటి 15 2 తాడిచెట్లు 1 టేకు చెట్టు
104	48-8B	G.W	1.16	0.42	శ్రీ దాట్ల కృష్ణంరాజు తండ్రి/ - అప్పలరాజు	48-7B,8C	49-6	48-8A, 77-4B	48-7B,5B2,4B1		9 కొబ్బరి చెట్లు
105	48-8B	G.W	1.16	0.49	శ్రీ పొత్తూరి సత్యనారాయణరాజు తండ్రి/ - సూరపరాజు	48-7B,8C	49-6	48-8A, 77-4B	48-7B,5B2,4B1	బోరు- 1	2 వేప చెట్లు 15 కొబ్బరి చెట్లు 8 తాడిచెట్లు చింత 1
106	49-4A2	G.D	0.91	0.37	శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం, కలగంపూడి	49-4A1	49-4B1	49-5B	49-6		30 కొబ్బరి చెట్లు 2 తాడిచెట్లు జామ 1
107	49-4B1	G.D	0.15	0.06	శ్రీమతి మేడిద లక్ష్మి నరసమ్మ భర్త/ - సుబ్బారావు	49-4A2	49-5B	49-4B2	49-6		4 కొబ్బరి చెట్లు 3 వేప చెట్లు
108	49-4B1	G.D	0.15	0.06	శ్రీ మేడిద ఆనందరావు తండ్రి/ - వెంకన్న	49-4A2	49-5B	49-4B2	49-6		3కొబ్బరి చెట్లు 3ఉక్సిస్ చెట్లు
109	49-5B	G.W	0.66	0.39	శ్రీమతి రుద్రరాజు సుబ్బాయమ్మ భర్త/ - కృష్ణంరాజు	49-5A	59-5B,6A	49-5C	49-4A2,4B1		51 కొబ్బరి చెట్లు 4 తాడిచెట్లు 1 మామిడి మునగ 3 బత్తాయి1
110	59-4B	G.W	0.97	0.24	శ్రీ పొత్తూరి వెంకటరాజు తండ్రి/ - సీతారామరాజు	59-4A	59-8B	59-7A	59-5B		19 కొబ్బరి చెట్లు
111	59-5B	G.W	0.52	0.33	శ్రీ పొత్తూరి ఈశ్వర వరప్రసాద మూర్తిరాజు తండ్రి/ - వెంకట రాజు	59-5A	59-4B	59-6A,7A	49-5B	1 పెడ్ కరెంటు మీటరు1	2 కొబ్బరి చెట్లు
112	59-5B	G.W	0.52	0.01	శ్రీమతి పొత్తూరి అన్నపూర్ణ భర్త/ - నరసింహరాజు	59-5A	59-4B	59-6A,7A	49-5B	పెద్దు 1, బోరు- 1	2 కొబ్బరి చెట్లు వేప చెట్లు 2
113	59-6A	G.W	0.13	0.09	శ్రీ పొత్తూరి ఈశ్వర వరప్రసాద మూర్తిరాజు తండ్రి/ - వెంకట రాజు	59-5B	59-7A	59-6B	49-5B		13 కొబ్బరి చెట్లు
114	59-7A	G.W	0.45	0.30	శ్రీ పొత్తూరి ఈశ్వర వరప్రసాద మూర్తిరాజు తండ్రి/ - వెంకట రాజు	59-4B,5B,8B	71-3A	59-7B	59-6A		వేప1, అరటి 12
115	59-8B	G.W	0.48	0.39	శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, అంతర్వేది	59-8A	71-2B2,71-3A	59-7A	59-4B		18 కొబ్బరి చెట్లు 1 వేప చెట్టు కొబ్బరి నూర మొక్కలు 60
116	71-2B2	G.W	0.51	0.11	శ్రీ విప్పర్తి సాయిబాబు తండ్రి/ - వెంకన్న	71-2B1	64-2B	71-3A,4A1,4B1,4C1	59-8B		17 కొబ్బరి చెట్లు
117	71-3A	G.W	0.53	0.34	శ్రీ చింత కుటుంబరావు తండ్రి/ - నారాయుడు	71-2B2	71-4A1	71-3B	59-7A,8B		18 కొబ్బరి చెట్లు 10 చిన్న కొబ్బరి చెట్లు 30 వేప చెట్లు మునగ 1
118	71-4A1	G.W	0.27	0.22	శ్రీ చింత కుటుంబరావు తండ్రి/ - నారాయుడు	71-2B2	71-4B1	71-4A2	71-3A		
119	71-4B1	G.W	0.25	0.22	శ్రీమతి కొప్పినీడి వెంకట లక్ష్మి భర్త/ - స్వామి నాయుడు	71-2B2	71-4C1	71-4B2	71-4A1		27 కొబ్బరి చెట్లు 1 తాడిచెట్టు 1 వేప చెట్టు
120	71-4C1	G.W	0.50	0.18	శ్రీమతి మేకా పెద్దింట్లు భర్త/ - దశరధుడు	64-2B	64-3B	71-4C2	71-4B1		14 కొబ్బరి చెట్లు 13 చిన్న కొబ్బరి
121	71-4C1	G.W	0.50	0.25	శ్రీమతి అరక్కోణం భవాని భర్త/ - వెంకట లక్ష్మినారాయణ	64-2B	64-3B	71-4C2	71-4B1		24 కొబ్బరి చెట్లు 2 చిన్న కొబ్బరి
122	64-2B	G.W	0.40	0.05	శ్రీమతి వీరమళ్ళ కామేశ్వరి భర్త/ - వీరరాఘవులు	64-2A	64-3B	71-4C1	71-2B2		6 కొబ్బరి చెట్లు
123	64-3B	G.W	2.10	0.69	శ్రీమతి గాదిరాజు ఉమా పద్మజ భర్త/ - నాగ వెంకట సుధాకర వర్మ	64-3A	64-5B	64-3C	71-4C1		57 కొబ్బరి చెట్లు 9 చిన్న కొబ్బరి
124	64-5B	G.W	0.64	0.51	శ్రీమతి రుద్రరాజు బేబీ సరోజినీ భర్త/ - నరసింహరాజు	64-4B,5A	64-4B,6A	64-5C	64-3B		92 కొబ్బరి చెట్లు 3 మామిడి మునగ 1 వేప 1
125	64-6B	G.W	0.14	0.1150	శ్రీమతి రుద్రరాజు బేబీ సరోజినీ భర్త/ - నరసింహరాజు	64-4B	65-1B	64-6B	64-5B		
126	65-1B	G.W	0.64	0.39	శ్రీమతి రుద్రరాజు బేబీ సరోజినీ భర్త/ - నరసింహరాజు	65-1A	65-2B	65-1C	64-6A		
127	65-2B	G.W	1.03	0.61	శ్రీ పేరిచర్ల కృష్ణంరాజు తండ్రి/ - వెంకటరాజు	65-2A	65-3B	65-2C	65-1B		8 కొబ్బరి చెట్లు 11 చిన్న కొబ్బరి చెట్లు 1 మునగ చెట్టు వేప 1
128	65-3B	G.W	0.64	0.37	శ్రీమతి రుద్రరాజు వెంకట నరసమ్మ భర్త/ - నరసింహరాజు	65-3A	65-4B	65-3C	65-2B		
129	65-4B	G.W	0.60	0.03	శ్రీ పొత్తూరి వెంకటరామరాజు తండ్రి/ - నరసింహరాజు	65-4A	65-5B	65-4C	65-3B		
130	65-4B	G.W	0.60	0.30	శ్రీ పొత్తూరి నాగరాజు తండ్రి - నరసింహరాజు	65-4A	65-5B	65-4C	65-3B	తాటి పాక 1	6 కొబ్బరి చెట్లు 4 చిన్న కొబ్బరి చెట్లు 4 మునగ చెట్లు వేప 1 నిమ్మ 1 సపోట1 అరటి 10
131	65-5B	G.W	1.06	0.43	శ్రీ పొత్తూరి నాగరాజు తండ్రి - నరసింహరాజు	65-5A	68-2	65-5C	65-4B		

(మిగతా 8వ పేజీలో)



తెల్లతాచుతో స్నేక్ సేవియర్ సొసైటీ ప్రతినిధి

బుసలు కొట్టిన తెల్లతాచు!

జంగారెడ్డిగూడెం రూరల్, మార్చి 13: అది తెల్ల తాచు పాము! పొడవు ఏకంగా ఎనిమిది అడుగులు! పైగా... బుసలు కొడుతూ నాలుగు రోజులుగా పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మండలం లక్కవరంలోని పాల కేంద్రం పరిసరాల్లో సంచరిస్తోంది. దీన్ని చూసిన స్థానికులు హడలిపోతున్నారు. మంగళవారం డెయిరీ ప్రక్కన ఉన్న జామాయిల్ తోటలో తెల్లతాచును చూసిన శంకరయ్య... వెంటనే జంగారెడ్డిగూడెం స్నేక్ సేవియర్ సొసైటీకి సమాచారం అందించారు. దీంతో, సొసైటీ ప్రతినిధి క్రాంతి వచ్చి చాకచక్యంగా తాచుపామును పట్టుకున్నారు. ఈ క్రమంలో అరుదైన ఈ పాము చేసిన విన్యాసాలను స్థానికులు భయంభయంగా... ఆశ్చర్యకరంగా చూశారు.

పోలవరం ప్రాజెక్టుకు..

16లోగా కొత్త డీపీఆర్!

- రెండ్రోజుల్లో జలవనరుల శాఖ ఉత్తర్వులు?
- కేంద్ర కార్యదర్శులతో ఢిల్లీలో కీలక భేటీ
- డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని.. ఆర్థిక శాఖకు యూపీ సింగ్ వినతి
- అలా చేస్తేనే నాబార్డు నుంచి రుణం
- 1800 కోట్లు రీయింబర్స్‌కు హామీ
- త్వరలోనే సీడబ్ల్యూసీకి సమగ్ర నివేదిక

అమరావతి/న్యూఢిల్లీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఈ నెలాఖరుతో ముగిసే 2017-18 ఆర్థిక సంవత్సరంలోనే పోలవరం ప్రాజెక్టు కొత్త సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను ఆమోదించేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. 16వ తేదీలోపే దీనికి ఆమోదముద్ర వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్, జలవనరుల కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు మంగళవారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక, జలవనరులు, జలసంఘం అధికారులతో వేర్వేరుగా భేటీ అయ్యారు. పోలవరం నిధులు, డీపీఆర్ ఆమోదం, భూసేకరణ, సహాయ పునరావాసం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలోనే పోలవరం కొత్త డీపీఆర్‌ను ఆమోదిస్తామని కేంద్ర జలవనరుల కార్యదర్శి యూపీ సింగ్ హామీ ఇచ్చారు. ప్రాజెక్టుపై వారం వారం జరుగుతున్న సమీక్షల నివేదికను శశిభూషణ్ ఆయనకు అందజేశారు. పోలవరం పనుల పురోగతిని కూడా వివరించారు. డీపీఆర్‌ను త్వరితగతిన ఆమోదిస్తే ..ఆ అంచనా వ్యయాల మేరకు పనులు చేపట్టేందుకు వీలవుతుందని తెలిపారు. శశిభూషణ్‌తో ఏకీభవించిన యూపీ సింగ్..వెంటనే కేంద్ర ఆర్థిక కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ నెల 16లోగా పోలవరం కొత్త డీపీఆర్‌కు ఆమోదం తెలిపితే..రెండురోజుల్లో దానిపై తాము ఉత్తర్వ్యులిస్తామని ఆయనతో అన్నారు. ఆ తర్వాతే నాబార్డు రుణం తీసుకునేందుకు వీలవుతుందని తెలిపారు. శశిభూషణ్ సమక్షంలోనే ఫోన్ సంభాషణ సాగడంతో..2-3 రోజుల్లో కొత్త డీపీఆర్‌పై స్పష్టత వస్తుందని రాష్ట్రం ఆశాభావంతో ఉంది. కాగా.. కేంద్ర ఆర్థిక కార్యదర్శిని దినేశ్‌కుమార్ కలిశారు. వారిరువురూ సంభాషిస్తున్న తరుణంలోనే శశిభూషణ్ కూడా అక్కడకు వెళ్లారు. పోలవరం కోసం రాష్ట్రం ఖర్చుపెట్టిన మొత్తంలో రూ.1800 కోట్లను త్వరలోనే రీయింబర్స్ చేస్తామని కేంద్ర ఆర్థిక కార్యదర్శి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. త్వరలోనే ఈ నిధులు విడుదల చేస్తామని చెప్పారు.

మా గణాంకాలన్నీ పక్కా

- సీడబ్ల్యూసీకి శశిభూషణ్ స్పష్టీకరణ

కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) డైరెక్టర్ రవికుమార్, సీఈ దాస్‌లతో శశిభూషణ్, ఈఎన్‌సీ సమావేశమయ్యారు. భూసేకరణ, సహాయ పునరావాస కార్యక్రమాలను సమగ్రంగా వివరించి ఎట్టకేలకు ఒప్పించారు. గత డీపీఆర్ ప్రకారం..పోలవరం అంచనా వ్యయం రూ.10,016 కోట్లు కాగా..2013-14 ధరలకు అనుగుణంగా దానిని రూ.58వేల కోట్లకు రాష్ట్రప్రభుత్వం సవరించింది. ఇందులో రూ.33 వేలకోట్ల దాకా భూసేకరణ, పునరావాసాలకే అవుతోంది. 2005లో కేంద్రప్రభుత్వ రంగ సంస్థ అగ్రికల్చరల్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చిన రిపోర్టుకూ..ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణ, సహాయ పునరావాసానికి మధ్య భారీ అంతరం ఎందుకొచ్చిందని సీడబ్ల్యూసీ మంగళవారం ప్రశ్నించింది. 'ఈ ప్రాజెక్టు నిర్మాణానికి గతంలో పేర్కొన్న 1,10,000 ఎకరాల నుంచి 1,60,000 ఎకరాలను ఎందుకు సేకరించాల్సి వచ్చింది? పునరావాస కుటుంబాలు 44,000 నుంచి లక్షకు పైగా ఎలా పెరిగాయి' అని అడిగింది. వీటికి శశిభూషణ్ చాలా స్పష్టంగా వివరణ ఇచ్చారు. '2005లో భూసేకరణ, నిర్వాసితులపై ప్రాథమిక అంచనాలు వేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అగ్రికల్చరల్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో కేంద్ర జల సంఘం నిర్వహించిన ప్రాథమిక సర్వేలో ప్రాజెక్టుకు 1,10,000 ఎకరాలు సరిపోతాయని భావించింది. తర్వాత ఒడిసా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ముంపు ప్రాంతాలను పరిశీలించాక.. రిజర్వాయరు గరిష్ఠ జలాల స్థాయి(ఎఫ్ఆర్ఎల్) నిల్వను లెక్కిస్తే..1,60,000 ఎకరాలకు పెరిగింది. గ్రామాల సంఖ్య 275 నుంచి 372కి చేరింది. ఇక నిర్వాసిత కుటుంబాల సంఖ్యకు వస్తే 2013కి ముందు కుటుంబం అంటే..భార్య, భర్త, అవివాహిత పిల్లలు. కానీ 2013 భూసేకరణ చట్టం వచ్చాక కుటుంబంలో 18 ఏళ్లు దాటిన వారిని ప్రత్యేకంగా నిర్వాసితులుగా చూడాల్సి వస్తోంది. అందువల్ల వీరి సంఖ్య 44,574 నుంచి 1,05,601కి చేరింది. పునరావాస వ్యయం కూడా పెరిగింది. భూముల వివరాలన్నీ ప్రభుత్వం గెజిట్‌లో కూడా ప్రచురించింది. ఇంకా ఏమైనా సందేహాలుంటే కేంద్రం పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) ద్వారా గానీ, మరే ఇతర ఏజెన్సీ ద్వారా గానీ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసుకోవచ్చు' అని శశిభూషణ్ స్పష్టం చేశారు. అవసరమైతే తనిఖీ చేసుకోవచ్చని సూచించారు. కొత్త చట్టం (2013) అమల్లోకి వచ్చాక భూసేకరణ వ్యయం భారీగా పెరిగిందన్నారు. ఈ వివరణతో సీడబ్ల్యూసీ సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో.. ఢిల్లీ నుంచి విజయవాడకు వచ్చిన వెంటనే.. సమగ్ర నివేదికను సీడబ్ల్యూసీకి మరోసారి పంపాలని శశిభూషణ్ బృందం నిర్ణయించింది.

'ఆన్‌లైన్'పై ఆందోళనొద్దు

- ప్రభుత్వ జీవో మేరకు అడ్మిషన్లలో 'స్థానిక' కోటా
- అప్లికేషన్‌లో 'కాలమ్' లేకున్నా లోకల్ స్టేటస్
- అభ్యర్థుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం
- ఏపీలో 42.. తెలంగాణలో 3 రీజినల్ సెంటర్లు
- 'ఆంధ్రజ్యోతి'తో ఎంసెట్ కన్వీనర్ సాయిబాబు వెల్లడి



అమరావతి, జేఎన్‌టీయూకే, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఎంసెట్ నిర్వహణ, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఆన్‌లైన్ విధానంలో జరుగుతున్నప్పటికీ ఎలాంటి ఇబ్బందులూ ఉండవని, ఈ విషయమై అభ్యర్థులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఏపీ ఎంసెట్-2018 కన్వీనర్ సీ.హెచ్.సాయిబాబు స్పష్టం చేశారు. ఎంసెట్‌ను గతేడాది ఆన్‌లైన్‌లోనే నిర్వహించామని, అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను మాత్రం తొలిసారిగా ఆన్‌లైన్‌లో వెరిఫికేషన్ చేయిస్తున్నామని చెప్పారు. ఎంసెట్ దరఖాస్తు సమయంలో, అవసరమైన సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేసేటప్పుడు అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఆధార్, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఎన్‌సీసీ సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం.. తదితర సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేసే సందర్భంలో అభ్యర్థులు స్వయంగా పరిశీలన చేసుకోవడం మంచిదని తెలిపారు. వివిధ కారణాల వల్ల సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయలేని అభ్యర్థులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాంటి అభ్యర్థుల సర్టిఫికెట్ల విషయంలో మాన్యువల్ వెరిఫికేషన్ అనివార్యమయ్యేలా ఉందని తెలిపారు. ఎంసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వేగవంతం అవుతున్న తరుణంలో... అభ్యర్థులలో నెలకొన్న సందేహాలు, తీసుకోవాల్సిన చర్యలు, ఎంసెట్ నిర్వహణకు సంబంధించిన అంశాలపై 'ఆంధ్రజ్యోతి' చేసిన ఇంటర్వ్యూలో సాయిబాబు పై విషయాలు వివరించారు. సిలబస్, టెస్ట్ ప్యాటర్న్‌లలో మార్పులు లేవని చెప్పారు. అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో పరీక్ష రాసేటప్పుడు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఆన్‌లైన్‌లో మాక్‌టెస్టులు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇంజనీరింగ్ స్ట్రీమ్ అభ్యర్థుల కోసం ఇప్పటికే నాలుగు మాక్ టెస్టులను అందుబాటులో ఉంచామని, వీటికి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. లోకల్-నాన్‌లోకల్ అంశంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే వ్యవహరిస్తామని ఆయన చెప్పారు. గత ఏడాది వరకూ ఎంసెట్‌లో అమల్లో ఉన్న రూల్ ప్రకారం... ఏ అభ్యర్థి అయినా సరే ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ చదివిన కాలంలో ఎక్కడైతే ఎక్కువ... అంటే నాలుగు సంవత్సరాలు చదువుకుంటే అక్కడ లోకల్‌గా పరిగణిస్తారని సాయిబాబు తెలిపారు. కానీ రాష్ట్ర విభజన నేపథ్యంలో స్థానికతపై ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉందన్నారు. కొన్నేళ్లుగా తెలంగాణ/హైదరాబాద్‌లో స్థిర నివాసం ఉండటంతో వారి పిల్లలు కూడా అక్కడే టెన్త్, ఇంటర్ చదువు పూర్తి చేశారని, కానీ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిన వారి కుటుంబానికి ప్రభుత్వం లోకల్ స్టేటస్ సర్టిఫికెట్లు జారీచేసిందన్నారు. అంటే వారితో పాటు పిల్లలు కూడా ఇక్కడ లోకల్ అవుతారని చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం తగిన ఉత్తర్వులు ఇస్తే.. ఆయా పిల్లలకు కూడా ఎంసెట్ అడ్మిషన్లలో లోకల్ రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుందని వివరించారు. తాజాగా లోకల్‌స్టేటస్ పొందిన అభ్యర్థుల కోసం అప్లికేషన్‌లో ప్రత్యేకంగా 'కాలమ్' లేనప్పటికీ ఆయా అభ్యర్థులు ఎంసెట్ కార్యాలయానికి మెయిల్ (www.apeamcet2018@gmail.com) పంపితే.. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఏపీలో స్థానిక రిజర్వేషన్ వర్తింపజేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎంసెట్‌కు ఏపీలో 42, తెలంగాణలో 3 రీజినల్ సెంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీలో ఒక్కో సెంటర్‌లో 34 వేల మంది అభ్యర్థులు, తెలంగాణలో 6వేల మంది పరీక్ష రాసేలా ఏర్పాటు చేస్తున్నామని సాయిబాబు వెల్లడించారు. ఇప్పటి వరకూ ఇంజినీరింగ్‌కు 33,244 మంది, అగ్రికల్చర్‌కు 24,685 మంది, ఉమ్మడిగా 293 మంది... మొత్తం 58,222 మంది ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకున్నారని ఆయన చెప్పారు.

ఏపీలో బాల మరణాలు తగ్గాయి!

- 1శాతానికి చేరిన ఆ చావులు
- 35%మందికి పౌష్టికాహారం కరువు
- 'మల్టీ డైమెన్షనల్ పావర్టీ' నివేదిక

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఐదేళ్లలోపు బాలబాలికల మరణాలు ఒక శాతానికి తగ్గాయి. 2011-2016 మధ్య సేకరించిన గణాంకాల ఆధారంగా.. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ సర్వే.. ఈ అంచనాకు వచ్చింది. రాష్ట్రంలో మంచినీరు, పక్కా గృహాలు, పారిశుధ్యం, విద్యుత్తు, విద్యల అందుబాటు, శిశు మరణాల ఆధారంగా సర్వే జరిపి, అనేక కోణాలనుంచి ఇండెక్స్‌లను నిర్ణయించారు. పేదరిక నిర్మూలన జరిగి, మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్న సంతోష ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. 2029 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ఉంటుందని గొప్ప ధీమాతో ఆయన ఉన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రణాళికాశాఖ.. యునైటెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద తయారుచేసిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్‌ను (ఎంపీఐ) మంగళవారం సీఎం చంద్రబాబు విడుదలచేశారు. పేదరిక నిర్మూలన చర్యల్లో భారత్ 66వ స్థానంలో ఉండగా, భారత్ కన్నా చిన్నదేశాలైన భూటాన్ (53) మయన్మార్ (55), నేపాల్ (63) ఎగువన ఉండడం గమనార్హం.

మంచి నీరందడం లేదు...

సర్వేను అనుసరించి.. రాష్ట్రంలో 12 శాతం మందికి రక్షిత మంచినీరు అందడం లేదు. అందులోనూ, కర్నూలు జిల్లా మంచినీటి కష్టాలను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఇంటి నుంచి 30 నిమిషాలు నడచి వెళితేతప్ప మంచినీరు లభించని పరిస్థితి నెలకొంది. అలాగే, రాష్ట్రంలో 14 శాతం మందికి పక్కా గృహాలు లేవు. 29 శాతం మందికి పారిశుధ్యం అందుబాటులోలేదు. విజయనగరం జిల్లాలో 63 శాతం, అనంతపురంలో 53శాతం మేర ఈ సమస్య విస్తరించింది. ఇక, రాష్ట్రంలో 35 శాతం మందికి పౌష్టికాహారం దక్కడం లేదు. శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలు 22, 29 శాతాలతో బాగున్నాయి. రాష్ట్రంలో అందరికీ విద్యుత్తు పథకం విజయవంతమైంది. 2 శాతం మందికి మాత్రమే విద్యుత్తు వెలుగులు చేరలేదు. వీరికి కూడా త్వరితగతిన విద్యుత్తు సదుపాయాలన్ని కల్పించి 100 శాతం విద్యుత్తు సరఫరా రాష్ట్రంగా మలిచేందుకు రాష్ట్ర ఇంధనశాఖ సిద్ధమైంది. ఇక, ప్రతి మూడు శాతం మందికి ఒక ప్రైమరీ స్కూలు అందుబాటులో ఉంది. 2016-17లో రాష్ట్రంలోని 12,325 గృహాల్లో 43,664 మంది అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర కులాలను పరిగణనలోకి తీసుకున్నారు. భూమిలేని నిరుపేదలు, సన్నకారు రైతులతో మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగుల స్థితిగతుల ఆధారంగా సర్వే జరిగింది. స్వయం ఉపాధి, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం వంటివాటిని పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సర్వే ఫలితాల విడుదల కార్యక్రమంలో సీఎం ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, గిరిజాశంకర్ పాల్గొన్నారు.

(7వ పేజీ తరువాయి)

132	77-4B	G.D	0.31	0.0150	శ్రీ ముదునూరి నాగరాజు వరప్రసాద్ రాజు తండ్రి/ - సత్యనారాయణ రాజు	48-8B	49-6	77-4A,5B	77-4A		
133	77-4B	G.D	0.31	0.1550	శ్రీ ముదునూరి నాగరాజు తండ్రి/ - వెంకట్రాజు	48-8B	49-6	77-4A,5B	77-4A		38 కొబ్బరి చెట్లు
134	77-5B	G.W	0.78	0.03	శ్రీ గాదిరాజు సూర్య నారాయణరాజు తండ్రి/ - వెంకటరామరాజు	77-4B	49-6	77-5A	77-4A,5A		5 కొబ్బరి చెట్లు
135	78-2A	G.D	0.06	0.03	శ్రీమతి పొత్తూరి పార్వతి భర్త/ - రామలింగరాజు	47-12	78-3,6A	78-2B	47-12		
136	78-3	G.D	0.28	0.18	శ్రీమతి పొత్తూరి పార్వతి భర్త/ - రామలింగరాజు	47-12, 78-14	78-5	78-6A	78-2A		
137	78-3	G.D	0.28	0.05	శ్రీమతి దాట్ల విజయలక్ష్మి భర్త/ - గోపాలకృష్ణంరాజు	47-12, 78-14	78-5	78-6A	78-2A		21 టాడిచెట్లు 6 చింత
138	78-3	G.D	0.28	0.05	శ్రీమతి పెన్మత్స అనుష భర్త/ - కృష్ణవర్మ	47-12, 78-14	78-5	78-6A	78-2A		100 గెడబాగులు 22 కొబ్బరి చెట్లు 3 వేప చెట్లు
139	78-4	G.D	0.02	0.01	శ్రీమతి దాట్ల విజయలక్ష్మి భర్త/ - గోపాలకృష్ణంరాజు	47-12	78-5	78-3	78-3		
140	78-4	G.D	0.02	0.01	శ్రీమతి పెన్మత్స అనుష భర్త/ - కృష్ణవర్మ	47-12	78-5	78-3	78-3		
141	78-5	G.D	0.12	0.12	శ్రీమతి రుద్రరాజు సుజాత భర్త/ - శ్రీహరిరాజు	47-12	48-1A,1B1	78-6A	78-3,4		12 కొబ్బరి చెట్లు 5 టాడిచెట్లు
142	78-6A	G.W	1.46	0.15	శ్రీమతి పొత్తూరి పార్వతి భర్త/ - రామలింగరాజు	78-3,5	78-8A	78-6B,7,8B	78-2A	పెద్ద పెంకుటిల్లు పాల 1 సర్వీసు కరెంటు మీటరు 1	43 కొబ్బరి చెట్లు 3 టాడిచెట్లు
143	78-6A	G.W	1.46	0.14	శ్రీమతి దాట్ల విజయలక్ష్మి భర్త/ - గోపాలకృష్ణంరాజు	78-3,5	78-8A	78-6B,7,8B	78-2A		6 కొబ్బరి చెట్లు 3 టాడిచెట్లు సపోట 1
144	78-6A	G.W	1.46	0.14	శ్రీమతి పెన్మత్స అనుష భర్త/ - కృష్ణవర్మ	78-3,5	78-8A	78-6B,7,8B	78-2A		
145	78-8A	G.D	0.52	0.06	శ్రీమతి పొత్తూరి సుబ్బలక్ష్మి భర్త/ - శ్రీనివాసరాజు	48-1B1	48-3A	78-8B	78-6A		
146	78-8A	G.D	0.52	0.08	శ్రీమతి పెన్మత్స అనుష భర్త/ - కృష్ణవర్మ	48-1B1	48-3A	78-8B	78-6A		గెడబాగులు 296
147	65-6A	G.W	0.96	0.34	బూసి సూర్యారావు తండ్రి/ - పెద్ద అబ్బులు	65-4B,5B	68	65-6B	70-4A		18 కొబ్బరి చెట్లు 1 ములగ, 2 వేప
148	65-6A	G.W	0.96	0.16	జొన్నల రవికుమార్ తండ్రి/ - విష్ణు మూర్తి	65-4B,5B	68	65-6B	70-4A		
149	70-3A	G.W	1.09	0.0050	రుద్రరాజు నరసింహరాజు తండ్రి/ - వెంకటరాజు	65-4B,3B	70-4A	70-3B	70-3B		
150	70-4A	G.W	0.30	0.06	సిరాల సుబ్బారావు తండ్రి/ - నర్సింహులు	65-4B,3B	65-6A	70-4B	70-3A		
	Total			36.13							

ఆ భూముల ప్లాను శ్రీయుత కలెక్టర్, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు మరియు శ్రీయుత సబ్ కలెక్టరు, నరసాపురం వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన 7కుటుంబాలు నిర్వాసితులైనవి.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

సం/-కాటంనేని భాస్కర్, జిల్లా కలెక్టర్
పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు

ప్రజల ఆస్తులు

కాజేసి నీతులా?

- జగన్‌కు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?: కాల్వ

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని వేల కోట్ల ప్రజల ఆస్తులు కాజేసి తాను నీతిమంతుడినంటూ ప్రతిపక్ష నేత జగన్ తనకు తానే కితాబిచ్చుకుంటున్నారని.. రాష్ట్ర సమాచార, గ్రామీణ గృహనిర్మాణ మంత్రి కాల్వ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రం ప్రగతి మార్గంలో పయనిస్తూ ఉంటే.. జగన్ పత్రిక, చానల్ అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. 2009లో రూ. 75.4 కోట్ల ఆస్తులు ఉన్నట్లు జగన్ ఎన్నికల అఫిడవిట్‌లో చెప్పారని.. 2014 ఎన్నికల నాటికి రూ.416 కోట్లుగా ఆస్తులు ప్రకటించారని తక్కువ కాలంలోనే ఇన్ని రెట్లు ఆస్తులు ఎలా పెరిగాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోటస్ పాండ్, బెంగళూరు ప్యాలెస్, పత్రిక, చానల్, సిమెంట్ ప్యాక్టరీ ఏ విధంగా సంపాదించారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ప్రత్యేక హోదా ప్రధాని ఇస్తారనే నమ్మకం ఉందంటూనే.. హోదాకోసం అవిశ్వాస తీర్మానం పెడతామని వైసీపీ ఆడుతున్న డ్రామాను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

రాష్ట్రాన్ని మళ్లీ ముక్కలు చేసే యత్నం: సోమిరెడ్డి

రాష్ట్రాన్ని బీజేపీ మళ్లీ ముక్కలు చేసే ప్రయత్నం చేస్తుందని వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను రెండు ముక్కలు చేశాయని.. ఇప్పుడు మళ్లీ బీజేపీ నవ్యాంధ్రను ఆంధ్ర, రాయలసీమగా ముక్కలు చేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ వైసీపీ రాష్ట్రానికి ద్రోహం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏపీపై వివక్ష పాటిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించి, దక్షిణాది రాష్ట్రాలను కేంద్రం చిన్నచూపుచూస్తోందని సీఎం చంద్రబాబు అనడంలో తప్పేమీ లేదన్నారు. ఏపీకి రైల్వే జోన్ లేదని కేంద్ర హోం కార్యదర్శి చెప్పిన మాటనే మీడియాలో వచ్చిందన్నారు. అసెంబ్లీకి రాకుండా, ప్రజా సమస్యలను పట్టించుకోకుండానే వైసీపీ ఎమ్మెల్యేలు జీతాలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. మైనారిటీల పక్షాన సీఎం..

సీఎం మైనారిటీల పక్షాన నిలిచినందుకే: వెంకన్న

సీఎం చంద్రబాబు మైనారిటీల పక్షాన నిలిచినందుకే కేంద్రం రాష్ట్రప్రభుత్వంపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని టీడీపీ ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ బుద్ధా వెంకన్న ఆరోపించారు. ప్రధాని మోదీ సీఎంకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ఆర్థిక నేరగాళ్లకు ఇస్తున్నారని విమర్శించారు. జగన్, విజయసాయిరెడ్డి ప్రధానిని కలిసినప్పటి నుంచి బీజేపీ, వైసీపీ మధ్య రహస్య ఒప్పందం కుదిరినట్లుగా ఉందని అన్నారు. బీజేపీ నేతలు పురంధేశ్వరి, సోము వీర్రాజు, విష్ణుకుమార్‌రాజు, మాధవ్ వైసీపీ నేతల ఆర్థిక నేరాల గురించి మాట్లాడడం లేదని మండిపడ్డారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్ ఇవ్వకపోతే, కమలం పార్టీకి కాండమే మిగులుతుందని, రేకులు రాలిపోతాయని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు వ్యంగ్యంగా అన్నారు. మోదీ మట్టి, నీళ్లు ఇచ్చి తెలుగు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని, ప్రత్యేక ప్యాకేజీ అంటూ మరోసారి వంచించారని ఆరోపించారు.

హోదా కోసం జగన్ పోరు: ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించాలని ప్రతిపక్ష నేత జగన్ పోరాటం చేస్తున్నారని రాజ్యసభ వైసీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, గండికోట శ్రీకాంత్‌లతో కలిసి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా నడుస్తోందని చెప్పారు. అందులో భాగంగానే జగన్ చాలా కష్టపడుతూ ప్రజాసంకల్పయాత్ర చేస్తున్నారని అన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్లకు న్యాయం చేయాలి: కత్తి

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లకు న్యాయం చేయాలని శాసనమండలిలో కోరినట్లు ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి చెప్పారు. కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని విద్యా మంత్రి గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారన్నారు. జీవో నంబర్లు 58, 38 అమలు చేసేందుకు ఆయన అంగీకరించారని చెప్పారు. 25వేల మంది సర్వశిక్షా అభియాన్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరామన్నారు. గ్రామాల్లో ఇళ్లస్థలాలు లేని పేదలకు భూమిని కొనుగోలు చేసివ్వాలని కోరగా.. మంత్రి అంగీకరించారని చెప్పారు.

సచివాలయం క్యాంటీన్ ఉప్మాలో పురుగు!

- పౌరసరఫరాల మంత్రి పేషీ ఉద్యోగికే చేదు అనుభవం
- ఆహారంలో నాణ్యత లేదని ఉద్యోగుల విమర్శలు



అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): వెలగపూడి సచివాలయంలోని క్యాంటీన్‌లో మంగళవారం ఉదయం తయారు చేసిన ఉప్మాలో పురుగు కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. అల్పాహారంలో పురుగు వచ్చిన బాధితుడు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేషీలో పని చేసే ఉద్యోగి కావడం గమనార్హం. పురుగు వచ్చిందని చెప్పినా క్యాంటీన్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అదే ఉప్మాను అందరికీ సప్లై చేయడం విమర్శలకు దారితీసింది. గతంలో కూడా బజ్జీలో ఈగ వచ్చిందని, ఇప్పుడేమో ఉప్మాలో పురుగు వచ్చిందని.. తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా క్యాంటీన్ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోలేదని పలువురు విమర్శిస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు, రాష్ట్రం నలుమూల నుంచి వచ్చినవారు, సందర్శకులు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు ఇలా.. నిత్యం వేల మంది ఇక్కడి క్యాంటీన్‌లో అల్పాహారం, భోజనం చేస్తూ ఉంటారు. ఇక్కడి ఆహార పదార్థాల్లో నాణ్యత లోపిస్తుందని, రుచిగా కూడా ఉండడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జగన్ రాష్ట్రానికి విలన్: జీవీ

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో నీటి ప్రాజెక్టులకు రూ.55 వేల కోట్లు కేటాయించి, 55 ఎకరాలకు కూడా నీరివ్వకుండా రైతులకు తీరని ద్రోహం చేసిందని టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. జలయజ్ఞాన్ని ధనయజ్ఞం మార్చుకుందని నిందించారు. మంగళవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా-గోదావరి, గోదావరి-పెన్నా, నాగావళి-వంశధార నదులను అనుసంధానం చేసి, రాష్ట్రంలో 'మహా అనుసంధానానికి' సీఎం చంద్రబాబు పూనుకొన్నారని కొనియాడారు. ఏపీకి అతిపెద్ద విలన్ జగన్మోహన్‌రెడ్డి అని విమర్శించారు. ఈ ఏడాది బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.16 వేల కోట్లు కేటాయించారని చెప్పారు.

వక్ఫ్‌బోర్డు సభ్యుల నియామకం

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుకు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. వక్ఫ్ బోర్డుపై కొంత మంది కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 1995-చట్టంలోని 14, 15 సెక్షన్లలో సబ్ సెక్షన్ ప్రకారం ఈ నియమకాలు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, షేక్ ఖాజా, కె.ఎం.సైఫుల్లాలను వక్ఫ్ బోర్డు సభ్యులుగా నియమించింది. వి.ఎస్.అమీర్‌బాబు, సహేబా బేగం, ప్రవీణ్ తేజ్, ఎండీ ఇంతియాజ్‌లను నామినేటెడ్ సభ్యులుగా, తొమ్మిదవ, పదవ సభ్యులుగా కె.ఎం.సైఫుల్లా, ఖలీలుల్లాలను నియమించారు.

చేతి వృత్తులకు చేయూత

- బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉదయలక్ష్మి

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): చేతి వృత్తిదారుల ఆర్థికాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ-2 పథకం చేపట్టిందని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ ఉదయలక్ష్మి తెలిపారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ... ఏపీలో చేతివృత్తులపై ఆధారపడిన 125 కులాలకు చెందిన 2.5 లక్షల మంది లబ్ధిదారులకు ఆదరణ-2 పథకంలో వివిధ ఆధునిక పనిముట్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఇందుకోసం 2018-19 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.750 కోట్లు కేటాయించిందని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా లబ్ధిదారులు ఆదరణ పథకం-2 కింద పనిముట్లను ఎంపిక చేసుకునేందుకు వీలుగా ఈనెల 15న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్రస్థాయి ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. త్వరలో జిల్లాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తామని చెప్పారు.

స్టార్ కిడ్

'బాద్‌షా' కూతురు వచ్చేస్తుందోచ్!



బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్‌ఖాన్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నట్లే... ఆయన కూతురు సుహానాఖాన్‌కు సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోయింగ్ ఉంది. 17 ఏళ్ల సుహానా ఫ్రెండ్స్‌తో ఉన్నా, విదేశాలకు వెళ్లినా, ఫంక్షన్లకు హాజరైనా వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఫోటో పోస్ట్ చేస్తుంది. ఆమె ఫోటోలకు యూత్‌లో యమా క్రేజ్ ఉంది. ట్రెండ్‌ను ఫాలో అవుతూ, ఆమె ధరించే ఔట్‌ఫిట్స్ ముందు సినీతారలు వెలవెలపోవాల్సిందే. అందుకే చాలామంది సుహానాను తెరపై కనిపించాల్సిందిగా రిక్వెస్ట్ చేస్తుంటారు. 'అయితే త్వరలోనే సుహానా తెరపై కనిపిస్తుంద'ని సాక్షాత్తు ఆమె తల్లి గౌరీఖాన్ వెల్లడించారు. ఇటీవల 'హలో... హాల్ ఆఫ్ ఫేమ్' అవార్డుల ఫంక్షన్‌కు హాజరైన గౌరీఖాన్ 'సుహానా ఒక మ్యాగజైన్ కవర్‌పేజీ కోసం షూటింగులో పాల్గొంది. అది ఏ మ్యాగజైన్ అనేది ఇప్పుడే చెప్పను కానీ ఈ ఏడాది ఆ ఎగ్జయిటింగ్ మూవ్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నా' అన్నారు.

సుహానా ఇప్పటికే కొన్ని నాటకాల్లో నటించారు. ఆ నాటకాల్లో తన కూతురు నటన చూసిన షారుక్ ఫిదా అయ్యారు. "సుహానాలో నటి కావాలనే ఆసక్తి ఉంది. అయితే చదువు పూర్తయిన తర్వాత బాలీవుడ్‌లోకి ప్రవేశిస్తే ఎలాంటి అభ్యంతరం లేదు. ఆమె నా నుంచి నటన నేర్చుకోవాలని అనుకోవడం లేదు. తనదైన శైలిలోనే నటిగా నిరూపించుకోవాలనుకుంటోంది" అని షారుక్ చెప్పారు. అయితే సుహానాలోని నటి ఇప్పటికే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎంతోమందికి పరిచయమైంది. మ్యాగజైన్ కవర్‌పేజీలకు పోజులిస్తోందంటే ఈ ఏడాదే 'బాద్‌షా' కూతురును తెరపై చూడొచ్చంటున్నాయి బాలీవుడ్ వర్గాలు.



తనలాంటి ఎందరికో తల్లిగా మారింది!

వాడు 'ప్రేమ' అన్నాడు. ఆమె నమ్మింది.
పెళ్లిచేసుకున్నాడు. కొత్త జీవితం మొదలైందని ఉబ్బితబ్బిబ్బైంది.
కానీ ఆ సంతోషం కొన్నాళ్లే...
తాళి ఎగతాళి చేసింది. 'నాతిచరామి' అన్నోడు తార్చడానికి సిద్ధమయ్యాడు.
ఎదురించే ధైర్యం లేక వేశ్యగా మిగిలిపోయింది.
కానీ ఆ నరకకూపంలో ఎన్నాళ్లు...
తెగించి పోరాడింది. తనలాగే వ్యభిచార వృత్తిలో మగ్గుతున్న 1200 మంది జీవితాలకు కొత్తదారి చూపింది.
భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల 'నారీ శక్తి పురస్కారం' అందుకుంది.
గత 20 ఏళ్లుగా వేశ్యావృత్తిపై అలుపెరగని పోరాటం చేస్తున్న 'చైతన్య మహిళా మండలి' వ్యవస్థాపకురాలు బండారి జయమ్మ విజయం వెనుక ఎన్నో కన్నీటి చారలు. ఆ వేదనా భరిత పోరాటం ఆమె మాటల్లోనే...

ఆ రోజు మధ్యాహ్నం ఆరు నెలల చంటిబిడ్డకు పాలిచ్చిన తర్వాత, పక్కింట్లో అప్పగించి, రోజూలాగే 'అడ్డా' (విటులను ఆకర్షించే స్థలం) మీదికెళ్లాను. సికింద్రాబాద్ రెతిఫైల్ బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న నన్ను పోలీసోళ్లు పట్టుకొని బూతులు తిడుతూ, తన్నుకుంటూ పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లి కేసు నమోదు చేశారు. 'ఇంట్లో పసిపాపను వదిలొచ్చాను సార్... నన్ను వదిలేయండి' అని వాళ్ల కాళ్లావేళ్ల పడినా ప్రయోజనం లేదు. రాత్రంతా జైల్లోనే నిర్బంధించారు. బిడ్డకు పాలివ్వకపోవడంతో పాలిండ్లు గడ్డలుకట్టాయి. ఏం చేయాలో పాలుపోక, ఆ జైలు గోడలకానుకొని రొమ్ము పాలను పిండేశాను. తర్వాత రోజు న్యాయస్థానంలో నిల్చోబెట్టారు. అంతకుముందే 'జడ్జిగారి ముందు నువ్వు ఏం మాట్లాడకూడదు. తప్పయిపోయింది. ఇంకెప్పుడూ చేయను సార్ అని మాత్రమే చెప్పు" అని లాయర్లు, పోలీసులు నన్ను గదమాయించారు. 'ఐదు రోజులు జైలు శిక్ష !' అని చదువుతున్న జడ్జిగారి తీర్పుకు అడ్డుపడి, "సార్, నాకు పసిబిడ్డ ఉంది. నిన్నటి నుంచి దానికి పాలుకూడా పట్టలేదు" అని గట్టిగా ఏడ్చాను. నా గోడును విన్న న్యాయమూర్తిగారు 100 రూపాయల జరిమానాతో వదిలేశారు. ఒక రోజంతా ఆకలితో నా బిడ్డ ఎలా ఉందోనని ఏడ్చుకుంటూ ఇంటికి పరుగుతీశాను. పాల కోసం గుక్కపట్టి ఏడుస్తున్న నా బిడ్డ ముఖం చూసి, బిడ్డకు పాలివ్వలేని ఈ జీవితం ఎందుకు అని నాలో నేను కుమిలిపోయాను. కొత్త జీవితం ప్రారంభించాలన్న కసి ఆ క్షణమే మొదలైంది.

◆ రొంపిలోకి అలా..!

నా సొంతూరు నల్గొండ జిల్లా నకిరేకల్. చిన్నతనంలోనే అమ్మనాన్న చనిపోతే, అమ్మమ్మ పెంచింది. నన్ను బాగా చదివించాలని ఆమె కోరిక. క్లాస్‌ఫస్ట్‌తోపాటు, లీడర్‌ను కూడా. పదోతరగతిలో అమ్మమ్మ చనిపోయింది. దాంతో చదువుకు దూరమయ్యా. 'జయమ్మను చదవించండి... కావాలంటే మేం సహాయం చేస్తాం' అని స్కూల్ ప్రధానోపాధ్యాయుడు స్వయంగా మా ఇంటికొచ్చి మేనమామతో చెప్పారు. కానీ ఆయన అందుకు ఒప్పుకోలేదు. చదువు మానేసి కూలీ పనులకెళ్లేదాన్ని. జీవితం అలా సాగుతున్న క్రమంలో బంధువుల పెళ్లిలో ఓ వ్యక్తి పరిచయమయ్యాడు. ప్రేమగా మాట్లాడాడు. ఇంట్లోవాళ్లకు తెలియకుండా యాదగిరిగుట్టలో పెళ్లి చేసుకున్నాం. ఉప్పల్‌లో కాపురం పెట్టాడు. ఏడాది తర్వాత పాప పుట్టింది. ఈ లోపు డబ్బు గొడవ మొదలెట్టాడు. రోజూ తాగొచ్చి తన్నేవాడు. నన్ను వ్యభిచారం చేసి డబ్బు సంపాదించమన్నాడు. ఆదుకునే దిక్కులేక, కట్టుకున్నోడు పెడుతున్న బాధలు భరించలేక వేశ్యగా మారాల్సి వచ్చింది. ప్రేమించి పెళ్లిచేసుకున్నోడే నన్ను దగ్గరుండి మరీ వ్యభిచారంలోకి దింపాడు. సాయంత్రానికి నేను తెచ్చిన డబ్బును లాక్కునేవాడు. ఆరోగ్యం బాగోలేక ఏరోజైనా అడ్డామీదకి వెళ్లకపోయినా, డబ్బు సంపాదించకపోయినా ఆ రోజు నా ఒంటిపై బెల్టు దెబ్బలు పొంగేవి. ప్రత్యక్షనరకం అంటే ఏమిటో అప్పుడే తెలిసింది.

◆ రొంపి బయటకు ఇలా..!

నాలాగే మోసపోయి, వంచనకు గురై, పిల్లలను పోషించుకోడానికి గత్యంతరం లేక వ్యభిచార కూపంలోకి దిగిన ఎంతో మంది మహిళలు, అమ్మాయిల వ్యథలను నేను దగ్గరుండి చూశా. నాలాగా మరే అమ్మాయి ఈ రొంపిలోకి రాకుండా చేయాలనుకున్నాను. నా ఆలోచనను తోటి వారికి చెప్పాను. విన్నవారంతా నవ్వారు. 'అసలు నువ్వేం చేయగలవు... మన జీవితాల్ని ఎలా మార్చగలవు?' అంటూ ప్రశ్నలు సంధించారు. అప్పుడు వాటన్నింటికీ నా వద్ద సమాధానం లేదు. ఆ సమయంలోనే నిశీధి రేయిలో వెలుగు కిరణంలా స్వచ్ఛంద సంస్థ కార్యకర్త జయసింహ థామస్ పరిచయమయ్యారు. ఆయన సలహా, సూచనతో ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్టులో కార్యకర్తగా చేరాను. వ్యభిచార వృత్తికి స్వస్తి చెప్పాను. సెక్స్ వర్కర్లను సంఘటితం చేసి, వారిలో మార్పు తేవాలన్న నా ఆలోచనను థామస్‌కి చెప్పాను. అలా 2001లో 'చైతన్య మహిళా మండలి' సంస్థను నెలకొల్పి, నూతన జీవితాన్ని ప్రారంభించా.



రాష్ట్రపతి నుంచి 'నారీశక్తి' పురస్కారం అందుకుంటూ..

◆ పోలీస్ స్టేషన్‌లో ధర్నా..!

వ్యభిచార వృత్తి నుంచి ఓ మహిళ బయటకు రావడమంటే అంత ఆషామాషీ కాదు. అమ్మాయిల్ని ఆ రొంపిలోకి దింపే ముందు బ్రోకర్లు వారిని తాగుడు, డ్రగ్స్, సరదాలు, జల్సాల వంటివాటికి బానిసల్ని చేస్తారు. ఆ వ్యసనాలన్నింటి నుంచి వారిని బయటకు తీసురాకుండా వారిలో మార్పు సాధ్యం కాదు. హైదరాబాద్‌లోని సెక్స్ వర్కర్లందరితో మేం పనిచేస్తున్నాం. పోలీసులు, ఆకతాయిల నుంచి హింస, వేధింపులు ఎదుర్కొన్న సందర్భంలో వారికి అండగా నిల్చిన సంఘటనలు ఎన్నో. 2011లో ఓ సెక్స్‌వర్కర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆ అమ్మాయి మర్మాంగం వద్ద సీఐ బూటు కాలుతో తన్నడంతో పాటు, తీవ్రంగా హింసించాడు. విషయం నా దృష్టికి రావడంతో వెంటనే పోలీస్‌స్టేషన్‌కి పరుగుతీశాను. నన్ను చూసిన ఆ సీఐ నోటితో చెప్పలేని బూతులు తిట్టాడు. బెదిరించాడు. అయినా నేను వెనక్కి తగ్గలేదు. పోలీస్ స్టేషన్‌లో ధర్నాకి కూర్చున్నాను. నా పోరాటానికి మీడియా సహకారం తోడైంది. చివరికి ఆ సీఐ సస్పెండ్ అయ్యాడు. ఈ 20 ఏళ్లలో 1200 మంది సెక్స్ వర్కర్లను ఆ వృత్తి నుంచి బయటకు తీసుకురాగలిగాను.

◆ పోలీసుల చెంత దక్కిన గౌరవం...!

'మహిళలు, అమ్మాయిల అక్రమరవాణ నివారణ చర్యలు' అంశంపై కొద్దిరోజుల క్రితం పోలీసు అధికారులు ఓ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా నన్ను మాట్లాడాల్సిందిగా ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణి ఆహ్వానించారు. ఆ సమావేశంలో పాల్గొన్న ఏసీపీ, సీఐ స్థాయి అధికారులందరికీ ఆ అధికారిణి నన్ను "మేడం" అంటూ గౌరవంగా సంబోధిస్తూ పరిచయం చేశారు. సమావేశం అనంతరం ఓ సీఐ నా దగ్గరకు వచ్చి, "జయమ్మగారు ఎలా ఉన్నారు. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. అప్పుడు మిమ్మల్ని అరెస్టు చేసింది నేనే" అని గుర్తుచేశారు. ఒకప్పుడు అదే పోలీసుల చేత తిట్లు, చివాట్లు, దెబ్బలతో పాటు అవమానాలు ఎదుర్కొన్న నేను, వారి నుంచే గౌరవం అందుకోవడం నా జీవితంలో మర్చిపోలేను.



ప్రధాని మోదీతో...

◆ మరెవ్వరూ ఇటు రాకుండా..!

వ్యభిచార వృత్తిలో మగ్గుతున్న వారి పిల్లలు కూడా ఈ వృత్తిలో కొనసాగడం నన్ను తీవ్రంగా కలచివేసింది. రెండోతరానికి కూడా ఈ శాపం తప్పదా అని వేదనకు గురయ్యాను. అదే సమయంలో కొంత మంది పిల్లలు అనాథలుగా మిగలడం బాధేసింది. 2011లో 'చైతన్య మహిళా మండలి హ్యాపీ హోం' పేరుతో బాలల వసతి గృహాన్ని ప్రారంభించాను. ప్రస్తుతం అందులో 45 మంది పిల్లలున్నారు. వారిలో కొందరు తల్లిదండ్రులు లేనివారు ఉన్నారు. తల్లి వదిలేసిన పిల్లలు కూడా ఉన్నారు. మేం వ్యభిచారం చేసుకోడానికి లైసెన్సు ఇవ్వమని అడగడం లేదు. ఆ రొంపి నుంచి మహిళలను బయటకు తీసుకొచ్చేందుకు శాస్త్రీయమైన విధానాల్ని అవలంభించాలని కోరుతున్నాం. మరే అమ్మాయి వ్యభిచార వృత్తిలోకి రాకుండా అడ్డుకోవాలన్నది నా అభిమతం. ఇప్పటికే ఈ వృత్తిలో మగ్గుతున్న వారిని పౌరులుగా గుర్తించి, వారు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాం.

◆ అవార్డులు ఎన్నో...!

ఇన్నేళ్ల నా కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా 'నారీ శక్తి పురస్కారం' ప్రదానం చేయడం ... అది కూడా రాష్ట్రపతి గారి చేతుల మీదుగా అందుకోడం గర్వంగా భావిస్తున్నా. గతేడాది ఏప్రిల్‌లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతులమీదుగా సీఐఐ జాతీయ పురస్కారాన్ని కూడా అందుకున్నా. 20ఏళ్ల క్రితం కోర్టులో న్యాయమూర్తి ఎదురుగా చేతులు కట్టుకొని నిల్చున్న నేను, ఇప్పుడు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి, ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల వంటి ప్రముఖుల చెంత అవార్డు అందుకోడం... ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించడం నా జీవితంలో మర్చిపోలేని సంఘటనలు.

● వెంకటేశ్

వెజిట్రబుల్స్

ఇది 'పచ్చి' నిజం

ఆకలి మీద ఉన్నారు. వేడివేడిగా అన్నం, ఘుమఘుమలాడే గుత్తి వంకాయ కూర ఇవన్నీ మనసులో ఊరిస్తూ ఉంటాయి. కానీ ఇంటికెళితే డైనింగ్ టేబుల్ మీద పచ్చి వంకాయలు దర్శనమిస్తే... ఇక షేక్ అయిపోవడం ఖాయం. అయితే కష్టమైనా సరే పచ్చి కూరగాయలే బెటర్ అన్నది 'పచ్చి' నిజం.

పోషకాలు మాయం!

- మార్కెట్లో కూరగాయలు కొనగానే వేడి వేడి నూనెలో కారం, ఉప్పు, మసాలా దట్టించి వేయించడం అప్పుడప్పుడు మానేయాలని నిపుణులు అంటున్నారు.



- కూరగాయలు, ఆకుకూరల్లో ఉండే సి-విటమిన్, కీలకమైన ఎంజైమ్స్ ఆహారం అరుగుదలకు ఎంతో ఉపయోగపతాయి. అయితే కూరగాయలను వేడిచేస్తే ఇటువంటి పోషకాలు మాయమైపోతాయి.

స్టీమ్ చేసుకోండి

- కూరగాయలను వేయించడం ఒక్కటే మార్గమా కాదు....ఇంకో దారి కూడా ఉంది. ఉడకబెట్టండి. అంటే చాలా తక్కువ ఉష్ణోగ్రతతో, నీళ్లతో కూరగాయలను చాలా లైట్ స్టీమ్‌లో వంట చేయాలి.
- అలాగే కూరగాయలతో వంట చేశాక, మిగిలిన నీళ్లలో బోల్డెన్ని పోషకాలు ఉంటాయి. ఈ నీళ్లతో మాంసం సూప్ చేసుకోవచ్చు. అలాగే నూడుల్స్‌నూ వండుకోవచ్చు.

క్యాన్సర్‌కు చెక్

- పచ్చి ఆకుకూరల్లో మైరోసినేజ్ అనే ఎంజైమ్ ఉంటుంది. క్యాన్సర్ కారకాలైన కార్సినోజెన్స్‌కు ఈ ఎంజైమ్ చెక్ చెబుతుంది.

మెదడుకు రక్ష!

- టమాటాల్లో ఉండే లైకోపిన్ అనే పిగ్మెంట్ రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా గుండెను అన్ని రకాల వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతుంది.
- వీటిలో ఉండే ఫోలిక్ యాసిడ్ వల్ల ఎర్ర రక్త కణాలు అభివృద్ధి చెందడమే కాకుండా మెదడు, నాడీ వ్యవస్థలపై మంచి ప్రభావం చూపుతుంది.

కిచెన్ టిప్స్

ఇలా చేయండి

- వడియాల పిండిలో కొద్దిగా నిమ్మరసం వేస్తే తెల్లగా వస్తాయి.
- మినపప్పులో ఇనుప వస్తువు ఏదైనా వేస్తే త్వరగా నానుతుంది.
- బ్రెడ్ ప్యాకెట్‌లో బంగాళాదుంప ముక్కలు ఉంచితే పాడవదు.
- నూనెలో కొంచెం చింతపండు వేస్తే పొంగకుండా ఉంటుంది.
- పులుసులో ఉప్పు ఎక్కువైతే చపాతీ పిండిని ఉండలుగా చేసి, వేసి కాసేపయ్యాక తీసేయాలి.

సమ్మర్ జ్యూస్

ఖుస్ షర్బత్



కావలసినవి:
ఖుస్(వట్టివేరు) - 70 గ్రాములు, మంచి నీళ్లు - ఐదు కప్పులు, పంచదార - నాలుకు కప్పులు.

తయారీ:

- గడ్డి నుంచి వేర్లను కత్తెరతో కట్ చేయాలి.
- గడ్డి, వేర్ల(వాడితే) మీద ఉన్న మట్టిని, ఇసుకను శుభ్రంగా కడిగేయాలి.
- గడ్డిని తరిగి పన్నెండు గంటలు నీళ్లలో నానబెట్టాలి.
- ఆ నీళ్లను వడకట్టి పంచదార కలపాలి.
- ఈ మిశ్రమాన్ని స్టవ్ మీద పెట్టి పంచదార కరిగే వరకు గరిటెతో కలుపుతూ వేడిచేయాలి.
- ఈ సిరప్‌ను పట్టుకుంటే చేతి వేళ్లకు అతుక్కుంటుంటే స్టవ్ మీద నుంచి గిన్నె పక్కకు తీయాలి.
- వేడి సిరప్‌ను వడకట్టి శుభ్రమైన గాజు సీసాలో పోసి, మూత పెట్టాలి.
- గది ఉష్ణోగ్రతకు చేరుకున్నాక సిరప్‌ను ఫ్రిజ్‌లో నిల్వ చేయాలి.
- ఒక గ్లాసు నీళ్లలో పావు సిరప్ వేసి కలిపితే ఖుస్ షర్బత్ రెడీ.
- వేసవి దాహార్తికి చెక్ పెట్టేందుకు ఇది చాలా బాగా పనిచేస్తుంది.

పేరెంటచ్

పిల్లలకు ఆ ఛాయిస్ ఇవ్వాలి!



ఏవో కొన్ని కారణాల వల్ల పిల్లలకు పుస్తకంలోని ఒకటి రెండు పాఠ్యాంశాలు సగం సగంగానే అర్థమై ఉండవచ్చు. ఆ పాఠం తాలూకు సందేహాల్ని నివృత్తి చేసుకునే అవకాశం ఆ తర్వాత కూడా రాకపోవచ్చు. అలాంటప్పుడు ఆ అంశానికి సంబంధించిన అస్పష్టత వాళ్ల మనసులో అలా కొనసాగుతూనే ఉంటుంది. పరీక్షల సమయంలో పిల్లలు ఆ పాఠాలను చదవకుండా దాటవేస్తుంటారు. అది గమనించిన తల్లిదండ్రులు ఆ అంశం గురించే పదేపదే అడుగుతుంటారు. ఇది వాళ్లను తీవ్రమైన అసహనానికీ, అలజడికీ గురిచేస్తుంది. అంతిమంగా ఆత్మన్యూనతా భావానికి కూడా గురిచేస్తుంది. దాంతో బాగా చదవగలిగే పాఠ్యాంశాలపై కూడా మనసు లగ్నం కాదు. పరీక్షల్లో ఒకవేళ వదిలేసిన పాఠ్యాంశాల మీదే ఒకటి రెండు ప్రశ్నలు వచ్చినా, వాటిని ఛాయిస్ కింద వదిలేసే అవకాశం పిల్లలకు ఎలాగూ ఉంటుంది కదా! అంత మాత్రానికి పిల్లలను అవి చదివితీరాల్సిందేనని ఒత్తిడి చేయడం దేనికి?

నిజానికి తల్లిదండ్రుల్లో ఇలా మొదలైన ఈ ధోరణి పిల్లలు పెద్దవాళ్లయ్యే కొద్దీ అలా పెరుగుతూనే ఉంటుంది. పిల్లల అభిప్రాయాల్ని, ఆలోచనల్ని కావాలని నిర్బంధించడం క్రమక్రమంగా వాళ్లకో అలవాటుగా మారుతుంది. ఇది తల్లిదండ్రులకూ, పిల్లలకూ మధ్య దూరాన్ని పెంచుతుంది. ఫలితంగా, యుక్తవయసు వచ్చేనాటికి పిల్లలు కూడా తల్లిదండ్రుల సలహాలనూ, సూచనలనూ లెక్కచేయరు. లేత వయసులో వాళ్లమీద ఒత్తిడి చేస్తే, ఆ తర్వాత కాలంలో పిల్లల ధోరణి దురుసుగా మారుతుంది. అందుకే కొన్ని విషయాల్లోనైనా పిల్లలకు ఛాయిస్ ఇవ్వాలి. అది పిల్లల ఆత్మవిశ్వాసాన్నీ, తల్లిదండ్రులకూ వాళ్లకూ మధ్యనున్న ఆత్మీయతనూ కాపాడుతుంది.

ఎలా చెప్పను!

ఎక్కడ ఉన్నా... ఏంచేస్తున్నా!

ఆనందం వెన్నంటే దుఃఖమూ ఉంటుంది. ప్రేమ ఉన్న చోటే బాధా ఉంటుంది. సినిమాల్లో ఇలాంటి డైలాగులు విన్నప్పుడు ఏదో ఫ్లో కోసం వాడారనుకునేవాడిని గానీ... అవీ అనుభవం నుంచి పుట్టినవేనని నాకు అనుభవంలోకి వస్తే గానీ తెలియలేదు. ఇంజనీరింగ్‌లో మెరిట్‌తో క్యాంపస్ సెలక్షన్స్‌లోనే ఉద్యోగం వచ్చింది. చదువు అయిపోగానే అందులో చేరాను. రోజూ ఆఫీస్‌కు వెళ్లడం... పనేదో చూసుకోవడం... కాస్త ఖాళీ దొరికితే సహోద్యోగులతో చిట్‌చాట్ చేయడం... ఇలా రోజులు గడుస్తున్నాయి. అంతా హ్యాపీ.

అనుకోకుండా ఓ రోజు లిఫ్ట్‌లో వస్తుంటే ఓ అమ్మాయి తారస పడింది. మతి పోగొట్టే అందం. వద్దనుకుంటూనే మళ్లీ ఓసారలా తన వైపు చూశాను. లిప్‌స్టిక్ పెదవులు... బుగ్గలకు టచప్ మెరుగులు... ముఖంపై వాలుతున్న కురులు... ఇవన్నీ చాలవన్నట్టు బ్రైట్ కలర్ మోడ్రన్ డ్రెస్ వేసిందేమో... అప్సరసే దిగివస్తే ఇలా ఉంటుందనిపించింది నా కంటికి! లిఫ్ట్ ఆగింది. నేను దిగేశాను. లంచ్ బ్రేక్‌లో క్యాంటీన్‌కు వెళితే ఈ 'అందం' అక్కడ మెరిసింది. అనుకోకుండా చూపులు కలిశాయి. వాకబు చేస్తే తెలిసింది... తనూ మా ఆఫీసేనని. పేరు అను. పని చేసేది పై ఫ్లోర్‌లోనే. అలా తరచూ లిఫ్ట్‌లో కలుస్తున్నాం. కానీ మాటలు లేవు.

ఓసారి ఇది నా సహచరుల కంట పడింది. అప్పటి నుంచి వాళ్లు నన్ను ఆట పట్టించడం మొదలు పెట్టారు. నాకు ఆ అమ్మాయంటే తగని మోజని ప్రచారం చేశారు. అలాంటిదేమీ లేదని చెప్పినా వినలేదు. పైగా తనను నేను ప్రేమిస్తున్నానంటూ కొత్త బాణీ అందుకున్నారు. నిజానికి తనపై నాకెలాంటి ఫీలింగ్సూ లేవు. అసలు నా మనసులోనే తను లేదు. కాకపోతే అందమైన అమ్మాయి ఎదురుపడినప్పుడు అందరిలా నేనూ కళ్లార్పకుండా చూస్తున్నానంతే! ఈ విషయం సహచరులకు చాలాసార్లు చెప్పాను. వాళ్లు వినే పరిస్థితుల్లో లేరు. ఒకరోజు క్యాంటీన్‌లో అను ఉండగా... 'అదిగోరా నీ హృదయ దేవత వచ్చింది' అంటూ బిగ్గరగా అన్నారు. అది తను విన్నది. నాకు కంగారెత్తింది. ఎక్కడ అను వచ్చి కోపంగా రియాక్ట్ అవుతుందోనని ముఖం దాచుకున్నా. అప్పుడైతే తనేమీ మాట్లాడకుండా లంచ్ చేసి వెళ్లిపోయింది. తరువాత లిఫ్ట్‌లో కనిపించినప్పుడు ఓ చిరునవ్వు విసిరింది. నాకు సిగ్గనిపించింది. దానికి ఎలా రియాక్ట్ అవ్వాలో అర్థం కాలేదు. నవ్వీ నవ్వనట్టు నేనూ ఓ నవ్వు నవ్వాను. క్యాంటీన్‌కు వెళితే పక్కన వచ్చి కూర్చుంది. హాయ్ చెప్పాను. 'నేనంటే మీకంత ఇష్టమా' అని అడిగింది. పరిచయంలో తొలి డైలాగే అలా వస్తుందని ఊహించలేదు. 'లేదు... ఫ్రెండ్స్ ఏదో సరదాగా ఆట పట్టిస్తున్నారంతే. నాకలాంటి ఆలోచనలేవీ లేవు' అన్నాను. బహుశా ఇది తను ఊహించని సమాధానమనుకుంటా. అందుకే 'బాయ్' అంటూ చర్రున అక్కడి నుంచి వెళ్లిపోయింది. తప్పేం చేయలేదు. ఉన్నది ఉన్నట్టే చెప్పాను అంతే కదా! మనసులో ఫిక్స్ కానిదేదీ కృత్రిమంగా నాకు పెదవులు దాటి రాదు. తనపై ఎలాంటి ఫీలింగ్స్ లేనప్పుడు... తన సంతృప్తి కోసం లేని భావాలు ముఖంపైకి



తెచ్చి ఎలా మాట్లాడగలను? రాత్రంతా ఇవే ఆలోచనలు. నిద్ర పట్టలేదు. బాధ పెట్టానా... బాధ పడుతున్నానా? అర్థం అయ్యేలోపు తెల్లారింది. వెళ్లి అనూకు సారీ చెప్పి, జరిగింది చెప్పాలనుకున్నా. కానీ ఇప్పుడే చెబితే తనను మరింత బాధ పెట్టినవాడినవుతానని రెండు రోజులు ఆగాను. ఆ రెండు రోజులూ తను ఆఫీసులో కనిపించలేదు. అడిగితే రాలేదన్నారు. పని చేయబుద్ధి కావడం లేదు. తన ఆలోచనలే. ఎక్కడ ఉందో... ఏం చేస్తుందోనని! ఇంటికి వెళ్లిన తరువాత ధైర్యం చేసి తనకు ఫోన్ చేశాను. 'హాయ్... దిస్ ఈజ్ వేణు. హౌ ఆర్ యూ' అన్నాను. 'షట్ అప్' అని ఫోన్ పెట్టేసింది. ఇలా కాదని రాత్రి అప్పటికప్పుడు తన ఇంటికి వెళ్లాను. నన్ను చూడగానే తను భోరున ఏడ్చేసింది. 'ఇంకెప్పుడూ నీ లైఫ్‌లోకి రానులే. డోంట్ వర్రీ' అంటూ లోపలకు వెళ్లి తలుపు వేసుకుంది. ఇది గమనించిన వాళ్ల అక్క చెప్పింది... అను చాలా సెన్సిటివ్ అని. తనను ఇక డిస్టర్బ్ చేయవద్దని! అదే చివరి సారిగా అనూని చూసింది. ఆ తరువాత ఊరు, ఉద్యోగం వదిలి వెళ్లిపోయింది. తొలి పరిచయంలోనే ఇష్టం లేదంటూ తనను రిజెక్ట్ చేసిన తీరు అనూని బాగా బాధ పెట్టిందని అర్థమయింది. కానీ... తను దూరమైనప్పుడు తెలిసింది... అను లేని నేను లేనని. ప్రేమంటే పరిచయాలతో పుట్టి... పార్కుల్లో పెరిగి... ఇంకెక్కడో వికసిస్తుందని నమ్మిన నేను అను రూపంలో దొరికిన స్వచ్ఛమైన ప్రేమను వదులుకున్నాను. ఆ బాధ గుండె కోత పెడుతోంది.

ఎక్కడ ఉన్నా... ఏంచేస్తున్నా తన కోసమే జీవిస్తున్నా. ఈ విషయం ఒక్కసారి అనూను కలిసి చెప్పాలని మూడేళ్లుగా ఎదురుచూస్తున్నా.

- వేణు (పేర్లు మార్చాం)

మీ మనసులో మాట మాతో పంచుకోండి: navya@andhrajyothy.com

ఇష్టంతో మొదలు పెట్టిన 'గీత' ఆమె రాతనే మార్చింది.
బీటెక్ చదివి ఏ ఇంజనీర్‌గానో సెటిలవ్వక ఇంటి పట్టునే కూర్చుని బొమ్మలు గీస్తోంది.
రొటీన్ ఉద్యోగాలకు భిన్నంగా అభిరుచికి పట్టం కట్టి... చార్‌కోల్ ఆర్టిస్ట్‌గా ప్రశంసలు
అందుకుంటున్న 23 ఏళ్ల కీర్తి ప్రత్యూష నెల్లూరి సృజన చిత్రం 'నవ్య'కు ప్రత్యేకం...

స్వయంకృషి



గీత మార్చిన రాత

మనలోని సృజన బయటకు రావాలంటే దానికి ప్రోత్సాహం కావాలి. అది నాకు తల్లిదండ్రుల రూపంలో దొరికింది. బీటెక్ చదివిన నేను... ఇంట్లో కూర్చుని పిచ్చి ఏవో బొమ్మలు వేసుకుంటానంటే... 'నీ ఇష్టం... నచ్చింది చేసుకో' అంటూ అమ్మ, నాన్న స్వేచ్ఛనిచ్చారు. నాన్న అనిల్‌కుమార్ ఎల్ఐసీ ఉద్యోగి. అమ్మ సరస్వతి బీఎస్ఎన్ఎల్‌లో పనిచేస్తున్నారు. పుట్టింది... పెరిగిందీ విశాఖపట్టణంలోనే. మొదటి నుంచీ మెరిట్ స్టూడెంట్‌నే అయినా... ఎందుకో చదువయిపోయిన తరువాత ఉద్యోగం కోసం పుట్టిన గడ్డను వదిలి వెళ్లడమనేది నాకు మొదటి నుంచీ ఇష్టం ఉండేది కాదు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ (2016) చేసినా... రొటీన్ ఉద్యోగం కోసం పరుగెత్తకపోవడానికి బహుశా ఇది కూడా ఒక కారణమై ఉంటుంది.

అనుకోకుండా ప్రేమ పెరిగింది...

చిన్నప్పుడు అందరిలా నాకు కూడా బొమ్మలు వేయడమంటే ఎంతో ఆసక్తి ఉండేది. చదువులో పడ్డాక అవసరమైన డ్రాయింగ్‌కే పరిమితమయ్యాను. అప్పటి నుంచే నా అభిరుచిని కొనసాగించి ఉంటే... ఇప్పటికి ఎంతో సాధించేదాన్నేమో!



ఇంజనీరింగ్ అయిపోగానే పిల్లల పుస్తకాలకు బొమ్మలు గీసే ఉద్యోగంలో చేరాను. అక్కడే నా ఆసక్తి మరింత పెరిగింది. అయితే సృజనకు చోటు లేని రొటీన్ ఉద్యోగంలా అనిపించి మానేశాను. అమ్మా నాన్న పొద్దున్నే ఉద్యోగానికి వెళ్లిపోతారు. ఇంట్లో ఒక్కదాన్నే... బోర్ కొట్టేది. దీంతో బొగ్గుతో బొమ్మలు వేయడం మొదలుపెట్టాను. ఒంటరిగా కూర్చోవడం వల్ల బొమ్మపై పూర్తి ఏకాగ్రత పెట్టగలిగేదాన్ని. అలా కనీసం ఐదారు గంటలు బొమ్మలతోనే గడిచిపోయేది. అలా అనుకోకుండా ఈ కళపై ప్రేమ పెరిగింది. ప్రస్తుతం రోజుకు పది గంటలు గీతల్లోనే జీవిస్తున్నానంటే నమ్మలేకపోతున్నా. రెండేళ్ల నుంచీ ఇదే నా ప్రపంచం.

> **'అర్జున్‌రెడ్డి' నుంచి చాక్లెట్ బాక్స్...**
>
> నేను వేసిన బొమ్మలతో విశాఖపట్టణంలో రెండు ప్రదర్శనలు నిర్వహించాను. అందులో ఒకటి చారిటీ కోసం. 'అర్జున్‌రెడ్డి' హీరో విజయ్ దేవర కొండ ఫొటో గీసి అయనకు పంపాను. చాలా ఇంప్రెస్ అయ్యారు. జనవరి ఫస్ట్‌కి చాక్లెట్స్ గిఫ్ట్ బాక్స్ పంపారు. తమిళ సినీ డైరెక్టర్ వెంకట్ ప్రభూ డ్రాయింగ్స్ అద్భుతమంటూ కాంప్లిమెంట్ ఇచ్చారు. ఇంకా ఎందరో కళాకారులు, ప్రముఖుల నుంచి ప్రశంసలు, అభినందనలు అందాయి. ఇది నాలో మరింత కొత్తగా బొమ్మలు గీసేలా ఉత్సాహాన్ని నింపుతోంది. ఏ1 నుంచి ఏ5 సైజు వరకు గీస్తున్నాను. ప్రముఖ ఆర్టిస్ట్ జూలియానా బర్గ్ నాలా సొంతంగా నేర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించారు. 'నన్ను మించిపోతావ్' అంటూ ఆమె ఇచ్చిన కాంప్లిమెంట్ అన్నింటి కంటే ఎక్కువ సంతృప్తినిచ్చింది.

ఇష్టపడి కష్టపడితే ఏదైనా సాధ్యం...

చార్‌కోల్ ఆర్టిస్ట్‌గా నా ప్రయాణం చాలా చిన్నది. అయితే ఎవరి వద్దా శిష్యరికం చేయకుండా ఏ కళలోనైనా సరే రాణించడం అంత సులువు కాదనేది నాకు అర్థమైంది. అయితే కళపై నాకున్న అమితమైన ఇష్టం, అంకితభావమే ముందుకు నడిపిస్తున్నాయేమో! అందుకే ఇంజనీరింగ్ వైపు కెరీర్ చూసుకోవాలని ఎప్పుడూ అనిపించలేదు. ఉద్యోగమే చేయాలని ఇంట్లో వాళ్లూ బలవంతం చేయలేదు. అలా గీతను ప్రేమించడం మొదలు పెట్టాను. బొగ్గుతో చిత్రాలు గీసే వారి గురించి నెట్‌లో ఆరా తీశాను. ఆ బొమ్మలపై పరిశోధన చేశాను. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి కళాకారులను ఫాలో అయ్యేదానిని. రాత్రి వచ్చిన ఆలోచనలకు ఉదయం నలుపు తెలుపు వర్ణాలతో రూపం ఇవ్వడం మొదలుపెట్టాను. బాగున్నాయనుకున్న వాటిని ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేసేదాన్ని. ఫ్రెండ్స్ నుంచి వచ్చే అభినందనలు ప్రోత్సాహాన్నిచ్చేవి. నెమ్మదిగా



నాలో నైపుణ్యం పెరిగింది. బొమ్మల్లో కచ్చితత్వం కనిపించింది. నలుగురికీ నా ప్రతిభ గురించీ తెలిసింది.

మూడొందల చిత్రాలు...

ఒకే బొమ్మలో ఎక్కువ భావాలు పలికించాలనేది నా ప్రయత్నం. సూర్యోదయాలు, సూర్యాస్తమయాలు తదితర ల్యాండ్‌స్కేప్‌లపై తొలుత ఎక్కువ దృష్టి పెట్టేదాన్ని. తరువాత తరువాత పోర్ట్రెయిట్స్ గీయడం ప్రారంభించాను. చార్‌కోల్ పెన్సిల్స్ ఇక్కడ దొరకవు. బయట నుంచి ఆర్డర్ చేసుకుంటున్నాను. ఇప్పటి వరకూ 300 చిత్రాలు వేశాను. వాటన్నింటినీ జాగ్రత్తగా ఫ్రేమ్ చేయించాలి. లేదంటే శ్రమంతా వృథా అవుతుంది. నా వర్చ్యువల్ గురువులు సదాశివన్ సావంత్, క్లియా నూట్రిన్. వాళ్ల స్ఫూర్తితోనే బొమ్మలు గీస్తున్నా. సదాశివన్(ముంబై) కూడా ఎవరి వద్దా నేర్చుకోలేదు. నా బొమ్మలకు మిత్రుల నుంచి మంచి ప్రోత్సాహం లభిస్తుంది. వారి ద్వారా చాలా మందికి తెలిసింది. కొంత కాలానికి 'పోర్ట్రెట్స్ గీస్తావా' అని అడిగేవారు. ఓకే అన్నాను. దాంతో నిదానంగా ఆదాయం రావడం మొదలైంది. ప్రస్తుతం దేశంలోని అన్ని ప్రధాన నగరాల నుంచే కాకుండా... అమెరికా, బ్రిటన్‌ల నుంచి కూడా ఆర్డర్లు వస్తున్నాయి. అయితే నాకు డబ్బు ప్రధానం కాదు. నా శ్రమకు తగిన గౌరవం, గుర్తింపు దక్కుతున్నాయి... అది చాలు! కనీసం రోజుకు ఒక బొమ్మ గీస్తాను. ఎక్కువగా ల్యాండ్‌స్కేప్స్, కాన్సెప్ట్ డ్రాయింగ్స్ ఉంటాయి.

ఆర్ట్ స్కూల్ పెట్టాలి...

ఆర్ట్‌లో చాలా రకాలు ఉన్నాయి. మోడరన్ ఆర్ట్ నేర్చుకోవాలని ఉంది. ఆర్ట్ స్కూల్ పెట్టాలన్నది లక్ష్యం. పుస్తకాలు ఎక్కువగా చదువుతా. ఆ ఊహల్లోంచి కొన్ని బొమ్మలు గీస్తా. ఊళ్లు తిరుగుతాను... అక్కడి దృశ్యాలకు ప్రాణం పోస్తాను. చెప్పాలంటే బొమ్మలతోనే ఎక్కువ మాట్లాడుతుంటా. అదే నా లోకం!

● **వాసు,** విశాఖపట్నం

ఫొటోలు: రామకృష్ణ

ఈ బ్యూటీ... గోల్డ్ గురూ!

సెలబ్ కార్నర్



మందారా కరిమి... హాట్ హాట్ బికినీ ఫొటోలతో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న బాలీవుడ్ బ్యూటీ. ఒక పక్క అభిమానుల పొగడ్తలు, ఇంకో పక్క బోలెడ్ని విమర్శలతో ఆమె ఫొటోలపై కామెంట్లు క్యూ కడుతున్నాయి. అయినా ఆమె డోన్ట్ కేర్ అంటూ ముందుకు దూసుకెళ్లిపోతున్నారు. మందారా తండ్రి ఇరానియన్, తల్లి భారతీయురాలే. కొన్నేళ్ల క్రితం భారత్‌లో స్థిరపడ్డారు. మొదట్లో ఈ ఇరానియన్ బ్యూటీ ఫొటో షూట్లతో, ర్యాంప్‌వాక్స్‌తో యూత్‌ను ఆకట్టుకున్నారు. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. సినిమాలు చేసినా రాని గుర్తింపు, బిగ్‌బాస్‌తో వచ్చేసింది. 'బిగ్‌బాస్-9' సెకండ్ రన్నరప్‌గా నిలిచారు.ఈ క్రేజ్ ఆమెకు కొన్ని బాలీవుడ్ చిత్రాల ఆఫర్లనూ సంపాదించి పెట్టింది. ఇలా అవకాశాలు వస్తున్న సమయంలోనే ఆమెకు పెళ్లయింది. అది కూడా చేదు అనుభవాన్ని మిగిల్చింది. మనస్పర్థల కారణంగా భర్త నుంచి విడిపోయారు. అతని మీద గృహహింస కేసు కూడా పెట్టడంతో ఆమె వార్తల్లోకి ఎక్కారు. పెళ్లయి, వ్యక్తిగత జీవితంలో కాస్త కుదుపులు వచ్చినా సరే ఆమె మాత్రం మనోధైర్యాన్ని కోల్పోలేదు. అలాగే తన సొంత కంపెనీ ద్వారా కొంత మంది పేద పిల్లలకు ఆటల పరంగా ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈ ఏడాది మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భంగా ఓ ఈవెంట్‌కు హాజరైన మందారా గోల్డెన్ కలర్ ఫ్రాక్‌తో మళ్లీ నెటిజన్ల హృదయాలను కట్టి పడేశారు!

కొత్త బండి గురూ!

అందానికి చిహ్నం యారిస్

టయోటా కిర్లోస్కర్ ఇప్పుడు అత్యంత పోటీ ఉన్న సీ-సెగ్మెంట్‌లోకి ప్రవేశించింది. ఇటీవల జరిగిన ఆటో ఎక్స్‌పోలో 'టయోటా యారిస్'ను లాంఛనంగా ఆవిష్కరించింది. ఏప్రిల్‌లో బుకింగ్స్ ప్రారంభించి... మే లేదా జూన్‌లో మార్కెట్‌లోకి ఈ వాహనాన్ని విడుదల చేయనున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ సెగ్మెంట్‌లో సత్తా చాటుతున్న హోండా సిటీ, హ్యుండయ్ వెర్నా, మారుతీ సియాజ్, స్కోడా ర్యాపిడ్, వోక్స్‌వాగన్ వెంటోలకు పోటీ ఇస్తుందని భావిస్తున్నయారిస్‌లో విశేషాలెన్నో...

ప్రత్యేకతలెన్నో...

'యారిస్' పేరును గ్రీకు దేవత చారిస్ నుంచి తీసుకున్నారు. అందానికి చిరునామాగా కూడా చారిస్‌ను భావిస్తారు. టయోటా కూడా ఈ నమ్మకంతోనే దీనికి యారిస్ అని పేరుపెట్టింది. ప్రస్తుతానికి పెట్రోల్ వెర్షన్‌లోనే కారును విడుదల చేసిన టయోటా... తమ ఎటియోస్, కొరల్లా ఆల్టిస్‌ల మధ్యనున్న గ్యాప్‌ను పూరించడమే లక్ష్యంగా ఈ వాహనం సిద్ధం చేసింది. తమ సెగ్మెంట్‌లో మొట్టమొదటిసారి అనదగ్గ ఫీచర్లు ఎన్నో ఇందులో ఉన్నాయి. ఏడు ఎయిర్ బ్యాగ్స్, వెనుక సీటులో కూర్చున్న ప్రయాణికులకూ ఏసీ వెంట్స్, పవర్ ఎడ్జస్టబుల్ ఫ్రంట్ సీట్స్, ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్, రియర్ చార్జింగ్ పాయింట్స్, కీ లెస్ ఎంట్రీ వంటివి ఉన్నాయి. డిజైన్ పరంగా ఆసియాలో ఇప్పటికే విక్రయిస్తున్న థర్డ్ జనరేషన్ యారిస్‌కు ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ అన్నది ఆటో పండితుల భావన.

1.5 లీటర్ పెట్రోల్ ఇంజిన్‌ను 6 స్పీడ్ మాన్యువల్ లేదంటే 7 స్పీడ్ సీవీటీ అంటూ రెండు ఆప్షన్స్‌తో ఆవిష్కరించారు. సీవీటీ గేర్‌బాక్స్‌ని దీనికి జోడించడం వల్ల ఫ్రంట్ వీల్ డ్రైవ్‌గానే ఉంటుంది. భారత రోడ్లకు తగినట్లుగా వీల్ బేస్ ఉంచడంతో పాటు సెడాన్ ఎత్తు కూడా పెంచడం వల్ల ఇంజిన్ కింద భాగంలో ప్రమాదం ఏర్పడే అవకాశాలను తగ్గించింది. వీల్స్ 15 అంగుళాలుగానే ఉంచి

180 సెక్షన్ టైర్లను జోడించడం ద్వారా ఇంధన సామర్థ్యానికి భరోసా ఇస్తోంది. ధర రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఉండవచ్చని అంచనా.




ట్రెండింగ్ హిట్

స్టోరీ ఆఫ్ రావణ్..!


వ్యూస్: 3,23,230

రామాయణం గురించి అందరికీ తెలిసిందే. మరి రావణాయణం?...... హిందూ పురాణాల ప్రకారం 'రాముడు' అంటే దేవుడు. అందుకే సినిమాల్లో, సీరియళ్లలో కూడా హీరో పేరు కూడా రామ్ అనే ఉంటుంది. ఎందుకంటే రాముడు అంటే హీరో... రావణుడు అంటే విలన్. ఎన్నో ఏళ్ల నుంచి తెరపై చూస్తున్నది ఇదే! పైగా రావణ్ అనే పేరు పిల్లలకు ఎవరూ పెట్టరు కూడా! అదే హీరో పేరు రావణ్, అతని చెల్లి పేరు శూర్పనఖ అయితే..... కాస్త వెరైటీ కదూ!



నెల రోజుల క్రితం విడుదలైన 'రావణాయణం' అనే లఘుచిత్రం కథాకథనాలు కూడా ఇలాగే ఉంటాయి. ఇందులో హీరో పేరు రావణ్. అతని చెల్లి పేరు శూర్ప. తండ్రి శ్రీలంకలో పుట్టి పెరిగి, భారత్‌లో స్థిరపడిన వ్యక్తి. అందుకే వీరిద్దరికీ ఆ పేర్లు పెట్టాడు. అతనికి రావణాసురుడు దేవుడు. కానీ ఈ ఇద్దరూ మాత్రం రాముణ్ణి దైవంలా పూజిస్తారు. ఎంతో హ్యాపీ ఫ్యామిలీ. ఇలా సాగిపోతున్న అతని జీవితంలో హఠాత్తుగా ఓ కల్లోలం. చెల్లెలి జీవితాన్ని సరిదిద్దాల్సి వచ్చింది. దాన్ని ఎలా పరిష్కారించాడన్నదే మిగతా కథ. అరుణ్.జి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ షార్ట్‌ఫిలిమ్‌ను ఇప్పటివరకూ దాదాపు మూడు లక్షలకు పైగా నెటిజన్లు వీక్షించారు.

డ్రోన్ షాట్స్‌కి కష్టపడ్డాం: దర్శకుడు అరుణ్



సినిమా అంటే నాకు ప్యాషన్. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న నేను నా ప్యాషన్‌ను కూడా బ్యాలెన్స్ చేసుకుంటున్నా. డైరెక్టర్‌గా ఎంత ఇన్‌వాల్వ్ అయితే ఔట్‌పుట్ అంత బాగా వస్తుందని నా ఫీలింగ్. ఇది నా మొదటి లఘు చిత్రం. ఇంతకు ముందు ఎక్కడా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం లేదు. ఎలాగైనా నా మొదటి చిత్రమే కొత్తగా తీద్దామన్న ప్రయత్నంతో ఈ స్క్రిప్ట్ రాసుకొన్నా. అయితే షూటింగ్ కోసం ఆరు రోజుల సమయం పట్టింది.

ఈ షార్ట్ ఫిలిమ్ కోసం సోనీ ఎస్2, ఆర్2 కెమెరాలు ఉపయోగించాం. కెమెరామ్యాన్‌గా భానూప్రసాద్ కానీ మేము బాగా కష్టపడిందల్లా డ్రోన్ షాట్ల కోసమే. ఎందుకంటే డ్రోన్స్‌ను క్లైమాక్స్ కోసం ఉపయోగించాం. నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న అడవుల్లో ఈ క్లైమాక్స్ చిత్రీకరణలో మాకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇందులో చేతబడి చేసే సీన్ ఒకటి ఉంది. దానికి సంబంధించిన వస్తువులతో అక్కడికి దగ్గర్లో ఉన్న తండాలో షూటింగ్ చేస్తుంటే స్థానికులు గొడవ చేశారు. అప్పటికే సాయంత్రం 6 గంటలు దాటింది. దాంతో మళ్లీ లొకేషన్ వెతుక్కుంటూ మరో చోటికి వెళ్లాం. అక్కడ అంతా నడకే! అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకూ షూటింగ్ చేశాం.

హోమియోలో పైల్స్‌కు సరైన వైద్యం

ఫైల్స్, అర్శమొలలు, మొలలు, హెమరాయిడ్స్ పర్యాయపదాలు ఏవైనా ఎక్కువగా ఫైల్స్ అని వింటూ ఉంటాం. ఫైల్స్‌తో ఉన్న వారి బాధ వర్ణనాతీతం. మల విసర్జన తర్వాత వీరి బాధ కొన్ని గంటల వరకూ ఉంటుంది. నొప్పి, మంట, దురద లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల సూదులతో గుచ్చుతున్నట్లు ఉండి వీరు ఒక చోట కూర్చోలేరు, నిల్చోలేరు. ఈ మొలలు చిట్లడం వల్ల రక్తస్రావం జరుగుతుంది. కొంతమంది రోగులు దీనిని ఎవరికి చెప్పుకోరు. చాలా రోజు వరకు రక్తస్రావం అయితే శరీరంలో ఉన్న హెమోగ్లోబిన్ శాతం తగ్గి ఎనీమియా వచ్చే అవకాశం ఉంది. దీనిని వైద్యశాస్త్రంలో అతి పురాతన సమస్యగా పరిగణించవచ్చు. ఆహారపు అలవాట్లు, వాహనాలు అధికంగా నడపడం, నీళ్ల సరిగ్గా తాగకపోవడం లాంటి కారణాలతో ఇవి వస్తాయి. మలద్వారంతో కలిసి ఉన్న పెద్ద పేగు చివరి బాగ మలనాళాన్ని రెక్టమ్ అంటారు. ఈ కణజాలాల్లో అధికంగా ఉండే రక్తనాళాల వాపు వల్ల ఈ పరిస్థితి వస్తుంది. పురీషనాళం వెలుపలి బాగం వస్తే బాహ్య హెమరాయిడ్‌లు, లోపలి భాగంలో వస్తే లోపలి హెమరాయిడ్‌లు అని అంటారు. గుండ్రని ఆకారంలో గులాబీ రంగులో ఉంటాయి. ఈ స్థితిని మూలశంక వ్యాధి అని కూడా అంటారు.

మూలశంక ఎవరికి వస్తుంది?

గర్భిణీ స్త్రీలలో, ప్రొస్టేట్ గ్రంథి వాపు ఉన్న పురుషుల్లో సాధారణంగా చూస్తాం. పిల్లల్లో అరుదుగా ఈ వ్యాధిని అరుదుగా చూస్తాము.

కారణాలు:

- మలబద్ధకం, దీర్ఘకాలిక విరేచనాలు
- గర్భస్థ పిండం ఒత్తిడి, అధికంగా ఉత్పత్తి అయ్యే హార్మోన్ల వల్ల
- అధిక బరువు, స్థూలకాయం
- పీచు పదార్థాలు తక్కువగా తీసుకోవడం వల్ల

హెమరాయిడ్‌లు- రకాలు



మొదటి తరగతి (ఫస్ట్ డిగ్రీ ఫైల్స్): రెక్టమ్ బయటకు కనిపించుకుండా ఉంటుంది

రెండో తరగతి (రెండో డిగ్రీ ఫైల్స్): మలనాళము గోడల బయటకు చొచ్చుకొని వచ్చే హెమరాయిడ్‌లు. పురీషద్వారం తెరచుకొని ఉన్నప్పుడు వెలుపలికి వచ్చి, మలద్వారం మూసుకొని వెంటనే లోపలికి వెళిపోతాయి.

మూడో తరగతి (థర్డ్ డిగ్రీ ఫైల్స్): పురీషనాళం తెరచుకొని బయటకు వచ్చినప్పుడు, లోపలికి చొప్పించినప్పుడు వెంటనే వెళిపోతాయి.

నాల్గో తరగతి (ఫోర్త్ డిగ్రీ): మలద్వారం వెలుపల శాశ్వతంగా వేలాడుతూ ఉంటాయి.

లక్షణాలు: మలద్వారం తెరుచుకొన్న వెంటనే తాజా రక్తం మలద్వారం బయటకు వస్తుంది. ఈ ద్వారం చుట్టూ దురద ఉండవచ్చు. రక్తం కనిపించిన వెంటనే డాక్టరు దగ్గరికి వెళ్లి పరీక్ష చేయించుకోండి.

అర్శమొలల నివారణ: మొలలతో బాధపడేవారు ముందుగా వారి ఆహారపు అలవాట్లలో మార్పు తెచ్చుకోవాలి. ముఖ్యంగా తాజా పండ్లు, కూరగాయలు, ప్రతి రోజూ పది నుంచి పన్నెండు గ్లాసుల నీరు, అలాగే వ్యాయామంతో ఈ వ్యాధిని నివారించవచ్చు.

- మలబద్ధకం నివారణ
- గట్టిగా మలవిసర్జన జరిగే పరిస్థితి రాకూడదు
- రోజూ ద్రవపదార్థాలు, నీరు అధికంగా తీసుకోవాలి
- మాంసాహారం, మసాలాలకు దూరంగా ఉండాలి

ఆధునిక వైద్యం ఎలా ఉంటుంది?

శస్త్ర చికిత్స ద్వారా ఈ ఫైల్స్‌ను తొలగించవచ్చు. అయితే ఈ సమస్యకు శస్త్ర చికిత్స శాశ్వత పరిష్కారం కాదు. మలబద్ధకం తరచుగా వచ్చే అవకాశం ఉంది.


హోమియో చికిత్స వల్ల ప్రయోజనం ఉంటుందా?

మొదటి మూడు దశల్లోని హెమరాయిడ్‌లను పూర్తిగా నయం చేయడమే కాకుండా శస్త్రచికిత్స అవసరం లేకుండా చేస్తుంది. అంతే హెమరాయిడ్‌ల వల్ల వచ్చే బలహీనతలను తగ్గిస్తుంది. హోమియోలో అస్క్యులస్ హిప్, ఆర్సెనికమ్ ఆల్బమ్, హేమమెలిస్, నక్స్ వోమికా వంటి మందులు బాగా పనిచేస్తాయి.

రోగనిరోధక వ్యవస్థ పటిష్టానికి హోమియోకేర్

వాతావరణంలో మార్పుల వల్ల చాలామంది అనేక వ్యాధుల బారిన పడుతుంటారు. అకస్మాత్తుగా ఏర్పడే వాతావరణ మార్పులకు కొన్నిసార్లు శరీరం సిద్ధంగా లేకపోవడం, ఆ సమయంలో పరాన్నజీవులు శరీరంపై దాడి చేయడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోవడం, తద్వారా వ్యాధులకు గురికావడం జరుగుతుంది. అధిక మానసిక ఒత్తిడి వల్ల కూడా రోగనిరోధక వ్యవస్థ అసమతుల్యతకు గురవుతుంది. కనుక రోగనిరోధక వ్యవస్థ (ఇమ్యూన్ సిస్టమ్) ఏ విధంగా పనిచేస్తుంది? హోమియో వైద్య విధానంలో ఇది ఏ విధంగా బలాన్ని పొందుతుందో తెలుసుకోవడం అవసరం.

రోగనిరోధక వ్యవస్థ మన శరీరంలోని వివిధ అవయవాలు, వాటి ప్రక్రియల సమ్మేళనం. ఇది వ్యాధులను కలిగించే బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ వంటి వాటి నుంచి శరీరానికి సహజంగా రక్షణ కల్పించే కీలక వ్యవస్థ. ఇది కొంత వరకు వారసత్వంగా ఏర్పడితే... మరికొంత మన జీవన శైలి వల్ల వస్తుంది. రోగనిరోధక వ్యవస్థ శరీరంలోని ప్రతి కణంలో ఉంటుంది. ఈ వ్యవస్థలో చర్మం కింది బాగం, బోన్ మ్యారో, లింఫ్ గ్రంథులు, రక్తం, ప్లీహం వంటివన్నీ ప్రధాన పాత్ర పోషిస్తాయి.



సాధారణంగా శరీరంలో చాలా రకాల బ్యాక్టీరియాలు, వైరస్‌లు మనతో సహజీవనం సాగిస్తాయి. ఏ కారణంతోనైనా ఈ వ్యవస్థ అసమతుల్యతకు గురైతే అవి (బ్యాక్టీరియా వంటివి) శరీరంపై దాడి చేసి, వ్యాధులను కలిగిస్తాయి. ఈ క్రమంలో రోగనిరోధక వ్యవస్థ ఆరోగ్యాన్ని స్వయంగా సరిచేసుకునే ప్రక్రియ కారణంగా శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది. ఉదాహరణకు జలుబు, టాన్సిలైటిస్ వంటివి.

సరైన పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో అవసరమన్న సంగతి తెలిసిందే. అలాగే నిద్ర, విశ్రాంతి, ఉద్యోగం, వ్యాయామం, నీళ్ల వంటివి ఆరోగ్యం విషయంలో కీలక పాత్ర పోషిస్తాయి. కానీ అవి శరీరానికి అవసరమైన మోతాదులో అందినప్పుడే ఆరోగ్యం సమతుల్యంగా ఉంటుంది. ఉదాహరణకు ఎక్కువ మోతాదులో ఆహారం తీసుకోవడం వల్ల స్థూలకాయం, తక్కువ తీసుకుంటే పోషకాహార లోపం వస్తాయి. అలాగే రోగనిరోధక శక్తి ఉండవలసిన దానికంటే ఎక్కువ ఉత్తేజితంగా ఉంటే అది కొన్ని రకాల ఆటోఇమ్యూన్ వ్యాధుల (ఉదా: రుమటాయిడ్ ఆర్థరైటిస్, సొరియాసిస్)కు దారితీస్తుంది.

ఇతర వైద్య విధానాల్లో వ్యాధి లక్షణాలను మాత్రమే తగ్గించడం వల్ల వ్యాధి పూర్తిగా అణిచివేయబడి, వ్యాధి మూలాలు శరీరంలో అలాగే ఉండిపోతాయి. తద్వారా వ్యాధి తిరగబెట్టే అవకాశం ఉంటుంది. ఆ మూలాలను సైతం శరీరం నుంచి పూర్తిగా తొలగించాలంటే ప్రకృతిసిద్ధమైన విధానాన్ని పాటించాలి. అలాంటి వాటిలో హోమియోపతి ఒకటి. ఇది ప్రకృతిసిద్ధమైన 'లా ఆఫ్ సిమిలర్స్' సిద్ధాంతంపై పనిచేస్తుంది. వ్యాధిని నివారించే ఔషధాలు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులపై ఉపయోగించినప్పుడు, అవి ఆ వ్యాధి లక్షణాలను కనబరుస్తాయి. దీన్నే 'లా ఆఫ్ సిమిలర్స్' అంటారు. ఈ ఔషధాలను తక్కువ మోతాదులో ఆల్కహాల్ ద్రావకంలో గానీ, నీటిలో గానీ విలీనపరిచి ఎక్కువసార్లు కుదించడం ద్వారా దాని ప్రాణాధార శక్తి అయిన వైటల్ ఫోర్స్ పెరిగి, అవి అసమతుల్యతలకు గురవాతాయి. తద్వారా రోగనిరోధక శక్తికి బలం చేకూరుతుంది. ఇలా బలాన్ని పొందిన రోగనిరోధక వ్యవస్థ తనంతట తానుగా వ్యాధిని సమూలంగా నిర్మూలించగలుగుతుంది. తద్వారా వ్యాధి తిరగబెట్టకుండా, ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా నియంత్రించే అవకాశం ఉంటుంది. హోమియోపతి వైద్య విధానంలో వ్యాధికి మాత్రమే కాకుండా... రోగికి సరైన చికిత్స అందించడం జరుగుతుంది. ఇది ఆ రోగిని 'లా ఆఫ్ ఇండివిద్యువలైజేషన్' ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. అంటే ఏ ఇద్దరి ప్రవర్తనా ఒకేలా ఉండదు. అలాగే అనారోగ్యంబారిన పడిన వారిలో కూడా ఒక్కొరికీ కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి. వీటిని గుర్తించడాన్నే 'లా ఆఫ్ ఇండివిద్యువలైజేషన్' అంటారు. దీని ద్వారా వ్యాధి మూలాలపై సమగ్ర అధ్యయనం చేసి, ఆ వ్యక్తికి సరిపడిన ఔషధం అందించడం ద్వారా రోగనిరోధక వ్యవస్థను బలపరిచి, వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించడం జరుగుతుంది.

హోమియోకేర్ ఇంటర్నేషనల్‌లో చికిత్స: హోమియోకేర్ ఇంటర్నేషనల్‌లో మాత్రమే అందించే అధునాతన జెనెటిక్ కాన్‌స్టిట్యూషనల్ చికిత్సా విధానం ద్వారా అనుభవజ్ఞులైన వైద్య బృందంచే రోగి సమస్యపై అధ్యయనం చేస్తాం. తద్వారా వ్యాధి మూలాలను గుర్తించిన అనంతరం చికిత్స అందిచడం జరుగుతుంది. ఫలితంగా డయాబెటిస్, కీళ్ళు, హార్మోన్, సంతాన లేమి, థైరాయిడ్, చర్మ సమస్యల వంటి వాటిని నియంత్రణలో ఉంచడం జరుగుతుంది.



ఇలియానా

వేధింపుల ఊసెత్తితే...
మా కెరీర్ క్లోజే!

"మహిళలు చిత్రపరిశ్రమలో తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడారో... అంతే సంగతులు! ఎవరి గొంతు లేస్తే... వారికి మరో ఛాన్స్ రాదు" అంటున్నారు ఇలియానా. క్యాస్టింగ్ కౌచ్ (అవకాశాల పేరుతో అమ్మాయిలను లోబరుచుకోవడం, లైంగిక వేధింపులకు గురి చేయడం).. క్యాస్టింగ్ కౌచ్... ఈ సంస్కృతికి వ్యతిరేకంగా ఎందరో నటీమణులు గళం విప్పుతున్నారు. అయితే... చాలామందిలో క్యాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడితే తమ కెరీర్ క్లోజ్ అవుతుందనే అభిప్రాయం, భయాలు ఉన్నాయి! దీనిపై మీరేమంటారు? అని ఇలియానాను ప్రశ్నిస్తే... "మీకు పిరికితనంతో మాట్లాడుతున్నాని అనిపించవచ్చు. కానీ, నిజం ఏంటంటే... లైంగిక వేధింపుల గురించి హీరోయిన్లు పబ్లిగ్గా మాట్లాడితే... అక్కడితో కెరీర్ క్లోజ్ అయిపోతుంది" అని కుండ బద్దలుగొట్టినట్టు చెప్పారు. అంతే కాదు... ఓ జూనియర్ ఆర్టిస్ట్‌కి దక్షిణాది బడా నిర్మాత అటువంటి ప్రతిపాదన పంపిస్తే... ఆమె నన్ను సలహా అడిగిందన్నారు. "చాలా ఏళ్ళ క్రితం, దక్షిణాదిలో సినిమాలు చేస్తున్నప్పుడు ఓ జూనియర్ ఆర్టిస్ట్ నా దగ్గరకు వచ్చింది. బడా నిర్మాత ఆమెకు అటువంటి ప్రతిపాదన చేశారట! 'నేనేం చేయాలి' అని నన్ను సలహా అడిగింది. నీ జీవితం గురించి నేను నిర్ణయం తీసుకోలేనని చెప్పా. ఎందుకంటే... అటువంటి విషయాలలో ఎవరూ మహిళలను బలవంతం చేయకూడదు. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలి. అవకాశాల కోసం చాలామంది మహిళలు అటువంటి పనులకు అంగీకరిస్తున్నారు. అందువల్ల, ముందుకు వెళ్లాలా? లేదా? అనేది వాళ్ళిష్టానికి వదిలేయాలి" అని ఇలియానా పేర్కొన్నారు. కానీ, ఆ బడా నిర్మాత ఎవరో చెప్పలేదు. ఇంకొకటి... హీరోలను అమితంగా ఆరాధించే మన దేశంలో వారు అటువంటి పనులు చేస్తారని నిరూపించడమూ, ప్రజలను నమ్మించడమూ కష్టమేనన్నారు. దీనిపై ఇలియానా మాట్లాడుతూ "ఒకవేళ పెద్ద పెద్ద స్టార్లపై లైగింక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు వస్తే... పెద్ద పెద్ద హీరోలు, హీరోయిన్లతో సహా ఎక్కువమంది ప్రజలు ముందుకు వస్తే తప్ప మార్పు తీసుకురాలేం. మన దేశంలో నటులను ప్రేక్షకులు ఎంతగానో ఆరాధిస్తారు. అలాంటి నటుల్లో నీచమైన ప్రవృత్తి కూడా ఉందని నిరూపించాలంటే చాలామంది గొంతు విప్పాలి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అలాంటివాడే అని చెప్పాలి. నేను ఇకపై కెవిన్ స్పేసీ (హాలీవుడ్ నటుడు) షో చూడను. ఇంతకు ముందు నేను అతణ్ణి , అతని నటనను ఇష్టపడ్డాను. ఇప్పుడు అతను లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపణలు వచ్చాయి. వ్యక్తిగా అతనంటే నాకు అసహ్యం వేస్తోంది" అన్నారు.



ఎన్టీఆర్

కండలు తిరిగాయోచ్!

గాయాల్లేవ్... గీయాల్లేవ్... ఎన్టీఆర్ హ్యాపీగా జిమ్‌లో వర్కవుట్స్ చేసుకుంటున్నారు. ఇటీవల రాజమౌళి దర్శకత్వంలో నటించే సినిమా కోసం రామ్‌చరణ్‌తో కలిసి ఆయన విదేశాలు వెళ్ళిన సంగతి తెలిసిందే. అక్కడ అమెరికాలో ఆయనకు గాయలు అయ్యాయని ఓ యూట్యూబ్ ఛానల్ రిపోర్ట్ చేసింది. సదరు వార్తలపై ఎన్టీఆర్ టీమ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. చెత్త వార్తలని కొట్టిపారేసింది. "తారక్ హైదరాబాద్ తిరిగొచ్చారు. ఆయనకు ఏం కాలేదు. బాగున్నారు. కండలు తిరిగిన దేహం కోసం జిమ్‌లో వర్కవుట్స్ చేస్తున్నారు" అంటూ ఎన్టీఆర్ ఫొటోని ఒకదానిని విడుదల చేశారు. 'థింగ్స్ ఆర్ గెట్టింగ్ సీరియస్' అని ఎన్టీఆర్ జిమ్ ట్రయినర్ లాయిడ్ స్టీవెన్స్ ఈ ఫొటో(ఇన్‌సెట్‌లో...)ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఫొటో చూసి అభిమానులు చాలా హ్యాపీ. ఎన్టీఆర్ ట్రైసెప్స్ చూసి 'కండలు తిరిగాయోచ్!' అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్టార్ హీరోతో చేస్తా!

\- అనిల్ సుంకర



"నేను దర్శకుణ్ణి కావాలని చిత్రపరిశ్రమకు వచ్చా. కానీ, ముందు నిర్మాతనయ్యా. దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంగా తీసిన 'యాక్షన్ త్రీడీ'కి ఆశించిన రీతిలో డబ్బులు రాలేదు. త్రీడీలో చేయాలనుకోవడంలో ఖర్చు పెరిగింది. హాలీవుడ్ హిట్ 'హ్యాంగోవర్'ను చాలామంది చూడటం కూడా సినిమాపై ప్రభావం చూపింది. అందుకని, ఈసారి సొంత కథతో చేయాలని నిర్ణయించుకుని కథలు రాసుకున్నా. నా దర్శకత్వంలో స్టార్ హీరోతో సినిమా చేస్తా" అన్నారు నిర్మాత అనిల్ సుంకర. నిఖిల్ హీరోగా శరణ్ కొప్పిశెట్టిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, ఆయన నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో రూపొందించిన సినిమా 'కిరాక్ పార్టీ'. రామబ్రహ్మం సుంకర నిర్మాత. శుక్రవారం విడుదలవుతోంది. అనిల్ సుంకర మాట్లాడుతూ "లైఫ్‌లో 'శివ'లాంటి సినిమా చేయాలనే నా కోరిక ఈ సినిమాతో తీరింది. ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థుల జీవితాలను తెరపై ఆవిష్కరించే చిత్రమిది. సాధారణంగా నేను చిత్రాల్లో వినోదం ఎక్కువ ఉంటుంది. కానీ, ఇందులో చివరి ఇరవై నిమిషాలు కన్నీళ్లు పెట్టిస్తుంది. 'హ్యాపీడేస్'లోని మధుర జ్ఞాపకాలు, 'శివ'లోని రాజకీయాలు.. రెండూ 'కిరాక్ పార్టీ'లో ఉంటాయి. బయట వార్తలు వస్తున్నట్టు నేను దర్శకత్వంలో జోక్యం చేసుకోలేదు. ఇక, రాజ్‌తరుణ్ హీరోగా నిర్మించిన 'రాజుగాడు'ని వేసవిలో విడుదల చేస్తాం. అలాగే, 'అల్లరి' నరేశ్ హీరోగా నిర్మించే సినిమా, వెంకటేశ్ హీరోగా సురేష్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మించే సినిమా చిత్రీకరణలు ఈ నెలాఖరులో మొదలవుతాయి" అన్నారు.

శివాని తల్లిగా భాగ్యశ్రీ!



'ప్రేమ పావురాలు' సినిమాను గుర్తుచేసుకోగానే భాగ్యశ్రీ పేరు చటుక్కున స్ఫురిస్తుంది. నిన్నటితరం యువతకు కలలరాణి ఆమె. హిందీలో ఆమె నటించిన తొలి చిత్రం 'మైనే ప్యార్‌కియా'కు అనువాదమే 'ప్రేమ పావురాలు'. ఆ తర్వాత తెలుగులోనూ 'ఓంకారం', 'రాణా' చిత్రాల్లో నటించారు భాగ్యశ్రీ. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఇప్పుడు తెలుగులో ఓ సినిమాకు సంతకం చేశారు. బాలీవుడ్ 'టూ స్టేట్స్'కు రీమేక్‌గా తాజా చిత్రం రూపొందుతోంది. లక్ష్య ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిస్తున్నారు. అడవి శేష్, శివాని జంటగా నటిస్తున్నారు. వెంకట్ రెడ్డి దర్శకుడు. అనూప్ రూబెన్స్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎం.ఎల్.వి.సత్యనారాయణ నిర్మాత. ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఎం.ఎస్.కుమార్ మాట్లాడుతూ "మా చిత్రంలో హీరోయిన్ శివాని తల్లిగా నటించడానికి భాగ్యశ్రీ అంగీకరించారు. ఏప్రిల్ 5 నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతాం. ఏప్రిల్ 9 నుంచి 13 వరకు భాగ్యశ్రీ పాల్గొనే సన్నివేశాలను తెరకెక్కిస్తాం. ఆ తర్వాత కోల్‌కతాలో ఓ షెడ్యూల్, యు.ఎస్‌లో మరో షెడ్యూల్ ఉంటుంది" అని అన్నారు.

థ్రిల్లింగ్ లవ్‌స్టోరీ



తేజ, హరిణీ రెడ్డి

తేజ, హరిణి రెడ్డి జంటగా రాజేష్ కనపర్తి దర్శకత్వంలో 'డ్రీమ్ బాయ్' చిత్రం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. రేణుక నరేంద్ర నిర్మాత. ముహూర్తపు సన్నివేశానికి రాజ్ కందుకూరి క్లాప్ కొట్టగా, ఎం. వి. రావు కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుడు మాట్లాడుతూ "థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సాగే క్యూట్ స్టోరీ ఇది. కొత్త, పాత నటీనటులతో లావిష్‌గా తెరకెక్కించనున్నాం. ఆద్యంతం వినోదాన్ని పంచుతూ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందన్న నమ్మకముంది" అని అన్నారు. నిర్మాత రేణుక నరేంద్ర మాట్లాడుతూ "ప్రేమకథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి తెరకెక్కిస్తున్నాం. కంటిన్యూగా హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ చేస్తాం" అని తెలిపారు. ధనరాజ్, రాకేష్, గౌతమ్ రాజు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నాని, సంగీతం: సుభాష్ ఆనంద్.

పెద్దారెడ్డి ప్రేమకథ!



సతీశ్‌రెడ్డి, మౌర్యానీ

సతీశ్‌రెడ్డి , మౌర్యానీ, ముంతాజ్ హీరోహీరోయిన్లుగా దర్శకుడు వీజే రెడ్డి రూపొందించిన 'నెల్లూరి పెద్దారెడ్డి' చిత్రం ఈ శుక్రవారం విడుదల కానుంది. గ్రామీణ నేపథ్యంలో రూపుదిద్దుకొన్న ప్రేమకథ ఇదనీ, 28 రోజుల్లో చిత్రనిర్మాణం పూర్తయిందనీ నిర్మాతలు చెప్పారు. దర్శకుడు వీజే రెడ్డి మాట్లాడుతూ 'నలుగురికి మంచి చేసే పెద్దారెడ్డి ఓ యువతి కుటుంబానికి ఆశ్రయమిస్తాడు.దాని వల్ల అతనికి ఎదురైన పరిస్థితులేమిటన్నది చిత్రకథాంశం. చింతామణి నాటక రిహార్సల్స్ సన్నివేశాలు చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ' అని తెలిపారు.

16 నుండి తమిళ షూటింగ్‌లు బంద్

- విడుదల కోసం 44 సినిమాల ఎదురుచూపు
- రూ.50కోట్ల మేరకు నష్టం!

థియేటర్లలో సినిమాల ప్రదర్శనకు అవసరమైన సాంకేతికతను అందించే డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు (డీఎస్పీ) నిర్మాతల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తుండడాన్ని వ్యతిరేకిస్తూ కోలీవుడ్ బంద్‌ను తీవ్రతరం చేయాలని నిర్ణయించింది. దక్షిణాదిలోని నాలుగు సినీ పరిశ్రమలు గత మార్చి 1 నుండి సంయుక్తంగా బంద్ చేపట్టినా, తెలుగు పరిశ్రమ కొన్ని రోజుల క్రితం విరమించుకుంది. అయితే ఇప్పుడు బంద్ నిలిపివేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని భావించిన తమిళ నిర్మాతల మండలి కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 16 నుండి చెన్నైలో తమిళంతోపాటు ఇతర భాషా చిత్రాల షూటింగ్ నిలిపివేయాలని, 25వ తేదీ నుండి అవుట్‌డోర్ షూటింగ్, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో సైతం తమిళ చిత్రాలకు సంబంధించిన షూటింగ్‌లు కూడా జరుపకూడదని నిర్ణయించినట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. మరోవైపు 16 నుంచి పోస్టు ప్రొడక్షన్ పనులు కూడా జరుపకూడదని నిర్ణయించడంతోపాటు, గతంలో ప్రకటించిన మేరకు కొత్త చిత్రాలను విడుదల చేయకూడదన్న నిర్ణయంలో మార్పు లేదని స్పష్టం చేసింది. ఇక కొత్త చిత్రాలు ప్రారంభోత్సవాలు, పూజా కార్యక్రమాలు, ఆడియో వేడుకలు, టీజర్ విడుదల, పత్రికల్లో ప్రకటనలు వంటి ప్రచార కార్యక్రమాలు కూడా నిలిపివేస్తున్నట్లు సంఘం ప్రకటించింది. కన్నడ పరిశ్రమ కూడా ఈ నిర్ణయాలను అమలు పరుస్తామని తెలిపింది. ఈ తరహా నిర్ణయాలను గతంలో ఎన్నడూ ఏ సినీ పరిశ్రమ తీసుకోలేదు.

తగ్గించాల్సిందే - నిర్మాతల మండలి

ఈ వ్యవహారంపై సంఘం అధ్యక్షుడు విశాల్ స్పందిస్తూ... ప్రింట్ నుండి డిజిటల్‌కి మారినప్పుడు ఇచ్చిన హామీలకు పక్కనబెట్టి నిర్మాతల నుండి భారీగా వసూలు చేస్తున్నారని, దీనికి ఫుల్‌స్టాప్ పెట్టేంత వరకు బంద్ కొనసాగిస్తామని చెప్పారు. ముఖ్యంగా డీఎస్పీలు తమ డిమాండ్లను అంగీకరించకపోతే ఇతర రాష్ట్రాల నుండి డీఎస్పీలను తీసుకొచ్చేందుకు వెనుకాడబోమని విశాల్ స్పష్టం చేశారు.

మా తప్పేం లేదు - క్యూబ్

డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థల్లో ఒకటైన క్యూబ్ సహ వ్యవస్థాపకుడు సెంథిల్ కుమార్ స్పందిస్తూ... ఈ విషయంలో తమ తప్పేమి లేదని, థియేట్రికల్ రన్ ఆదారంగానే ధరలు నిర్ణయించామని, అప్పటికీ 18 నుండి 23 శాతం రాయితీలు కూడా ఇచ్చామని వివరణ ఇచ్చారు.

రూ.50 కోట్ల నష్టం?

ఇదిలా ఉండగా, గత మార్చి 1 నుండి కొత్త సినిమాలు విడుదల చేయకపోవడంతో చాలా వరకు థియేటర్లలో పాత సినిమాలను, రీరిలీజ్ సినిమాలను ప్రదర్శిస్తున్నారు. దీంతో చాలా వరకు థియేటర్లు ప్రేక్షకుల లేక వెలవెలబోతున్నాయి. దాదాపు 44 కొత్త సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉండగా, బంద్ కారణంగా దిక్కుల తోచని పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. మొత్తానికి ఈ బంద్ కారణంగా తమిళ సినిమాకి దాదాపు రూ.50 కోట్ల వరకు నష్టం వాటిలినట్లు సమాచారం.

\- ఆంధ్రజ్యోతి, చెన్నై

డైలీ సుడోకు - 131

		9		1			6	3
			2					1
	1			8	5			
			6			7	2	
	6						1	
	5	7			8			
			4	6			7	
7					1			
4	8			2		1		

ఎలా పూరించాలి?


ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతి లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 130 సమాధానం

3	9	5	6	1	8	2	4	7
1	4	8	2	9	7	3	6	5
2	6	7	4	5	3	8	1	9
4	5	2	7	6	1	9	8	3
6	7	9	3	8	2	4	5	1
8	1	3	5	4	9	6	7	2
9	3	4	8	7	5	1	2	6
7	2	6	1	3	4	5	9	8
5	8	1	9	2	6	7	3	4


TRIDENT ARTS
NORTHSTAR ENTERTAINMENT PVT. LTD.
ఉగాది శుభాకాంక్షలతో
MARCH 16TH RELEASE
HIGHLY ACCLAIMED AWARD WINNING FILM
LADY SUPERSTAR Nayanthara in
కర్తవ్యం
PRODUCERS
SHARRATH MARAR - R. RAVINDRAN
WRITTEN & DIRECTED BY
GOPI NAINAR
EXECUTIVE PRODUCER M.SRINIVASA RAO
PETER HEIN GHIBRAN RUBEN OMPRAKASH LALGUDI N ILAYARAJA GULABI SRINU
RAJESH M. MURTHY UMA DEVI RAVI RANGANATHAN RAJU RAJA KRISHNAN NAREN-MURTHY S. KALAI SELVAN PRO. SKN
SINDHU GRAFIX PAVANKUMAR



గేమింగ్
ఆసక్తి ఉంటే అవకాశం మీదే!

ప్రపంచంలోనే వృద్ధి చెందుతున్న పరిశ్రమల్లో గేమింగ్ ప్రధానమైనది. శరవేగం ఈ రంగానికి చాలా బాగే నప్పే పదబంధం. స్మార్ట్ ఫోన్లు, మొబైల్ గేమ్‌లు విరివిగా వస్తున్న నేపథ్యంలో ప్రత్యేక పరికరం లేదా వయస్సుకు సంబంధించి ఎలాంటి ఆంక్షలు గేమింగ్ విస్తృతికి ఆటంకం కావడంలేదు. సరికొత్త సామాజిక మాధ్యమంగా గేమింగ్ అలరారుతోంది. ఖాళీ సమయాల్లో ప్రజలను బిజీగా ఉంచడంలో సముచిత పాత్ర పోషిస్తోంది. మేథోసామర్థ్య పెంపు లేదా పరీక్షించుకునేందుకు గేమింగ్ ఉపయోగపడుతోంది. ఒత్తిడి నుంచి ఉపశమనం (స్ట్రెస్‌బస్టర్)గానూ ఉపకరిస్తోంది.

వినోదం, ఉల్లాసం దృష్ట్యా అత్యున్నత స్థాయిలో ప్రభావపూరితంగా రూపుదిద్దుకున్న గేమింగ్ ఉపాధిపరంగా కూడా అనేకానేక అవకాశాలను యువతకు కల్పిస్తోంది. దీన్ని గుర్తించిన కాలేజీలు, యూనివర్సిటీలు గేమింగ్ డెవలపర్, డిజైనర్ కావాలనుకునే యువత కోసం వివిధ పార్ట్ టైమ్, ఫుల్‌టైమ్ కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి.

గేమింగ్ ఇండస్ట్రీలో ఉండే వ్యక్తులు చాలా బాగా ఆడగలరన్న తప్పుడు భావన అత్యధికుల్లో ఉంటుంది. అయితే గేమింగ్‌కు సంబంధించి నిర్దేశిత అర్హతలు లేదా వయస్సు రీత్యా గ్రూపుల అవసరం లేనే లేదు. విపరీతమైన ఆసక్తి ఒక్కటే గేమింగ్ పరిశ్రమలో కొలువు పొందేందుకు అవసరమైన ఏకైక అర్హత. దానికి తోడు కంప్యూటర్ ప్రోగ్రామింగ్, అడ్వాన్స్‌డ్ లాంగ్వేజ్‌లు ప్రత్యేకించి ఆబ్జెక్ట్ ఓరియెంటెడ్ లాంగ్వేజెస్ లేదంటే గేమ్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్‌లో సర్టిఫికెట్లు ఉంటే మంచిది. గేమ్ డిజైన్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్స్ అంటే 2డి, 3డి గేమ్ డిజైన్ సాఫ్ట్ వేర్స్; అప్లికేషన్స్ అంటే లైట్‌వేవ్ 3డి, సినిమా 4డి కూడా అవసరమవుతాయి. గేమింగ్‌లో వైవిధ్యం చాలా ఎక్కువ. తనదైన ముద్ర వేసుకునే అవకాశం ఈ పరిశ్రమలో చేరిన ప్రతి ఒక్కరికి ఉంటుంది. అయితే అది వ్యక్తి ఆలోచన సరళి, చేసే కృషిని అనుసరించి ఉంటుంది.
గేమింగ్ ఇండస్ట్రీలో పలు పాత్రలు పోషించే అవకాశం ఉంటుంది వాటిలో కొన్ని.....

- **ఐటి:** వినియోగదారుల డేటాబేస్, కంపెనీల సర్వర్లను నిర్వహించాల్సిన పని ఐటి ప్రొఫెషనల్స్‌పైనే ఉంటుంది. ఐటి సపోర్ట్ కూడా చాలా అవసరం. గేమింగ్ అని ప్రత్యేకంగా చెప్పుకొన్నప్పటికీ చివరికి అవి సాంకేతిక కంపెనీలే అన్నది గుర్తుంచుకోవాలి.
- **ప్రొడక్ట్ మేనేజర్లు:** టెక్నాలజీ, బిజినెస్ మధ్య వారధులుగా వీరు వ్యవహరిస్తారు. ప్రీమియర్ ఇంజనీరింగ్ కాలేజీలు, బిజినెస్ స్కూళ్ళ నుంచి వచ్చే బృందాలు ఎక్కువగా గేమ్ రూపకల్పనను ఒక ప్రొడక్ట్‌గా భావిస్తాయి. ప్లేయర్‌గా అదే సమయంలో కంపెనీకి ప్రయోజనం కలిగించేలా చూస్తారు. ఈ వ్యక్తులకు విజన్‌కు తోడు ఆయా పనులు నిర్వర్తించే నైపుణ్యం చాలా అవసరం.
- **డెవలపర్స్:** వీరికి పలు లాంగ్వేజెస్ - కంప్యూటర్ కోడ్స్ తెలిసి ఉండాలి. ప్రొడక్ట్ టీమ్ విజన్‌ను ప్రొడక్ట్‌గా మార్చాలి. ప్రొడక్ట్ టీమ్ బ్లూప్రింట్‌ను రూపొందిస్తుంది. అందుకు అనుగుణంగా గేమ్‌ను డెవలపర్ సిద్ధం చేయాలి. గేమింగ్ కంపెనీలకు తోడు అన్ని టెక్నాలజీ సంస్థల్లో మంచి డెవలపర్లకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది.
- **అనలిటిక్స్:** టెక్ కంపెనీలన్నీ ఈ రోజుల్లో అనలిటిక్స్‌పై విపరీతంగా ఆధారపడుతున్నాయి. యూజర్ బిహేవియర్ నుంచి గేమ్ ప్లే, ఒక ప్రొడక్ట్ విజయం, వైఫల్యం అలాగే కొత్త ఫీచర్ల వరకు అన్నింటినీ విశ్లేషించాల్సి ఉంటుంది.
- **సృజనాత్మకత:** గేమ్ లుక్, కనిపించే తీరు విషయంలో వీరు బాధ్యత వహించాల్సి ఉంటుంది. గేమ్‌కు సంబంధించి సృజనాత్మక అంశాలన్నింటినీ వీరే చూడాలి. గేమ్ ఆడే వ్యక్తులు మరింత మందిని ఆకట్టుకునేలా కృషి చేయడం వీరివంతు.
- **గేమ్ డిజైనర్:** గేమ్ ఎలా ఉండాలి, ఎలా ఆడాలి వంటి అంశాలన్నీ పర్యవేక్షించాల్సిది గేమ్ డిజైనరే. గేమ్ నియమ నిబంధనలన్నింటినీ నిర్దేశిస్తారు. పాయింట్లు లేదంటే ఒక గేమ్‌ను ఎంత మంది ఆడవచ్చనేది కూడా వారే తేలుస్తారు.
- **టెస్టర్స్:** గేమ్‌ను రూపొందించి బైటికి పంపారు అంటే చాలు అది లోపరహితమని భావించాలి. బగ్స్ ఫిక్సింగ్, గేమ్‌లో ఇష్యూస్ విషయంలో వీరే సహకరిస్తారు. గేమ్ పనితీరు బాగుంది, అన్నీ సక్రమంగా ఉన్నాయి, వినియోగదారుడిని ఆకట్టుకునేలా ఉన్నాయి అన్నది టెస్టర్స్ నిర్ధారిస్తారు.

“ గేమింగ్ ఇండస్ట్రీలో పనిచేయాలని అనుకునే వారికి పలు ఆప్షన్స్ ఉంటాయి. గేమింగ్ రూపకల్పనలో ఉండే వివిధ అంశాలపై అవగాహనకు ఆ వర్గీకరణ ఉపకరిస్తుంది. ప్రత్యేకించి ఒక డొమైన్‌లో ప్రవేశించి నైపుణ్యం సాధించవచ్చు. పూర్తి స్థాయిలో కొత్తదనం కనబరిచి ఆశించిన స్థానం పొందవచ్చు. టెక్నాలజీ పరిశ్రమలో మాదిరిగానే ఈ రంగంలో వేతనాలు ఉంటాయి. ఇందులో పరిపూర్ణ పరిజ్ఞానం, తగు అనుభవం ఉంటే మిగతా రంగాల్లో మాదిరిగానే మంచి వేతనం పొందే అవకాశం ఉంటుంది. ఈ రంగంలో ఆగిపోవడం, ఎక్కడో ఒక చోట నిలిచి పోవడం అంటూ ఉండదు. ఆసక్తి, కష్టపడే తత్వానికి సృజనాత్మకత తోడైతే గేమింగ్ రంగంలో పొజిషన్, వేతనపరంగా అంబరాన్ని తాకవచ్చు. ”



- హరి ఈమని,
హెడ్ ఆఫ్ టాలెంట్ అక్విజిషన్,
హెడ్ ఇన్ఫోటెక్

గవర్నమెంట్ జాబ్స్

ఎయిమ్స్ జోథ్‌పూర్

ఖాళీలు 755

జోథ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ - డైరెక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ 28, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ 127, నర్సింగ్ ఆఫీసర్ 600
- అర్హత: నాలుగేళ్ల బిఎస్సీ (నర్సింగ్) / బిఎస్సీ (పోస్ట్ సర్టిఫికెట్) / రెండేళ్ల బిఎస్సీ - నర్సింగ్ (పోస్ట్ బేసిక్) / బిఎస్సీ నర్సింగ్ (ఆనర్స్) ఉత్తీర్ణతతోపాటు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. సూపరింటెండెంట్లకు ఆరేళ్లు, నర్సింగ్ ఆఫీసర్లకు మూడు/ రెండేళ్ల అనుభవం ఉండాలి.
- వయసు: సూపరింటెండెంట్లకు 25 నుంచి 40 ఏళ్ల మధ్య సీనియర్ నర్సులకు 31 నుంచి 35 ఏళ్ల మధ్య నర్సులకు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: సూపరింటెండెంట్లను ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. నర్సులకు రాత పరీక్ష ఉంటుంది.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 8
- వెబ్‌సైట్: www.aiimsjodhpur.edu.in

నాబార్డ్

ఖాళీలు 92

నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)- అసిస్టెంట్ మేనేజర్(గ్రేడ్ ఏ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి 50 శాతం మార్కులతో డిగ్రీ (ఎకనామిక్స్ / అగ్రికల్చర్ ఇంజనీరింగ్ / ప్లాంటేషన్ & హార్టికల్చర్ / యానిమల్ హజ్‌బెండ్రీ / ఫిషరీస్ / ఫుడ్ ప్రాసెసింగ్ / సోషల్ వర్క్) / సీఏ / ఎంబిఏ పూర్తిచేసి ఉండాలి.
- వయసు: 21 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 2
- వెబ్‌సైట్: www.nabard.org

బీఈసీఐఎల్

ఖాళీలు 131

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: పేషెంట్ కేర్ మేనేజ్‌మెంట్ 35, పేషెంట్ కేర్ కోఆర్డినేటర్ 96
- అర్హత: మేనేజర్ పోస్టులకు డిగ్రీ (లైఫ్ సైన్సెస్)తోపాటు పీజీ (హాస్పిటల్ / హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. కనీసం ఏడాది అనుభవం ఉండాలి. కో ఆర్డినేటర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఏదేని ఆసుపత్రిలో కనీసం ఏడాది పనిచేసిన అనుభవం ఉండాలి.
- వయసు: మేనేజర్‌కు 40 ఏళ్లు, కో ఆర్డినేటర్‌కు 35 ఏళ్లు మించకూడదు.
- నెలవారీ వేతనం: మేనేజర్లకు రూ.30,000 కో ఆర్డినేటర్లకు రూ.17,916
- దరఖాస్తు ఫీజు: రూ.300 (ఎస్సీ / ఎస్టీ / దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 9
- వెబ్‌సైట్: www.becil.com

ఎన్‌ఎల్‌సీలో ఇండస్ట్రియల్ ట్రైనీలు

ఖాళీలు 50

నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్‌ఎల్‌సీ)- ఇండస్ట్రియల్ ట్రైనీ (ఫైనాన్స్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా లేదా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుంచి ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఉండాలి.
- వయసు: మార్చి 1 నాటికి 28 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
- స్టయిపెండ్: నెలకు రూ.10,000
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 27
- వెబ్‌సైట్: www.nlcindia.com

వైజాగ్ స్టీల్

ఖాళీలు 14

విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్- మేనేజ్‌మెంట్ ట్రైనీల నియామకానికి ప్రకటన విడుదల చేసింది.

- విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 8, మార్కెటింగ్ 6
- అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఎంబీఏ / పీజీ/ పీజీ డిప్లొమా (హెచ్‌ఆర్/ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
- వయసు: ఫిబ్రవరి 1 నాటికి 27 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక: యుజిసి నెట్ (జూలై 2018) స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా
- నెట్‌లో రాయాల్సిన పేపర్ కోడ్స్: హెచ్‌ఆర్ విభాగానికి 55, మేనేజ్‌మెంట్ విభాగానికి 17
- ట్రైనింగ్ & ప్రొబెషన్: రెండేళ్లు
- వేతనం: నెలకు రూ.20,600
- దరఖాస్తు ఫీజు: రూ.500(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: జూన్ 25
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 16
- వెబ్‌సైట్: www.vizagsteel.com

ఐఐటీ పాలక్కడ్

ఖాళీలు 34

పాలక్కడ్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)- కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

- పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, అసిస్టెంట్ రిజిస్ట్రార్ 3, టెక్నికల్ ఆఫీసర్/ కంప్యూటర్ సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1, జూనియర్ సూపరింటెండెంట్ 6, జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్ / సీనియర్ ప్రొఫెషనల్ అసిస్టెంట్ 2, జూనియర్ టెక్నికల్ సూపరింటెండెంట్ 6, జూనియర్ టెక్నీషియన్ 7, జూనియర్ అసిస్టెంట్ 8
- అర్హత: 55 శాతం మార్కులతో పీజీ/ ఎంబిఏ/ ఎంసీఏ/ బీఈ/ బీటెక్/ డిగ్రీ/ ఎంఈ/ ఎంటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. ఆయా పోస్టులకు నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, సెలెక్షన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 11
- వెబ్‌సైట్: https://iitpkd.ac.in

ఏఎస్‌ఆర్‌బీలో డైరెక్టర్లు

ఖాళీలు 19

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఏఎస్‌ఆర్‌బీ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్
- వయసు: ఏప్రిల్ 4 నాటికి 60 ఏళ్లు మించకూడదు
- అర్హత: డాక్టోరల్ డిగ్రీ (డెయిరీ / వెటరినరీ / యానిమల్ సైన్సెస్ / డెయిరీ టెక్నాలజీ / డెయిరీ ఇంజనీరింగ్ / ప్లాంట్ పాథాలజీ) పూర్తిచేసి ఉండాలి.
- కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 19
- వెబ్‌సైట్: www.asrb.org.in

ప్రైవేట్ జాబ్స్

ఒరాకిల్

- ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ టెస్ట్ ఇంజనీర్
- అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ
- అనుభవం: రెండు సంవత్సరాలు
- వెబ్‌సైట్: https://oracle.taleo.net/careersection/2/jobdetail.ftl?job=170017PF&tz=GMT-06:00&src=DJ

యాంగ్లరిటెక్

- ఉద్యోగం: డాట్ నెట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: 1 - 2 సంవత్సరాలు
- వెబ్‌సైట్: angleritech.com/careers/asp-net-software-engineers-1-to-2years/

ఏబిబి

- ఉద్యోగం: టెక్నికల్ రైటర్
- అర్హత: బ్యాచిలర్స్ డిగ్రీ
- అనుభవం: 3 సంవత్సరాలు
- వెబ్‌సైట్: https://jobs.abb.com/jobsearch/index.html?source_info=DJ#/posting/IN60615190_E3

సిలికాన్ వెబ్ టెక్నాలజీ

- ఉద్యోగం: సేల్స్ అండ్ మార్కెటింగ్
- అర్హత: ఏదైనా డిగ్రీ
- అనుభవం: 1 - 3 సంవత్సరాలు
- వెబ్‌సైట్: https://www.siliconwebtech.com/jobs-vacancy/sales-marketing/

దిక్సూచి

‘వేదాలకు తరలండి’ నినాదం ఇచ్చింది?

పోటీ పరీక్షల ప్రత్యేకం
హిస్టరీ

భారతదేశంలో పందొమ్మిదో శతాబ్దంలో మూఢ విశ్వాసాలు, దురాచారాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు సాంఘిక, సాంస్కృతిక పునరుజ్జీవ ఉద్యమాలను నడిపించిన వారిలో హెన్రీ వివియన్ డి రాజియో, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, స్వామి దయానంద సరస్వతి ముఖ్యులు. వారి గురించి తెలుసుకుందాం..

హెన్రీ వివియన్ డి రాజియో (1809 - 31)

ఈయన భారతదేశ మొదటి జాతీయ కవి. ఇతడు ఈస్ట్ ఇండియా, బెంగాల్ స్పెక్టేర్, హెస్పరెస్ అనే పత్రికలను స్థాపించారు. రాజియో బెంగాల్ సంస్కృతిని వ్యాప్తి చేసేందుకు యువ బెంగాల్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని సురేంద్రనాథ్ బెనర్జీ ప్రశంసించారు. రాజియో 1826లో హిందూ కాలేజీ ఆంగ్ల చరిత్ర అధ్యాపకునిగా నియమితులయ్యారు. 1831లో ఇతన్ని హిందూ కాలేజీ నుంచి తొలగించారు. అదే ఏడాది కలరా వ్యాధితో రాజియో మరణించారు.

ఈశ్వర చంద్ర విద్యాసాగర్ (1820 - 1891)

ఇతడు 1820లో కలకత్తాలోని వీరాసింగి గ్రామంలో జన్మించారు. నదులన్నీ సముద్రంలో విలీనమైనట్లు మతాలన్నీ భగవంతునిలోకి చేరుకుంటాయని ఈశ్వరచంద్ర ప్రవచించారు. కలకత్తా సంస్కృత కళాశాలకు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు. 35 పాఠశాలలకు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. మహిళలను, వెనకబడిన తరగతుల వారిని పాఠశాలల్లో బోధనా సిబ్బందిగా నియమించారు.

- ★ ఈయనకు పండిట్, విద్యాసాగర్, ఛాంపియన్ ఆఫ్ విమెన్ రిఫార్మర్ ఇన్ ఇండియా అనే బిరుదులు ఉన్నాయి. సోమ్ ప్రకాశ్ (బెంగాలీ) అనే పత్రికను నిర్వహించారు. బెంగాలీలో బహు వివాహ్ అనే ప్రాథమిక వాచకాన్ని రచించారు. ఇది ఇప్పటికీ అక్కడి పాఠశాలల్లో బోధనాంశంగా ఉంది. వితంతు వివేకం అనే గ్రంథాన్ని కూడా రచించారు. ఫిలిప్ డ్రింక్ వాటర్ సహకారంతో కలకత్తాలో బాలికల విద్య కోసం చితూన్ పాఠశాలలను స్థాపించారు.
- ★ ఇతని పోరాట ఫలితంగానే గవర్నర్ జనరల్ డల్హౌసి 1856లో వితంతు పునర్వివాహ చట్టాన్ని (153)ని ప్రవేశపెట్టాడు. 1856 డిసెంబరు 7న కలకత్తాలో మొదటి అధికారిక వితంతు పునర్వివాహాన్ని (శ్రీచంద్ విద్యారత్న, కాలిమతాదేవిలకు) జరిపించారు.



స్వామి దయానంద సరస్వతి (1824 - 83)

ఈయన 1824లో గుజరాత్‌లోని మెర్వి జిల్లా టంకారా గ్రామంలో జన్మించారు. అసలు పేరు మూల శంకర్. ఈయన మధురలోని విరజానందుడు అనే అంధ సన్యాసి దగ్గర శిష్యరికం చేశారు. విరజానందుని కోరిక మేరకు మూల శంకర్ తన పేరును దయానంద సరస్వతిగా మార్చుకొన్నారు. ఈయనకు స్వామి అనే బిరుదు ఉంది. ఇతడు బొంబాయి (1875)లో ఆర్య సమాజాన్ని స్థాపించారు. తరవాతి కాలంలో ఆర్య సమాజ కేంద్రాన్ని లాహోర్‌కు తరలించారు. 1882లో గోరక్షా సంఘాన్ని స్థాపించారు. వేదాలపై హిందీలో సత్యార్థ ప్రకాశిక అనే భాష్యాన్ని రాశారు. వేద భూమిక, వేద రహస్యం, వేద భాష్య, సంధ్యోపాసనం అనే గ్రంథాలను రచించారు.


- ★ మతం మారిన వారిని తిరిగి హిందూ మతంలోకి తీసుకొచ్చేందుకు శుద్ధి ఉద్యమాన్ని ప్రారంభించారు. ఇది దయానంద సరస్వతి చేసిన అత్యంత వివాదాస్పదమైన సంస్కరణ. దీన్ని సామాజిక, రాజకీయ ఐక్యతకు చిహ్నంగా ఆర్య సమాజ సభ్యులు భావించారు. విశ్వ విజ్ఞానానికి వేదాలే మూలమని వేదాల గొప్పతనాన్ని తెలిపారు.
- ★ ‘వేదాలకు తరలండి’ అనే నినాదాన్ని ఇచ్చారు. వేదాల ప్రామాణికతను అంగీకరిస్తూ విగ్రహారాధన, బాల్య వివాహాలను ఖండించారు. పాశ్చాత్య విద్యా వ్యాప్తిని సమర్థించాడు. మోక్ష మార్గానికి పది సూత్రాలను ప్రతిపాదించారు. పరోపకారి సభను స్థాపించారు. పరిపాలనకు సంబంధించి స్వరాజ్య పదాన్ని మొదటగా ఉపయోగించారు. హిందీని జాతీయ భాషగా ప్రకటించాలని కోరారు. ఆంగ్లేయుల పాలన కంటే స్వపరిపాలన ఉత్తమమని పేర్కొన్నారు. ఈయన 1883లో అజ్మీర్‌లో మరణించారు. తరవాత విద్యాభివృద్ధి కోసం దయానంద ఆంగ్లో వేదిక్ పాఠశాల (1886) ప్రారంభమైంది. లాహోర్‌లోని ఈ పాఠశాలకు లాలా హన్స్‌రాజ్ మొదటి ప్రిన్సిపాల్. ఆర్య సమాజం 1893లో గురుకుల, కళాశాల వర్గంగా చీలిపోయింది.
- ★ **గురుకుల వర్గం:** దీన్ని హరిద్వారలో గురుదత్త స్థాపించారు. లాలా మున్షిరాయ్ ఈ వర్గ అభివృద్ధికి కృషి చేశారు. ఇతన్నే స్వామి శ్రద్ధానంద అంటారు. ప్రాచీన భారతీయ సంస్కృతిని సనాతన పద్ధతులతో రక్షించడానికి గురుకుల వర్గం కృషి చేసింది.
- ★ **కళాశాల వర్గం:** దీన్ని లాహోర్‌లో లాలా హన్స్‌రాజ్ స్థాపించారు. లాలా లజపతిరాయ్ కూడా ఈ వర్గానికి చెందిన వ్యక్తే. భారతదేశాన్ని పాశ్చాత్య విధానాల ద్వారా అభివృద్ధి చేయడానికి ఈ వర్గం కృషి చేసింది. 1890లో డీఏవీ ఆధ్వర్యంలో జలంధర్‌లో ఆర్య కన్యా పాఠశాలలను స్థాపించారు. 1896లో కన్యా మహా విద్యాలయాన్ని, మహిళ విద్యను ప్రోత్సహించేందుకు పంచల్ పండిట్ అనే హిందీ మాస పత్రికను ప్రారంభించారు.




బి.వి. నారాయణరెడ్డి



కూలిన ఐస్ బ్రిడ్జ్



అర్జెంటీనాలో ఓ హిమనీనదంలో భాగమైన ఐస్ బ్రిడ్జ్ కుప్పకూలింది. పటగోనియా ప్రాంతంలోని లాస్ గ్లేసియర్స్ నేషనల్ పార్క్‌లో సహజసిద్ధమైన వంపు వంతెనగా మారింది. పెరిటో మరేనో అని పిలిచే ఈ ఐస్ బ్రిడ్జ్‌ను చూడటానికి వేలాదిమంది పర్యాటకులు వస్తూ ఉంటారు. ప్రపంచ వారసత్వ సంపదగా కూడా పటగోనియా హిమనీనదాన్ని 'యునెస్కో' గుర్తించింది. అయితే ఆదివారం అర్ధరాత్రి తుఫాను తీవ్రతకు మంచు వంతెన ధ్వంసమైంది. దీంతో సోమవారం నుంచి పార్కును మూసివేశారు. గత పదహారేళ్లలో మంచు వంతెన కూలడం ఇదే మొదటిసారి! తొలుత మంచు ముక్కలు నీటిలో పడ్డాయి. కొంత సేపటికి 250 మీటర్ల వెడల్పు, 70 మీటర్లు ఎత్తైన ఐస్ బ్రిడ్జ్ మొత్తం సరస్సులో కుప్పకూలింది. దీంతో లాస్ గ్లేసియర్స్‌కు వచ్చిన పర్యాటకులు నిరాశకు గురయ్యారు.



గ్రహశకలం వద్దకు నాసా అంతరిక్ష నౌక

20 లక్షల కిలోమీటర్ల ప్రయాణం

ఖనిజ సంపదను దోచుకోవడానికే!




బెన్నూ ఖనిజాలపై

నాసా కన్ను

గ్రహశకలాలు.. విలువైన ఖనిజ సంపదకు అవి నెలవు. అందుకే భూమిని ఢీకొట్టడానికి దూసుకొస్తున్న ఓ గ్రహశకలాన్ని దోచేయడానికి నాసా సిద్ధమైంది. మన సౌర వ్యవస్థలోనే 'బెన్నూ' అనే గ్రహశకలం.. ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి భూమివైపు దూసుకొస్తోంది. ఐఫిల్ టవర్(324 మీటర్లు) కన్నా 186 మీటర్ల ఎత్తు ఎక్కువగా ఉండే ఆ గ్రహశకలం భూమిని ఢీకొడితే ప్రమాదమే. అందుకే దాని సంగతేంటో చూద్దామని నాసా 'ఒసిరిస్-ఎక్స్' అంతరిక్ష నౌకను దానిపైకి పంపేందుకు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే 130 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించి ఏడాది కాలంగా సూర్యుడి చుట్టూ తిరుగుతున్న ఈ నౌక బెన్నూ కోసం మరో 20లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించనుంది. వచ్చే ఆగస్టులో బెన్నూ తొలి చిత్రాన్ని బంధించి, డిసెంబరులో తన ప్రయాణాన్ని మొదలుపెట్టనుంది. ఏడాదిపాటు దాని చుట్టూ పరిభ్రమించి డేటాను నాసాకు పంపుతుంది. 2020 జూలైలో బెన్నూ ఉపరితలంపై చేరి ఐదు సెకన్ల కాలంలోనే మూడు రకాల నమూనాలను సేకరిస్తుంది. బెన్నూ ఆకారం, అక్కడి వాతావరణం, రసాయనిక స్థితిని విశ్లేషిస్తుంది. 2021 మార్చిలో తిరుగు ప్రయాణమై 2023 సెప్టెంబరు నాటికి భూమికి దగ్గరగా వస్తుంది. పారాచూట్ సాయంతో నమూనాలను భూమిపైకి విసిరేస్తుంది. ఆ నమూనాలను పరిశోధించి ఖనిజ విలువను శాస్త్రవేత్తలు లెక్క కడతారు.

ఈ గ్రహశకలంపై నాసా దృష్టి ఎందుకంటే..

బెన్నూపై 10శాతం ఇనుము, నికెల్ ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. గ్రహశకలాలపై ఖనిజ సంపదను లెక్కగట్టే ప్లానెటరీ రిసోర్సెస్ ప్రకారం.. వాటి విలువ.. 15 క్వింటిలియన్ డాలర్లు(కొన్ని లక్షల కోట్ల కోట్లు). ఆ లెక్కన ప్రపంచ స్థూల దేశీయోత్పత్తి కంటే 1,92,283 రెట్లు ఎక్కువ. ఆ ఖనిజ సంపదను చేజిక్కించుకునేందుకే నాసా అంత కష్టపడి బెన్నూపైకి అంతరిక్ష నౌకను పంపుతోంది.





ట్రంప్ సొమ్ము వెనక్కిచ్చేస్తా

నాడేం జరిగిందో చెప్పేస్తా...శృంగార తార స్టార్మీ డేనియల్స్ ప్రకటన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రాసలీల బాగోతం మరో కీలకమలుపు తిరిగింది. 2006లో ట్రంప్‌తో సంబంధం పెట్టుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శృంగార తార స్టెఫానీ క్లిఫోర్డ్ అలియాస్ స్టార్మీ డేనియల్స్ మంగళవారం ఓ బాంబు పేల్చింది ట్రంప్‌తో బంధాన్ని బయటపెట్టకుండా ఉండేందుకు తనకు చెల్లించిన రూ 87 లక్షల మొత్తం (1,30,000 డాలర్లు) తిరిగి ఆయనకే ఇచ్చేస్తానని ప్రకటించింది.

ఆ లైంగిక సంబంధం వివరాలను ఎన్నటికీ బయటపెట్టకుండా ఉండేందుకు ఒప్పందం కుదుర్చుకుని ఈ మొత్తాన్ని ట్రంప్ తరఫున ఆయన న్యాయవాది కోహెన్ 2016 అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో చెల్లించారు. అయితే మీడియా కథనాలతో ఇది రచ్చ రచ్చ అయిపోయింది. దీంతో స్టార్మీ ఆ డబ్బు వెనక్కి ఇచ్చేసి- పన్నెండేళ్ల కిందట ఏం జరిగిందో బయటపెట్టాలని నిర్ణయించుకుంది. దీని వల్ల ట్రంప్ మరింతగా ఇరుక్కోనున్నారు. ఇప్పటికే అనేకమంది మహిళలతో సంబంధాలున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రంప్‌కు- ఈ కేసు వల్ల రాజకీయంగా కూడా చిక్కులు తప్పకపోవచ్చని అంటున్నారు. స్టార్మీ డేనియల్స్ తో తనకు అసలు సంబంధమే లేదని, అసలామె ఎవరో తెలీదని ట్రంప్ మొదట్లో బుకాయించారు. స్టార్మీ నోరు మెదపకుండా ఉండేందుకే ఆ డబ్బు చెల్లించారని, అది కూడా కోహెన్ తాలూకు న్యాయ సలహా సంస్థ నుంచి చెల్లింపు జరిగిందని అంటూ మీడియాలో నాటి ఒప్పందం ప్రతులు వచ్చేసరికి నిర్ఘాంతపోవడం ట్రంప్ వంతయింది. ఈ 'హష్' సొమ్ము కారణంగా స్టార్మీ చట్టపరంగా నోరు మెదపలేని స్థితి ఏర్పడింది. దీనిపై మీడియా కథనాలు ఆగకపోవడంతో ఆమె మైఖేల్ అవెనాటి అనే లాయర్‌ను సంప్రదించింది. ఆ సొమ్ము వెనక్కి ఇచ్చేస్తే 2006లో ట్రంప్ నెరిపిన బాగోతం మొత్తాన్ని బయటపెట్టవచ్చని అంతా భావించడంతో "ఈ డబ్బు ఇచ్చేసి అప్పట్లో ట్రంప్ పంపిన సందేశాలు, దిగిన ఫొటోలు, టెక్ట్స్ మెసేజ్‌లు, ఇచ్చిన హామీలు.. అన్నీ బయటపెడతానని, తద్వారా అమెరికన్ ప్రజలకు నిజానిజాలేంటో, ఎవరు తప్పు చేశారో, నిజంగా తనకూ, ట్రంప్‌కూ మధ్య అఫైర్ ఉందో లేదో తెలుస్తుందని" స్టార్మీ డేనియల్స్ ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. ఈ శుక్రవారం లోగా ట్రంప్ తరఫు న్యాయవాది చెప్పిన అకౌంట్లోకి డబ్బు బదలాయిస్తామని లాయర్ అవెనాటి తెలిపారు. అయితే దీనిపై అటు కోహెన్‌గానీ, వైట్ హౌస్‌గానీ ఇంతవరకూ స్పందించలేదు. మూడో భార్యను పెళ్లి చేసుకున్న ఏడాది తర్వాత ఓ రిసార్ట్‌లో ట్రంప్. స్టార్మీ డేనియల్స్ వెంటపడినట్లు ఆరోపణ. ఆరునెలల పాటు ఆ రాసలీలలు సాగాయి. 2016లో ట్రంప్ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయినపుడు అప్పటి ఆ బంధం బయటపడకుండా ఉండేందుకు ఆమెకు భారీగా చెల్లించారు. అయితే ఒప్పంద పత్రంపై ట్రంప్ సంతకం చేయలేదు. న్యాయ



ఫోన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయండిలా..

మొబైల్ నంబర్‌కు ఆధార్‌ను అనుసంధానం చేయడానికి ఎక్కడికీ వెళ్లనవసరం లేదు. వినియోగదారులు తమ ఫోన్ నుంచే ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చు. ఈ సమయంలో ఆధార్ కార్డు దగ్గర పెట్టుకోవాలి. ఇక మీరు చేయాల్సింది ఏమిటంటే...

- మొబైల్ నుంచి టోల్ ఫ్రీ నంబర్ 14546కు ఫోన్ చేయాలి.
- భాషను ఎంచుకున్న తర్వాత ఆధార్ అనుసంధానానికి సమ్మతి తెలియజేసేందుకు 1 నొక్కాలి.
- ఆ తర్వాత ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. దాన్ని ధ్రువీకరించేందుకు 1 నొక్కాలి. ఆ తర్వాత మన ఫోన్ నంబర్‌కు ఒక ఓటీపీ (వన్‌టైమ్ పాస్‌వర్డ్) వస్తుంది.
- ఆ తర్వాత మన ఫోన్ నంబర్‌ను నమోదు చేయాలి.
- ఆధార్ కార్డు డేటా ఆధారంగా మనకు సంబంధించిన వివరాలను మొబైల్ నెట్‌వర్క్ ఆపరేటర్ తీసుకునేందుకు మన సమ్మతి కోరుతుంది. దాన్ని ధ్రువీకరించాలి.
- ఆ తర్వాత మనకు వచ్చిన ఓటీపీని నమోదు చేయాలి. పూర్తయిన తర్వాత 1 నొక్కి పునఃధ్రువీకరించాలి.
- కార్పొరేట్ ప్లాన్‌లో ఉన్న వినియోగదారులు, జియో సిమ్ వాడుతున్న వారు పునఃధ్రువీకరణ చేయనవసరం లేదు.
- ఒకవేళ మరొక సిమ్ వాడుతున్న వారు 2 నొక్కి, ఇదే పద్ధతిలో ప్రక్రియను పూర్తి చేయవచ్చు.



సూర్యుడికి మీ పేరు చెబుతారా?

» **నాసా అందిస్తోంది సువర్ణ అవకాశం**



మన సౌర వ్యవస్థ రారాజు.. సూర్యుడికి మీ పేరు చెప్పాలనుకుంటున్నారా? అదెలా సాధ్యమని ఆశ్చర్యపోతున్నారా? అందుకే 'మీ పేరు సూర్యుడికి అందజేస్తాం.. వివరాలు పంపించండి' అని నాసా సువర్ణ అవకాశం అందిస్తోంది. 'పార్కర్ సోలార్ ప్రోబ్' పేరుతో భానుడి వాతావరణం తెలుసుకునేందుకు జూలైలో నాసా ప్రయోగం చేయబోతోంది. అంతరిక్ష నౌక దాదాపు 63 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యుడి కాంతి వలయం వద్దకు చేరుకుంటుంది. అక్కడి నుంచి సౌర మంట, నక్షత్రానికి సంబంధించి కీలక సమాచారాన్ని భూమికి చేరవేస్తుంది. అందువల్ల పనిలో పనిగా ఓ మైక్రోచిప్‌లో భూవాసుల పేర్లు పంపాలని నిర్ణయించింది. దీనిలో భాగంగానే వచ్చే నెల 27లోగా పార్కర్ సోలార్ ప్రోబ్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచిస్తోంది.

స్మార్ట్ ఫోన్‌తోనే బీపీ పరీక్ష

కొత్త యాప్ అభివృద్ధి చేసిన పరిశోధకులు

భారత సంతతి సైంటిస్ట్ నేతృత్వంలో రిసెర్చ్



సంప్రదాయ బీపీ పరికరాలకు కాలం చెల్లుతోంది. ఎలక్ట్రానిక్ మెషీన్లు కూడా పాతవైపోతున్నాయి. కొత్తగా బీపీ యాప్ టెక్నాలజీని వచ్చేసింది. మీ స్మార్ట్‌ఫోన్‌తోనే బీపీ పరీక్ష చేసుకోవడానికి వీలుగా అప్లికేషన్, హార్డ్‌వేర్‌ను భారతీయ సంతతి సైంటిస్ట్ నేతృత్వంలోని బృందం అభివృద్ధి చేసింది. ప్రస్తుత బీపీ పరికరాలన్నింటి కంటే ఇది అత్యంత కచ్చితంగా రక్తపోటును లెక్కగడుతుందని మిషిగన్ స్టేట్ వర్సిటీ, వర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ పరిశోధకుల బృందం చెబుతోంది. 'మేం విభిన్నమైన నాడిని లక్ష్యంగా చేసుకున్నాం. వేలికొన ద్వారా కచ్చితమైన బీపీ విలువ తెలుసుకోవచ్చు' అని పరిశోధనకు నేతృత్వం వహించిన ఆనంద్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

యాప్‌తో బీపీ ఎలా తెలుసుకోవచ్చు?

ఈ ప్రక్రియలో రెండు సెన్సార్లు ఉంటాయి. మొదటిది యాప్‌లోని ఆప్టికల్ సెన్సార్. రెండోది స్మార్ట్ ఫోన్ వెనుక అమర్చే ఒక సెంటీ మీటరు మందంతో ఉండే సెన్సార్ యూనిట్! బీపీ చెక్ చేసుకోవాలనుకుంటే మొదట యాప్‌ను ఆన్ చేసి..ఫోనును గుండెకు సమాంతరంగా ఉంచి..వేలి కొనను సెన్సార్ యూనిట్‌పై ఉంచాలి. కాసేపటికి యాప్‌కు డేటా అందుతుంది. దానిని బీపీ రీడింగ్‌గా మార్చి.. స్మార్ట్ ఫోన్ స్క్రీన్‌మీద చూపిస్తుంది. సెన్సార్ యూనిట్‌పై నిర్ణీత సమయంలో వేలి కొన కల్గించే ఒత్తిడి.. కచ్చితత్వానికి దోహదం చేస్తుందంటున్నారు పరిశోధకులు! ఒక్కోసారి హైబీపీ గుండెపోటుకు దారితీయవచ్చు. అందుకే రక్తపోటుతో బాధపడేవారు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. తమ బీపీ యాప్ ద్వారా ప్రతిరోజూ సులభంగా బీపీ చెక్ చేసుకోవడానికి, కచ్చితమైన ఫలితం పొందడానికి అవకాశం ఉంటుందంటున్నారు పరిశోధకులు!

యూకేలో 'హింగ్లిష్' క్లాసులు

పోర్ట్స్‌మౌత్ కాలేజ్‌లో కోర్సు ప్రారంభం.. హిందీ+ఇంగ్లిష్‌ల కలబోతే 'హింగ్లిష్'

మీకు తెలిసిన హిందీ సినిమా పేర్లు చెప్పండి..! 'ఏక్ థా టైగర్', 'లవ్ ఆజ్ కల్', 'షాదీ కే సైడ్ ఎఫెక్ట్స్', 'జబ్ వి మెట్' ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో! ఈ టైటిల్స్ అన్నీ హిందీ, ఇంగ్లీష్‌ల కలగలుపే! ఆమాటకొస్తే చాలామంది మాట్లాడేది హిందీ, ఇంగ్లీష్‌లు కలబోసిన 'హింగ్లిష్'! ఇప్పుడు వస్తున్న చాలా బాలీవుడ్ సినిమాలు 'హింగ్లిష్' మయమే! ఆ మాటకొస్తే 17వ శతాబ్దం నుంచి ఈ హైబ్రిడ్ భాష భారత్‌లో కొనసాగుతోంది. అందుకే హింగ్లిష్‌ను నేర్చుకోవడం బ్రిటన్‌లో ఇప్పుడు ట్రెండ్‌గా మారింది. యూకేలో స్థిరపడిన ప్రవాస భారతీయుల పిల్లలతోబాటు..భారత్‌లో వ్యాపారాలు చేయాలనుకునే బ్రిటీష్ యువత ఈ భాషను నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతోంది. వారి కోసం యూకేలో మొట్టమొదటిసారిగా పోర్ట్స్‌మౌత్ కాలేజ్‌లో 'హింగ్లిష్' కోర్సును ప్రారంభించారు. 'బాలీవుడ్ సినిమాల్లో టైటిల్స్ నుంచి స్క్రిప్ట్ వరకూ ప్రతీదీ హింగ్లిషే' అని పోర్ట్స్‌మౌత్ కాలేజ్ టీచర్ విరాజ్ షా వ్యాఖ్యానించారు. 'భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ భాషను పరిచయం చేశాం. సామాజికంగా ఎదురయ్యే సవాళ్లకు ఎదుర్కోవడానికి యువతను సమాయత్తం చేస్తున్నాం' అని శాఖాధిపతి జేమ్స్ వాటర్స్ పేర్కొన్నారు. మన దేశంలో ఇంగ్లిష్ వ్యామోహం అంతా ఇంతా కాదు! 200 ఏళ్ల పాటు సాగిన బ్రిటీష్ వలస పాలన అంతరించినా..వాళ్లు పరిచయం చేసిన ఇంగ్లిష్‌పై మోజు కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు బ్రిటన్‌లో హిందీ-ఇంగ్లిష్ కలగలసిన 'హింగ్లిష్' పాఠాలు చెప్పడం సరికొత్త సంచలనం!! భవిష్యత్తుల్లో వ్యాపార, ఉద్యోగ అవసరాలను తీర్చే భాషగా హింగ్లిష్‌ను భావించడమే ఇందుకు కారణం!!

–సెంట్రల్ డెస్క్





ఆఖర్లో అమ్మకాల ఒత్తిడి



స్టాక్ మార్కెట్‌లో సోమవారం కనిపించిన రిలీఫ్ ర్యాలీకి మంగళవారం బ్రేక్ పడింది. రోజంతా ఆటుపోట్లతో సాగిన సెన్సెక్స్ చివరికి 61.16 పాయింట్ల నష్టంతో 33856.78 దగ్గర ముగిసింది. నిఫ్టీ మాత్రం 5.45 పాయింట్ల స్వల్ప లాభంతో 10426.85 దగ్గర క్లోజైంది. కొన్ని బ్యాంకింగ్, ఎఫ్ఎంసిజి షేర్లలో లాభాల స్వీకరణ, టిసిఎస్ షేర్లలో అమ్మకాలు సెన్సెక్స్‌ను కుంగదీశాయి. ఐటి, టెక్నాలజీ, ఎఫ్ఎంసిజి కంపెనీల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ, పిఎస్‌యు, కన్స్యూమర్ డ్యూరబుల్స్, హెల్త్‌కేర్, మెటల్, బ్యాంకెక్స్, ఇన్‌ఫ్రా, పవర్, ఆటో, క్యాపిటల్ గూడ్స్ కంపెనీల షేర్లు మాత్ర మే స్వల్ప లాభాలతో ముగిశాయి. సోమ వారం వెలువడిన రిటైల్ ద్రవ్యోల్బణం, ఐఐపి గణాంకాలు మార్కెట్లో సెంటిమెంట్‌ను పెంచాయి. అయితే ఐటి, కొన్ని బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడం సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. ఆసియా మార్కెట్లు కూడా లాభాల బాట పట్టకపోవటం కూడా దేశీ మార్కెట్లలో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

టిసిఎస్ షేర్లు ఢమాల్

టిసిఎస్ ఈక్విటీలో తనకున్న వాటా నుంచి టాటా సన్స్ దాదాపు రూ.9,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించింది. దీంతో టిసిఎస్ షేర్లు మంగళవారం భారీగా నష్టపోయాయి. ఈ అమ్మకాల హోరుతో బిఎస్ఇలో టిసిఎస్ షేర్లు 5.22 శాతం నష్టంతో రూ.2,892.45 దగ్గర ముగిసింది. దీంతో మంగళవారం ఒక్క రోజే టిసిఎస్ వాటాదారులు రూ.30,513 కోట్లు నష్టపోయారు. బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో మొత్తం 421.98 లక్షల టిసిఎస్ షేర్లు ట్రేడయ్యాయి.

భారీ లాభాల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు

బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ) షేర్లు మంగళవారం చురుగ్గా ట్రేడయ్యాయి. స్టాండ్ బై లెటర్స్ ఆఫ్ క్రెడిట్ ద్వారా బ్యాంక్ ఇప్పటికే రూ.7,000 కోట్లు వసూలు చేసుకుందన్న వార్తలతో ఈ స్టాక్ భారీ లాభాలతో ట్రేడైంది. బిఎస్ఇలో ఒక దశలో 14.98 శాతం లాభంతో రూ.109.35ను తాకింది. చివరకు 7.47 శాతం లాభంతో రూ.102.20 దగ్గర క్లోజైంది.

16న హెచ్ఎఎల్ ఐపిఒ ప్రారంభం

ప్రభుత్వ రంగంలోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) పబ్లిక్ ఇష్యూ శుక్రవారం ప్రారంభమవుతోంది. మొత్తం రూ.4,230 కోట్ల సమీకరణ కోసం ఈక్విటీలో 20.20 శాతం షేర్లను కంపెనీ ఈ ఇష్యూ ద్వారా విక్రయిస్తోంది. ఒక్కో షేరు ధరను రూ.1,215-1,240గా నిర్ణయించారు. పెట్టుబడుల విక్రయం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం రూ.75,000 కోట్లు సమీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా హెచ్ఎఎల్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ నెల 20న హెచ్ఎఎల్ ఇష్యూ ముగుస్తుంది.

ఐపిఒకు రెడీ అవుతున్న హెచ్‌డిఎఫ్‌సి ఎఎంసి

హెచ్‌డిఎఫ్‌సి గ్రూప్ నుంచి మరో కంపెనీ పబ్లిక్ ఇష్యూకి సిద్ధమైంది. హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఎఎంసి) ఈక్విటీలో తన వాటా నుంచి నాలుగు శాతం షేర్లను పబ్లిక్ ఇష్యూ ద్వారా విక్రయించాలని హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ నిర్ణయించింది. కంపెనీ బోర్డు ఏర్పాటు చేసిన కమిటీ ఆఫ్ డైరెక్టర్స్ కూడా ఇందుకు ఆమోదం తెలిపినట్టు రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. ఈ ఐపిఒ ద్వారా ఒక్కోటి రూ.5 ముఖ విలువ ఉండే దాదాపు 85.92 లక్షల ఈక్విటీ షేర్లకు విక్రయించనున్నట్టు పేర్కొంది.

పెనాల్టీ చార్జీలు 75 శాతం తగ్గింపు

ఎస్‌బిఐ కనీస నిల్వ నిబంధనల్లో ఊరట .. ఏప్రిల్ 1 నుంచి అమలులోకి



25 కోట్ల మంది ఖాతాదారులకు లబ్ధి

ముంబై: ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఖాతాదారులకు పెనాల్టీ చార్జీల నుంచి భారీ ఊరట కల్పించింది. బ్యాంక్ ఖాతాలో కనీస నగదు నిల్వ ఉంచనందుకు గాను విధించే పెనాల్టీ చార్జీలను ఏప్రిల్ 1 నుంచి 75 శాతం తగ్గిస్తున్నట్లు ఎస్‌బిఐ ప్రకటించింది. జరిమానా రుసుము పేరిట భారీగా లాభాలు దండుకుంటున్నారని కస్టమర్లు గగ్గోలు పెట్టిన నేపథ్యంలో బ్యాంక్ వెనక్కి తగ్గింది. అయితే, కనీస నగదు నిల్వ పరిమితిని మాత్రం యథాతథంగా కొనసాగించింది. మెట్రో నగరాల్లోని శాఖలకు చెందిన కస్టమర్లకు నెలవారీ కనీస నిల్వ పరిమితిని రూ.3,000గా నిర్ణయించింది. సెమీ అర్బన్ బ్రాంచ్‌ల కస్టమర్లకు రూ.2వేలు, గ్రామీణ శాఖల్లోని ఖాతాదారులకు రూ.1,000గా ఉంది. కస్టమర్ల ప్రయోజనాలే బ్యాంక్ మొదటి ప్రాధాన్యమని, వారి అంచనాలను అందుకునే ప్రయత్నాల్లో భాగంగానే జరిమానా రుసుమును తగ్గించినట్లు ఎస్‌బిఐ రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్ విభాగ ఎండి పికె గుప్తా పేర్కొన్నారు.

గత ఏప్రిల్ నుంచి మొదలైన వడ్డన

గత ఏడాది ఏప్రిల్‌లో ఎస్‌బిఐ పెనాల్టీ చార్జీలను తిరిగి అమలులోకి తెచ్చింది. తొలుత మెట్రో నగరాల్లోని బ్రాంచ్ కస్టమర్లకు కనీస నిల్వ పరిమితిని రూ.5,000గా నిర్ణయించింది. ప్రజల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవడంతో గత అక్టోబర్‌లో ఈ పరిమితిని రూ.3వేలకు తగ్గించడంతోపాటు జరిమానా రుసుము విషయంలోనూ స్వల్ప ఊరట కల్పించింది. అయినప్పటికీ గత ఏడాదిలో ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు పెనాల్టీ చార్జీల రూపంలో బ్యాంక్‌కు రూ.1,771.67 కోట్ల ఆదాయం లభించింది. ఈ మొత్తం బ్యాంక్ రెండో త్రైమాసిక లాభం కంటే అధికం. బ్యాంక్ తాజా నిర్ణయంతో ఆదాయానికి భారీగా గండి పడనుంది.

41 కోట్ల పొదుపు ఖాతాలు

ప్రస్తుతం ఎస్‌బిఐలో 41 కోట్ల మంది కస్టమర్లున్నారు. జరిమానా రుసుము తగ్గింపు నిర్ణయంతో 25 కోట్ల మంది కస్టమర్లకు లబ్ధి చేకూరనుంది. బ్యాంక్ తమ ఖాతాదారులకు సాధారణ సేవింగ్ అకౌంట్‌ను బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ (బిఎస్‌బిడి) మారే అవకాశం కల్పిస్తోందని గుప్తా తెలిపారు. బిఎస్‌బిడితో పాటు జన్‌ధన్ ఖాతాలకు పెనాల్టీలు వర్తించవు. కాగా ఖాతాల్లో కనీస నిల్వ ఉంచలేదన్న కారణంతో ఎస్‌బిఐ దాదాపు 41.16 లక్షల ఖాతాలను క్లోజ్ చేసింది.

ప్రైవేట్ బ్యాంకులతో పోలిస్తే తక్కువే..

ఎస్‌బిఐ ప్రస్తుతం విధిస్తున్న పెనాల్టీ చార్జీలు ప్రైవేట్ బ్యాంక్‌లతో పోలిస్తే మాత్రం తక్కువే. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ బ్రాంచీల్లో నెలవారీ కనీస నిల్వ పరిమితి రూ.10వేలు. ఖాతాలోని నగదు నిల్వ కనీస స్థాయి కంటే తగ్గిన పక్షంలో ఐసిఐసిఐ బ్యాంక్ రూ.100తోపాటు తగ్గిన మొత్తంలో 5 శాతాన్ని జరిమానాగా వసూలు చేస్తోంది. హెచ్‌డి ఎఫ్‌సి బ్యాంకైతే ఏకంగా రూ.600 వరకు పెనాల్టీ విధిస్తోంది.

ఎస్‌బిఐ పెనాల్టీ చార్జీల సవరణ వివరాలు

మెట్రో, అర్బన్ శాఖలు (మినిమమ్ బ్యాలెన్స్ రూ.3000) కనీస నిల్వలో	ప్రస్తుత జరిమానా (నెలకు రూ.లలో)	తగ్గించిన జరిమానా (నెలకు రూ.లలో)
50 శాతం కంటే తగ్గితే..	30	10
50 నుంచి 75 శాతం వరకు	40	12
75 శాతానికి పైగా..	50	15
సెమీ అర్బన్ (రూ.2000)		
50 శాతం కంటే తగ్గితే..	20	7.50
50 నుంచి 75 శాతం వరకు	30	10
75 శాతానికి పైగా..	40	12
గ్రామీణ శాఖలు (రూ.1000)		
50 శాతం కంటే తగ్గితే..	20	5
50 నుంచి 75 శాతం వరకు	30	7.50
75 శాతానికి పైగా..	40	10

పెనాల్టీ చార్జీలపై జిఎస్‌టి అదనం

ఎటిఎం లావాదేవీల్లో నష్టపోతున్నాం..

సేవింగ్స్ ఖాతాలపై ఎస్‌బిఐ చైర్మన్ రజనీష్ కుమార్ గత నెలలో స్పందిస్తూ.. వీటి లావాదేవీల నిర్వహణ వ్యయం అధికంగా ఉంటుందని అన్నారు. ఎస్‌బిఐ కస్టమర్ తన డెబిట్ కార్డును ఇతర బ్యాంక్ ఎటిఎంలో ఉపయోగించినప్పుడు, ఎస్‌బిఐ ఆ బ్యాంక్‌కు రూ.17 చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఇలా ఏటా రూ.1500 కోట్ల మేర ఇతర బ్యాంకులకు చెల్లించాల్సి వస్తోందని, ఈ ఖర్చులను ఏదో రూపంలో రికవర్ చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	65.00	విజయవాడ	66.00
కరీంనగర్	65.00	గుంటూరు	66.00
వరంగల్	65.00	ఒంగోలు	68.00
మహబూబ్‌నగర్	65.00	చిత్తూరు	64.00
కర్నూలు	65.00	నెల్లూరు	64.00
విశాఖపట్నం	72.00	అనంతపురం	62.00
గోదావరి	66.00		

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,320	31,300	31,350	31,300	30,420
క్రితం ముగింపు	31,420	---	31,320	31,330	30,460
22 క్యారెట్లు	29,000	29,000	28,840	29,010	28,970
క్రితం ముగింపు	29,090	---	28,810	29,030	29,010
వెండి (కిలో)	39,400	39,800	39,600	39,500	41,400
క్రితం ముగింపు	39,600	---	39,200	39,600	41,400

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.90 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	330.00	చిత్తూరు	362.00
వరంగల్	332.00	చెన్నై	370.00
విజయవాడ	322.00	నమక్కల్	360.00
గోదావరి	322.00	బెంగళూరు	365.00
విశాఖపట్నం	332.00	ముంబై	370.00

కాల్ డ్రాప్స్‌పై టెల్కోలకు షోకాజ్ నోటీసులు

న్యూఢిల్లీ: కాల్ డ్రాప్స్‌పై టెలికాం కంపెనీలపై చర్యలకు రెగ్యులేటరీ సంస్థ 'ట్రాయ్' చర్యలకు సిద్ధమైంది. దీనిపై కంపెనీలకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు ట్రాయ్ చైర్మన్ ఆర్ఎస్ శర్మ చెప్పారు. అయితే ఏయే కంపెనీలకు నోటీసులు జారీ చేసింది వెల్లడించేందుకు నిరాకరించారు. కంపెనీలు ఈ నోటీసులకు ఈ వారంలోగా జవాబివ్వాలి. కాగా.. ట్రాయ్ నియంత్రణ నిబంధనలు, విధానాలు పరోక్షంగా కొత్తగా వచ్చిన రిలయన్స్ జియోకు మేలు చేసేలా ఉన్నాయన్న ఆరోపణలను ట్రాయ్ చీఫ్ తోసిపుచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో వికాట్ గ్రూప్ సిమెంట్ ప్లాంట్

రూ.510 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం వద్ద 510 కోట్ల రూపాయల పెట్టుబడితో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ నెలకొల్పుతున్నట్లు ఫ్రెంచ్ సిమెంట్ దిగ్గజం వికాట్ గ్రూప్ వెల్లడించింది. కలబుర్గి సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్న వికాట్ గ్రూప్ ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపిఇడిబి)తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఇండో-ఫ్రెంచ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ సమావేశంలో ఈ అవగాహనా ఒప్పందం సంతకాలు చేసుకున్నట్లు కంపెనీ తెలిపింది. భారతీయ భాగస్వామి వికాట్ సాగర్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో 2008లో వికాట్ గ్రూప్ భారత మార్కెట్లోకి అడుగుపెట్టింది. 2014లో ఈ జాయింట్ వెంచర్ నుంచి సాగర్ సిమెంట్ తప్పుకోవటంతో వికాట్‌కు వంద శాతం యాజమాన్య హక్కులు లభించాయి. దీంతో కంపెనీ పేరును కలబుర్గి సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చింది.

ప్రస్తుతం కర్ణాటకలోని కలబుర్గి వద్ద కంపెనీ ఏటా 27.5 లక్షల టన్నుల సామర్థ్యం గల సిమెంట్ ప్లాంట్‌ను నిర్వహిస్తోంది. కాగా భారత్‌లో 1,735 కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టాలని చూస్తున్నట్లు వికాట్ గ్రూప్ తెలిపింది.

10500 వద్ద నిరోధం

నిఫ్టీ సానుకూలంగా ప్రారంభమై అప్‌ట్రెండ్‌ను కనబరిచి తదుపరి నిరోధ స్థాయిలైన 10500 చేరువకు వెళ్లింది. అనంతరం గరిష్ఠ స్థాయిల వద్ద ఇంట్రాడేలో స్వల్ప రియాక్షన్‌ను చవిచూసి సుదీర్ఘ కన్సాలిడేషన్ ట్రెండ్ కనబరిచింది. టెక్నికల్‌గా మార్కెట్ ఇంకా మైనర్ రిలీఫ్ ర్యాలీలో ఉంది. పూర్తి స్థాయి ర్యాలీలోకి అడుగుపెట్టలేదు. ప్రస్తుతం స్వల్పకాలిక ట్రెండ్ నిర్ణాయక స్థాయిలకు చేరువలో ఉంది. ఇది కీలక స్థాయి. 20 రోజుల చలన సగటు వద్ద పరీక్షను ఎదుర్కొంటోంది.

టెక్ వ్యూ

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 10500 **మద్దతు :** 10380

- రికవరీ కనబరిస్తే 10500 వద్ద పరీక్షను ఎదుర్కొంటుంది.
- అప్‌ట్రెండ్ కనబరచాలంటే ఈ స్థాయిలకు ఎగువన పటిష్ఠంగా ముగియాల్సి ఉంటుంది.
- ఒకవేళ మైనర్ ఇంట్రాడే మద్దతు స్థాయిలైన 10380 దిగువకు చేరితే బలహీనతను సూచిస్తుంది.

■ వి.సుందర్ రాజా

మిడ్ సెషన్ నిస్తేజం

తిథి: ఫాల్గుణ కృష్ణ ద్వాదశి
నక్షత్రం: శ్రావణ / ధనిష్ఠ
పునర్వసు, విశాఖ, పూర్వాభద్ర నక్షత్ర జాతకులు, కుంభ, మిథున రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.
నిఫ్టీ : 10426.85 (+5.45)

ట్రెండ్ మార్పు వేళలు : మధ్యాహ్నం 3.05

ధోరణి : గ్రహగతులను బట్టి నిలకడగా ప్రారంభమై 10.30 వరకు అదే ధోరణిలో ట్రేడవుతూ ఆ తర్వాత 12.45 గంటల వరకు ఓ మోస్తరుగా సాగుతుంది. తిరిగి 2.55 వరకు నిస్తేజంగా ఉంటూ 3.05 తర్వాత బెటర్ మారి ట్రేడయ్యే అవకాశం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 12.45 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 2.45 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 3.05 తర్వాత ఎటిపి కన్నా ఎగువకు వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని ముగింపులో క్లోజ్ చేసుకోవాలి.

ఆస్ట్రో వ్యూ

నిరోధం: 10465, 10500
మద్దతు స్థాయిలు: 10385, 10350
ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.
గమనిక : ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinancialastrologer.blogspot.in

విశాఖలో 'సినర్జీస్ క్యాస్టింగ్' అల్లాయ్ వీల్స్ ప్లాంట్

రూ.650 కోట్ల పెట్టుబడి - 2,000 మందికి ఉపాధి



విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): సినర్జీస్ క్యాస్టింగ్ లిమిటెడ్ కంపెనీ అల్లాయ్ వీల్స్ తయారీ కోసం విశాఖలో మరో నూతన ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇటీవల జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో కంపెనీ ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకుంది. కంపెనీ ప్రెసిడెంట్ శేఖర్ మంగళవారం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. 'పది కోట్ల డాలర్ల (సుమారు రూ.650 కోట్లు) పెట్టుబడితో ఏటా 2.4 కోట్ల వీల్స్ ఉత్పత్తి సామర్థ్యంతో కొత్త యూనిట్ ఏర్పాటు చేస్తాం. 18 అంగుళాల వెడల్పు ఉండే ఈ వీల్స్‌ను ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందిన కార్ల సంస్థలకు సరఫరా చేస్తాం' అన్నారు. సినర్జీస్ క్యాస్టింగ్ కంపెనీ గత 17 సంవత్సరాలుగా విశాఖలోని ప్రత్యేక ఆర్థిక మండలం(సెజ్)లో అల్లాయ్ వీల్స్‌ను తయారుచేస్తోంది. హమ్మర్, ఎస్కలేడ్, జీప్ వంటి కార్లకు వీటిని సరఫరా చేస్తోంది. అమెరికాకు చెందిన జనరల్ మోటార్స్, ఫోర్డ్, క్రైస్లర్ కంపెనీలతోపాటు జనరల్ మోటార్స్ ఇండియా, ఫోర్డ్ ఇండియా, టాటా, టయోటా, హ్యుండాయ్, హోండా, ఫోక్స్‌వ్యాగన్, ఫియట్, మహీంద్రా అండ్ మహీంద్రా లాంటి దేశీయ కంపెనీలకు కూడా ఈ వీల్స్ సరఫరా అవుతున్నాయి. ఉత్తమ నాణ్యత కలిగిన సప్లయర్‌గా పలుమార్లు అవార్డులు దక్కించుకుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రొడక్షన్, టెస్టింగ్, డెవలప్‌మెంట్ సౌకర్యాలను మెరుగుపరుచుకునేందుకు మరిన్ని నిధులు వెచ్చించనున్నట్టు శేఖర్ చెప్పారు. అధునాతన ప్లాంట్ నిర్మాణానికి విశాఖ అన్ని విధాలుగా అనుకూలంగా ఉండడంతో కొత్త యూనిట్‌నీ ఇక్కడే నెలకొల్పుతున్నట్టు చెప్పారు. పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం ప్రశంసనీయమన్నారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 2,000 మందికి ఉపాధి లభిస్తుందన్నారు.

ఎల్ఒయులకు మంగళం

ఆర్‌బిఐ నిర్ణయం

ముంబై: పిఎన్‌బి కుంభకోణం అసలుకే ఎసరు తెచ్చింది. వాణిజ్య, పారిశ్రామిక రంగాలు విరివిగా వినియోగించుకునే బ్యాంకు గ్యారంటీ సాధనాలు లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్, లెటర్ ఆఫ్ కంఫర్ట్‌ను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) రద్దు చేసింది. ఇకపై ఈ ఇన్‌స్ట్రుమెంట్స్‌ను జారీ చేయవద్దని బ్యాంకులను ఆదేశించింది. లెటర్స్ ఆఫ్ అండర్‌టేకింగ్ (ఎల్ఒయు)ను ఉపయోగించే వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)ను 13,000 కోట్ల రూపాయల మేర దగా చేసిన విషయం తెలిసిందే. అయితే ఎప్పటి నుంచో వాణిజ్య వర్గాలు బ్యాంకుల సర్వీసుల్లో భాగంగా ఉపయోగించుకుంటున్న బ్యాంకు గ్యారంటీలు, లెటర్ ఆఫ్ క్రెడిట్ సౌకర్యాలు మాత్రం యథాతథంగా కొనసాగుతాయి. సాధారణంగా ఎల్ఒయుల్లో వ్యాపార సంస్థ మోసానికి పాల్పడితే జారీ చేసిన బ్యాంకు నెత్తిన భారం పడుతుంది. నీరవ్ మోదీ విషయంలో మొత్తం నష్టాన్ని పిఎన్‌బి భరిస్తున్న విషయం తెలిసిందే. బ్యాంకు గ్యారంటీలు, ఎల్ఒసిల విషయంలో కస్టమర్ ఆర్థిక పరిస్థితిని బ్యాంకులు ముందుగానే మదింపు వేయడంతో పాటు నష్టం జరగకుండా పూచీలను పకడ్బందీగా తీసుకుంటాయి.

కార్పొరేట్లపై పెనుభారం: వాణిజ్య రంగంలో ముఖ్యంగా ఎగుమతి, దిగుమతుల రంగంలో అత్యంత కీలకమైన ఎల్ఒయుల రద్దు కార్పొరేట్ సంస్థలకు నిధుల సమీకరణను భారంగా మారుస్తుంది. ఎక్కువ వడ్డీ రేట్లతో నిధులను సమకూర్చుకోవాల్సి వస్తుంది. ఎల్ఒయులను ఉపయోగించుకునే మోసపూరిత పద్ధతుల్లో నీరవ్‌మోదీ, మెహుల్ చోక్సీ పిఎన్‌బిని వంచించడంతో ఈ రకమైన వెసులుబాటును రద్దు చేయాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. "భారత్‌లోకి దిగుమతి చేసుకునే వస్తువులకు సంబంధించి ట్రేడ్ క్రెడిట్ కోసం ఎల్ఒయులు జారీ చేసే విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో వెల్లడించింది.

చెల్లింపులకు అంగీకరించని పిఎన్‌బి: నీరవ్ మోదీ స్కామ్‌లో పిఎన్‌బి పేరుతో జారీ అయిన ఎల్ఒయులకు సంబంధించి ఇతర బ్యాంకులకు చెల్లించాల్సిన సొమ్మును చెల్లించేందుకు పిఎన్‌బి అంగీకరించింది. పిఎన్‌బి జారీ చేసిన ఎల్ఒయుల ఆధారంగా విదేశాల్లోని పలు బ్యాంకుల శాఖలు నీరవ్ మోదీ, చోక్సీల కంపెనీలకు ఫారెక్స్ రుణాలు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే జారీలో జరిగిన మోసం లాంటిదే బ్యాంకుల శాఖలు ఎల్ఒయులను ఆమోదించి రుణాలు ఇవ్వడంలోనూ జరిగి ఉంటుందని తేలితే మళ్లీ తమ సొమ్మును వెనక్కి ఇవ్వాలని పిఎన్‌బి షరతు విధించింది. ఈ షరతుకు లోబడే చెల్లింపులు చేస్తామని స్పష్టం చేసింది.

నీరవ్ మోదీ కంపెనీలకు 1213 గ్యారంటీలు: ముంబైలోని పిఎన్‌బి బ్రాడీహౌజ్ శాఖ నీరవ్ మోదీ కంపెనీలకు 2011 మార్చి 10న తొలి ఎల్ఒయును జారీ చేసింది. ఆ తర్వాత 74 నెలల కాలంలో అనధికార పద్ధతుల్లో, మోసపూరితంగా సుమారు 1212 ఎల్ఒయులను బ్యాంకు నుంచి నీరవ్ మోదీ కంపెనీలు రాబట్టాయి. ఈ వివరాలను ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మంగళవారం నాడు రాజ్యసభలో వెల్లడించారు.

రూ.6000 కోట్లు ముంచిన ఇండియన్ టెక్నోమాక్

నీరవ్‌మోదీ తర్వాత వెలుగులో మరో భారీ స్కామ్

పిఎన్‌బి స్కామ్ తర్వాత మరో భారీ ఆర్థిక కుంభకోణం బయటపడింది. హిమాచల్ ప్రదేశ్ కేంద్రంగా ఉన్న ఇండియన్ టెక్నోమాక్ కంపెనీ ఆదాయ పన్ను శాఖను, బ్యాంకులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని 6,000 కోట్ల రూపాయల మేర ముంచినట్టుగా వెల్లడైంది. నోబుల్ అల్లాయిస్ తయారీలోని ఇండియన్ టెక్నోమాక్ 2009 నుంచి 2011 మధ్య కాలంలో ఈ స్కామ్‌కు పాల్పడినట్టు చెబుతున్నారు. 2011 తర్వాత కంపెనీ ఏకంగా మూతబడింది. ఈ కంపెనీకి సంబంధించిన వ్యవహారం హిమాచల్ అసెంబ్లీలో సిపిఎం ఎమ్మెల్యే రాకేష్ సింగ్ లేవనెత్తారు. ఈ కంపెనీ ఫోర్జ్‌డ్ డాక్యుమెంట్లతో సెంట్రల్ సేల్స్ టాక్స్ మినహాయింపులను పొందిన ఈ సంస్థ వ్యాట్ ఎగవేతల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని 2,175 కోట్ల రూపాయల మేర ముంచిందని రాకేష్ సింగ్ పేర్కొన్నారు. ఇది కాకుండా బ్యాంకులు, ఆదాయ పన్ను శాఖ, ఇతర సంస్థలను మరో 4,000 కోట్ల రూపాయల మేర వంచించినట్టు వెల్లడైంది. ఇందులో 3,500 కోట్ల రూపాయలు బ్యాంకుల రుణాలు కాగా మరో 780 కోట్ల రూపాయలు ఆదాయం పన్ను శాఖ బకాయిలు, మరో 20 కోట్ల రూపాయల మేర పిఎఫ్, లేబర్ డిపార్ట్‌మెంట్, విద్యుత్ శాఖ బకాయిలున్నాయి.

పబ్లిక్ ఇష్యూకు నెక్కంటి సీ ఫుడ్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): విశాఖపట్నం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న నెక్కంటి సీ ఫుడ్స్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ (ఐపిఒ)కు వస్తోంది. ఇష్యూకు సంబంధించి మార్కెట్ నియంత్రణ సంస్థ సెబికి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి) దాఖలు చేసింది. ఈ ఇష్యూ ద్వారా 250 కోట్ల రూపాయలకు కొత్తగా షేర్లను జారీ చేయనుండగా 80 లక్షల షేర్లను ప్రమోటర్లు, ఇతర వాటాదారులు సెకండరీ మార్కెట్ ద్వారా విక్రయించనున్నారు. పబ్లిక్ ఇష్యూ ద్వారా 700-750 కోట్ల రూపాయలు సమీకరించాలని నెక్కంటి ఫుడ్స్ భావిస్తోంది. కాగా ఏపీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న సంధ్య మెరైన్స్ లిమిటెడ్, దేవి సీఫుడ్స్.. పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకుగాను సెబికి ముసాయిదా పత్రాలు సమర్పించాయి. మరోవైపు విశాఖపట్నం కేంద్రంగా ఉన్న దేవి ఫిషరీస్ కూడా ఐపిఒకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరుతో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి గాను నెక్కంటి ఫుడ్స్ కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన 1,074.76 కోట్ల రూపాయల రాబడిపై 116.96 కోట్ల రూపాయల నికర లాభాన్ని నమోదు చేసింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 830.2 కోట్ల రూపాయల రాబడిపై 55.21 కోట్ల రూపాయల లాభాన్ని సాధించింది. 1983లో ఏర్పాటైన నెక్కంటి సీ ఫుడ్స్.. 1985లో కాకినాడలో సీ ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాన్ని లీజుకు తీసుకోవటం ద్వారా వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించింది. 1989లో విశాఖపట్నంలో సొంతంగా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం నెక్కంటి.. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో మూడు ప్రాసెసింగ్ ప్లాంట్లను నిర్వహిస్తోంది. కొత్తగా నెల్లూరు జిల్లాలో ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది.

జిఎంఆర్‌కు 6 అవార్డులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : కమ్యూనికేషన్ విభాగంలో అద్భుతమైన ప్రతిభను కనబరిచినందుకు గాను ఆరు ప్రతిష్ఠాత్మకమైన అవార్డులను గెలుచుకున్నట్లు జిఎంఆర్ గ్రూప్ తెలిపింది. ఇటీవల పుణెలో పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిఆర్‌సిఐ) నిర్వహించిన 12 వ గ్లోబల్ కమ్యూనికేషన్ కాంక్లేవ్‌లో ఈ అవార్డులను అందుకున్నట్లు తెలిపింది. సోషల్ మీడియా క్యాంపెయిన్, కార్పొరేట్ ఈవెంట్, కార్పొరేట్ ఫిలిమ్, కార్పొరేట్ బ్రోచర్, పిఆర్ కేస్ స్టడీ, సిఎస్‌ఆర్ ఫిల్మ్‌కు గాను ఈ అవార్డులను అందుకుంది.

ఎన్ఎండిసికి కూడా..

ప్రభుత్వ రంగంలోని ఐరన్ ఓర్ దిగ్గజం ఎన్ఎండిసి కూడా ఐదు అవార్డులను గెలుచుకుంది. కార్పొరేట్ అడ్వర్‌టైజ్‌మెంట్, యాన్యువల్ రిపోర్ట్, బ్రోచర్, కార్పొరేట్ అడ్వర్‌టైజింగ్ క్యాంపెయిన్ విభాగాల్లో ఈ అవార్డులను దక్కించుకున్నట్లు ఎన్ఎండిసి తెలిపింది.



పరుల కోసం చేసేదే అసలైన ప్రార్థన



సిద్ధపురుషులు తాము సాధించుకున్న లేదా సహజంగా పొందిన సిద్ధులను తమ కోసం ఎన్నడూ వాడుకోరు. మేఘం తన వద్ద ఉన్న నీటితో దాహం తీర్చుకోదు. ఆవు తన పాలను తాను తాగదు. అలాగే సిద్ధపురుషులు కూడా తమ సంకల్పాలను, సిద్ధులను లోక కళ్యాణం కోసం, లోక శోకాన్ని తొలగించటానికి మాత్రమే వినియోగిస్తారు. శంకర భగవత్పాదులు బాల్యంలో భిక్షాటనకు వెళ్లినపుడు.. ఆయనకు పెట్టడానికి ఉసిరికాయ తప్ప తన వద్ద ఏమీ లేదని ఒక నిరుపేద గృహిణి బాధపడింది. దీంతో కరుణాలయమైన శంకరుల హృదయం ఆర్ద్రమైంది. మనసు సంకల్పించింది. ఆయన అమృత వాక్ప్రవాహం.. సర్వైశ్వర్యదాయినియైన శ్రీమహాలక్ష్మిని అశువుగా స్తుతించింది. శంకరులే అర్థిస్తే అమ్మ కదలదా? కరగదా? కనికరించదా? అదే జరిగింది. కనకధార సాగింది. బీద యిల్లాలి యిల్లు సర్వసంపదాలయమైంది. ఆమె దీనత్వం లయించింది. దివ్యత్వం పల్లవించింది. ఆనందం వెల్లివిరిసింది. ఆనాటి శంకర హృదయగీతికే ఈనాడు ఆరాధనా గీతికగా, జనుల నాల్కలపై నడయాడే దివ్యగానమైంది. శ్రీ మహాలక్ష్మిని ఎట్లా ప్రార్థిస్తే, ఎట్లా అర్థిస్తే ఆ తల్లి అనుగ్రహిస్తుందో పేదరికం నశించి సంపద లభిస్తుందో సూచించే కనకధారాస్తవం దివ్యకవితా మాలికైంది. అదీ పరుల కోసం చేసే సిద్ధపురుషుల గొప్పదనం. పరుల కోసం చేసే ప్రార్థనలో ఉన్న గొప్పదనం. అదే అసలు ప్రార్థన. అదే శుద్ధి. అదే సిద్ధి. ధనమే బలంగా మారిన ఆధునిక ప్రపంచానికి, ఆచార్య స్వామి సందేశం ఇదే.

- వి.యస్.ఆర్.మూర్తి, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

Paramjyothi పరంజ్యోతి

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
విశాఖపట్నం	38.4	23.0
కడప	38.0	23.0
కర్నూలు	37.7	24.2
హైదరాబాద్	36.8	20.5
విజయవాడ	36.6	22.1
గుంటూరు	36.5	21.0

మండిన ఉత్తర కోస్తా

నేడు, రేపు గ్రీష్మతాపం

విశాఖపట్నం, మార్చి 13(ఆంధ్రజ్యోతి): పడమర దిశ నుంచి వీస్తున్న పొడిగాలులతో కోస్తాలో ఒక్కసారిగా వేడి పెరిగింది. ప్రధానంగా ఉత్తర కోస్తా, గోదావరి జిల్లాల్లో మంగళవారం ఉదయం పది గంటలకే వేడిగాలులు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగాయి. శ్రీలంక, కామరూన్ పరిసరాల్లో తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారి హిందూ మహాసముద్రం, దానికి ఆనుకుని ఆగ్నేయ అరేబియా సముద్రంలో కేంద్రీకృతమై ఉంది. దీని ప్రభావంతో వేడి తీవ్రమై ఉత్తర కోస్తా, ఉభయ గోదావరి జిల్లాల్లో అనేకచోట్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. బుధ, గురు వారాల్లో ఎండ తీవ్రత కొనసాగి, తర్వాత తగ్గుతుందని వాతావరణ నిపుణులు తెలిపారు.

మీ కోరికలకో నమస్కారం!

గుజరాత్ అంబుజా ఎక్స్‌పోర్ట్సుకు కేటాయించిన 200 ఎకరాలు రద్దు

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): "మీ కోర్కెలకో నమస్కారం. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని ఆశించాం. కానీ, ఎంత పెట్టుబడి పెడతారో .. ఎప్పటిలోగా పూర్తి చేస్తారో .. ఎంతమందికి ఉద్యోగాలు కల్పిస్తారో చెప్పకుండా .. కొండవీటి చాంతాడంత కోర్కెలను కోరితే భరించలేం" అంటూ గుజరాత్ అంబుజా ఎక్స్‌పోర్ట్సుతో ఒప్పందానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ రాం రాం చెప్పింది. గుజరాత్ అంబుజా సిమెంట్స్‌కు కేటాయించిన 200 ఎకరాల భూములను రద్దు చేస్తూ ఆ శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియా రాజ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మొక్క జొన్నను పండించడానికి తమకు భూమిని కేటాయించాలంటూ గతంలో అంబుజా ఎక్స్‌పోర్ట్సు ఒక డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును పంపింది. ఈ నివేదిక ఆధారంగా కర్నూలు జిల్లా జూపాడు బంగ్లా మండలం తంగడంచలో ఎకరా రూ.5 లక్షల చొప్పున 200 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అంతేకాదు, నాలా రద్దు చేసి, ప్రతి రోజూ రెండు మిలియన్ల నీటి సరఫరా చేస్తామంటూ, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ.. అంబుజాతో ఒప్పందం చేసుకొంది. ఐదేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాలని కోరింది. 200 ఎకరాలకు సంబంధించిన భూమి విలువను 180 రోజుల్లో చెల్లించాలని స్పష్టం చేసింది. ఎప్పటికప్పుడు కోర్కెల చిట్టాను విప్పడం ..కొత్త డిమాండ్లను పెట్టడం మినహా .. భూమితో సహా అభివృద్ధి పనులకు పైసా కూడా అంబుజా ఎక్స్‌పోర్ట్సు విదల్చలేదు. ఈ ప్రాజెక్టుకు వెళ్లేందుకు వీలుగా వంతెనతో కూడిన దారిని కూడా ఏపీఐఐసీ వేసింది. దీనికి కూడా అంబుజా డబ్బులు ఇవ్వలేదు. అంబుజాతో ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించి, విసిగిపోయిన ఏపీఐఐసీ, ప్రభుత్వానికి ఒక నివేదికను పంపింది. ఈ నివేదిక ఆధారంగా గుజరాత్ అంబుజా ఎక్స్‌పోర్ట్సుకు కేటాయించిన భూములు రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

బ్రిడ్జి ఉన్నది జాగ్రత్త!

- **అది ఎప్పుడయినా కూలిపోవచ్చు**
- **ప్రమాదపుటంచుల్లో ప్రయాణం**
- **ఏపీలో అధ్వానంగా 300 వంతెనలు**
- **ఆర్అండ్‌బీ సర్వేలో వెలుగులోకి...**
- **కొత్తవాటి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి: మంత్రి అయ్యన్న ఆదేశం**



కృష్ణా జిల్లా గన్నవరంలోని ఆర్ఓబీ దుస్థితి

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని రహదారులే కాదు బ్రిడ్జిలు కూడా అధ్వానంగా ఉన్నాయి. నిర్వహణ లోపాలకు తోడు తాతల కాలంనాటి వీటిని పైపై మరమ్మతులతోనే కొనసాగిస్తుండటంతో మరీ ప్రమాదకరంగా తయారయ్యాయి. ఇలా ఒకటో.. పదో కాదు... దాదాపు 300కు పైగా పెద్ద బ్రిడ్జిలు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొందని స్వయంగా ఆర్అండ్‌బీ ఇటీవల నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. రాష్ట్రంలోని బ్రిడ్జిల పనితీరుపై ఓ విదేశీ సంస్థ రూపొందించిన ఆధునిక టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ ఆధారంగా ఆర్అండ్‌బీ అధ్యయనం చేయించింది. దీంతో డేంజరస్ బ్రిడ్జిల వ్యవహారం వెలుగు చూసింది. అవి కూలిపోయినా, వినియోగానికి పనికిరాకుండా పోయినా ఏం చేయాలన్న దానిపై రోడ్లు భవనాలశాఖ(ఆర్అండ్‌బీ) ప్రత్యామ్నాయాలను అన్వేషించే పనిలో పడింది. రాష్ట్రంలో జాతీయ రహదారులతో కలిపి 49,962కి.మీ. మేర రోడ్లు ఉన్నాయి. వీటిపై నదులు, వాగులు, కొండలను అనుసంధానం చేస్తూ దాదాపు 8వేలకు పైగా బ్రిడ్జిలు ఉన్నాయి. కల్వర్టులు ఇందుకు అదనం. ఈ వంతెనల్లో ఎప్పుడో బ్రిటిష్ కాలం నాడు కట్టినవే అధికంగా ఉన్నాయి. ఏజెన్సీ, కొండప్రాంతాల్లో ఇప్పటికీ వీటినే వినియోగిస్తున్నారు. రహదారులు, బ్రిడ్జిల నిర్వహణ, వాటి జీవితకాలంపై ఏపీ రోడ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ (ఏపీఆర్ఎంఎస్) కింద ఆర్అండ్‌బీ గతేడాది ఓ సర్వే నిర్వహించింది. ఆస్ట్రేలియన్ టెక్నాలజీ ఆధారంగా జీపీఎస్ అమర్చిన వాహనంతో రహదారులను అధ్యయనం చేయించగా దాదాపు 18వేల కి.మీ. పరిధిలోని రోడ్లు పరమచెత్తగా ఉన్నాయని తేలింది. ఆధునిక టెక్నాలజీతో బ్రిడ్జిలను స్కానింగ్ చేశారు. ఇప్పటి వరకు 2,600 వంతెనలపై పరిశీలన చేయగా 300కు పైగా ప్రమాదకరంగా ఉన్నాయని, ఇక వాటిని వాడకూడదని తేలింది. అవి ఎప్పుడైనా కూలిపోవచ్చని స్పష్టం చేసింది. దీనిపై మంత్రి అయ్యన్నపాత్రుడు ఇటీవల సమీక్షించారు. వెంటనే ప్రత్యామ్నాయాలు అన్వేషించాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. ఇవి కాకుండా మరో 500 వంతెనల్లో 120కిపైగా దెబ్బతిన్నాయని గుర్తించారు. మరమ్మతుల ద్వారా వాటిని తిరిగి వినియోగించుకోవచ్చని నిపుణులు తేల్చారు. ఈ మేరకు వాటి మరమ్మతులకు వెంటనే ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇదిలా ఉంటే, దెబ్బతిన్న బ్రిడ్జిలను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించారు. ఏ-కేటగిరీలో ఉన్నవాటిని కొద్దిపాటి మరమ్మతులతో బాగుచేస్తారు. బీ-కేటగిరీలోని వాటిపై రవాణా నిలిపివేసి మరమ్మతులు చేయాలి. ఇక సీ-కేటగిరీలోని వంతెనలు రవాణాకు ఎంతమాత్రం పనికిరావు. 300కు పైగా బ్రిడ్జిలు ఇదే కేటగిరీలో ఉన్నాయి. వీటిని పూర్తిగా కూలగొట్టి, కొత్తవి నిర్మించాల్సి ఉంది. దీనికోసం కనీసం రూ.1,500కోట్లు ఖర్చవుతుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. వీటిని దశల వారీగా నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అయ్యన్న అధికారులను ఆదేశించారు. అలాగే రహదారులు, బ్రిడ్జిల నిర్వహణపై నిరంతర అధ్యయనం జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో 42వేల కి.మీ. మేర రోడ్ల స్థితిగతులపై డేటా సేకరించారు. దాని ఆధారంగా మరమ్మతులకు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. మరమ్మతుల కాంట్రాక్టు విధానంలో మార్పులు తీసుకురానున్నారు.



గౌతమికే బాకీ తీర్చని కమల్ ప్రజలకేం చేస్తారు?

తన సినిమాలకు పనిచేసిన నటి గౌతమికే కమల్ హాసన్ బాకీ చెల్లించలేదు. అలాంటి వ్యక్తి ప్రజలకు ఎలా సేవలు చేస్తారు? సినిమాల్లో అవకాశాలు లేనందువల్లే 67 ఏళ్ల వయసులో కమల్ పార్టీ స్థాపించారు.

- ఎడప్పాడి పళనిస్వామి తమిళనాడు ముఖ్యమంత్రి



ఆధార్‌కు గడువు లేదు

- **మార్చి 31 డెడ్‌లైన్‌ను నిరవధికంగా పొడిగించిన సుప్రీం**
- **బ్యాంకు ఖాతాలు స్తంభించవు.. మొబైల్ ఫోన్లు ఆగిపోవు**
- **రాయితీలు పొందడానికి మాత్రం అనుసంధానం తప్పదు**

న్యూఢిల్లీ, మార్చి 13: మీ మొబైల్‌కు ఆధార్ లింక్ చేసుకోవడానికి హడావుడి పడక్కర్లేదు. మీ బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ నంబరును లింకు చేసుకోవడానికి పరుగు పెట్టక్కర్లేదు! ఆధార్ లింకేజీకి మార్చి 31 డెడ్‌లైన్‌ను సుప్రీం కోర్టు నిరవధికంగా పొడిగించింది. ఆధార్ రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు వెలువరించే వరకు మంగళవారం నాటి మధ్యంతర ఉత్తర్వులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. అయితే, సబ్సిడీలు, ఆధార్ చట్టంలోని సెక్షన్ 7 కింద అందే ప్రయోజనాలకు మాత్రం మార్చి 31లోపే ఆధార్ లింకు చేసుకోవాలని ప్రకటించింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం ఈ మేరకు స్పష్టం చేసింది. ధర్మాసనంలో జస్టిస్‌లు ఏకే సిక్రీ, ఏఎం ఖన్విల్కర్, డీవై చంద్రచూడ్, అశోక్ భూషణ్ కూడా సభ్యులు. తత్కాల్ పాస్‌పోర్టు జారీ చేయడానికైనా సరే ఆధార్ తప్పనిసరి అని ప్రభుత్వం ఒత్తిడి చేయలేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. చివరి నిమిషంలో గడువు పొడిగించడం వల్ల బ్యాంకులు, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లపై ప్రభావం పడి గందరగోళం తలెత్తుతుందని పేర్కొంది. వివిధ సంక్షేమ పథకాలు, సేవలకు ఆధార్ అనుసంధానానికి మార్చి 31 వరకు గడువు పొడిగిస్తూ గత ఏడాది డిసెంబరు 15న సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే. ఆధార్ చట్టం రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడం ఈ నెల 31లోపు సాధ్యమయ్యే పని కాదని వారం రోజుల కిందటే సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. ఆధార్ లేని కారణంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో పేదలకు సరుకులు ఇవ్వకపోవడాన్ని, ఆకలిచావులు సంభవిస్తున్నట్లు వస్తున్న వార్తలను కర్ణాటక హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కేఎస్ పుట్టస్వామి సుప్రీం దృష్టికి తీసుకువచ్చారు. ఇన్నాళ్లూ బ్యాంకులు, టెలికాం కంపెనీల నుంచి వస్తున్న మెసేజ్‌లు వినియోగదారుల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ఆధార్ అనుసంధానం జరగకపోతే మీ ఫోన్లు పనిచేయవని, మీ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తారన్న ప్రచారం హడలెత్తించింది. సుప్రీం తాజా ఆదేశాలతో ఆ భయాలన్నీ తొలగిపోయినట్లే. 'మార్చి 31 మాత్రమే కాదు... కొత్త గడువు అంటూ కూడా ఏమీ లేదు.



పేలుడు జరిగిన ప్రాంతం



జవాన్ల మృతదేహాలు

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో రక్తధార!

(మూడో పేజీ తరువాయి)

జవాన్లు మృతిచెందారు. ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్ ప్రభావిత జిల్లా అయిన సుక్మాలో ఈ ఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని కిష్టారం పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కిష్టారం పరిధిలో విధులు నిర్వహిస్తున్న 212 బెటాయిలియన్ సీఆర్పీఎఫ్‌కు చెందిన 11మంది జవాన్లు మంగళవారం ఉదయం 10 గంటలకు మైన్ ప్రొటెక్టెడ్ వాహనంలో పలోడీ పోలీస్ క్యాంప్‌కు బయలుదేరారు. వారి వెనకాల మరో పది మంది జవాన్లు ద్విచక్రవాహనాలపై బయలుదేరారు. నిర్దేశించుకున్న ప్రాంతానికి జవాన్లు ప్రయాణం చేస్తున్న వాహనం రాగానే.. ముందుగా సిద్ధం చేసుకున్న ఐఈడీ పదార్థాలను మావోయిస్టులు పేల్చివేశారు. మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పేలుడు ధాటికి వాహనం వంద అడుగులకు పైగా గాల్లోకి ఎగిరి పడింది. జవాన్ల మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అనంతరం వాహనాన్ని బైక్‌లతో అనుసరిస్తున్న జవాన్లపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. పెట్రోలు బాంబులు విసిరారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ మావోయిస్టు మరణించినట్టు పోలీసులు చెబుతున్నారు. ఘటన జరిగిన వెంటనే.. పోలీసు ఉన్నతాధికారులు, సహాయక సిబ్బంది హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. మావోయిస్టులకు సంబంధించిన పెట్రోలు బాంబులు, చైనామేడ్ రేడియో, ఇతర సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన ఇద్దరు జవాన్లను చికిత్స నిమిత్తం రాయ్‌పూర్‌లోని ఆస్పత్రికి తరలించారు. ఐఈడీ పేల్చిన సమయంలో ఘటనాస్థలం వద్ద దాదాపు 100మంది సాయుధులైన మావోయిస్టులు, వారి అనుచరులు ఉన్నట్టు పోలీసులు భావిస్తున్నారు. పేలుడు కోసం 50కేజీలకు పైగా ఐఈడీని వాడినట్టు గుర్తించారు. కాగా మంగళవారం ఉదయం 8 గంటలకు ఇదే ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగాయని, అనంతరం మావోయిస్టులు ఈ చర్యకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. ఘటనతో అప్రమత్తమైన ఛత్తీస్‌గఢ్ యాంటీ నక్సల్స్ ఆపరేషన్ డీజీ డీఎం అవస్థి నేతృత్వంలోని పోలీసుల బృందం కిష్టారం, పలోడి క్యాంపుల మధ్య గల అటవీప్రాంతంలో కూంబింగ్ ముమ్మరం చేసింది. కొన్నేళ్లుగా మావోయిస్టులు-సీఆర్పీఎఫ్ బలగాల మధ్య పరస్పర దాడులతో సుక్మా జిల్లా అట్టుడుకుతోంది. 2017 మార్చి 11వ తేదీన మావోయిస్టులు జరిపిన దాడిలో 12మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 24న ఇదే ప్రాంతంలో మావోయిస్టులు మళ్లీ దాడులు జరపడంతో 25మంది సీఆర్పీఎఫ్ జవాన్లు మరణించారు. మరోవైపు మావోయిస్టుల చర్యను కేంద్రం తీవ్రంగా ఖండించింది. సుక్మా ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మృతుల కుటుంబీకులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అటవీప్రాంతంలో జరుగుతున్న ఎన్నో అభివృద్ధి పనుల కారణంగా తమ చర్యలకు ఆటంకం కలుగుతోందన్న దుగ్ధతోనే మావోయిస్టులు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆక్షేపించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. 'సీఆర్పీఎఫ్‌కు చెందిన 9మంది నక్సల్స్ దాడిలో ప్రాణాలు కోల్పోవడం నన్ను తీవ్రంగా కలచివేసింది. వీరమరణం పొందిన జవాన్లకు జోహార్లు. మృతుల కుటుంబీకులకు నా ప్రగాఢసానుభూతిని తెలుపుతున్నాను' అని ఆమె ట్విటర్‌లో రాశారు. కాగా మావోయిస్టుల చర్యలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ విమర్శించింది. కేంద్రం అనుసరిస్తున్న అస్పష్ట విధానాల వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటాయని మీడియా ఇన్‌చార్జి రణ్‌దీప్ సుర్జేవాలా ఆరోపించారు. ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జవాన్ల కుటుంబీకులకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అటు సుక్మా పేలుళ్ల ఘటన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ, ఛతీస్‌గఢ్ సరిహద్దుల్లో హై అలర్ట్ ప్రకటించారు. సాయుధ పోలీసు బలగాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అనుమానిత వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహిస్తున్నారు. సుక్మా ఘటనతో ఆదివాసీల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ క్షణాన ఏం జరుగుతుందోనని వారు ఆందోళన చెందుతున్నారు. కొందరు గ్రామాలను విడిచి వెళుతున్నట్టు సమాచారం. కాగా సుక్మాలో మావోయిస్టులు జరిపిన భారీ పేలుడులో 9మంది సీఆర్పీఎఫ్ జవాన్ల మృతిపై ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో దేశం యావత్తు మృతుల కుటుంబీకుల వెంటే ఉందని అన్నారు. వీర మరణం పొందిన జవాన్లకు దేశం శాల్యూట్ చేస్తోందన్నారు.



మావోయిస్టులు వదిలివెళ్లిన పేలుడు సామగ్రి

మృతిచెందిన జవాన్లు వీరే

ఏఎస్సై ఆర్కేఎస్ తోమర్, కానిస్టేబుల్స్ అజయ్ యాదవ్, మనోరంజన్ లంక, జితేంద్ర సింగ్, శోభిత్ శర్మ, మనోజ్ సింగ్, ధర్మేంద్ర సింగ్, చంద్ర హెచ్ఎస్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణ్



దావూద్ పనిమనిషిని కూడా భారత్‌కు రప్పించలేరు

దావూద్ ఇబ్రహీంకు పాకిస్థాన్ పూర్తి భద్రత కల్పించింది. కరాచీలోని క్లిఫ్టన్‌లో పాక్ రేంజర్ల రక్షణలో ఆయన, ఆయన కుటుంబం సురక్షితంగా ఉంది. దావూద్‌ను కాదు కదా.. ఆయన పనిమనిషిని కూడా భారత్‌కు రప్పించలేరు.

- దావూద్ అనుచరుడు ఫరూక్ టక్లా



పాంపియో



గినా హాస్పెల్

అమెరికా విదేశాంగ మంత్రిపై ట్రంప్ వేటు

- **ఆయన స్థానంలో ఇంటెలిజెన్స్ చీఫ్ నియామకం**

వాషింగ్టన్, మార్చి 13: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం మరో షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. విదేశాంగ శాఖ మంత్రి రెక్స్ టిలర్సన్‌ను ఆ పదవి నుంచి తొలగించారు. ఉత్తర కొరియాతో కీలకమైన చర్చలకు ముందు ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టిస్తోంది. కొంత కాలంగా టిలర్సన్, ట్రంప్ మధ్య ఏర్పడ్డ విభేదాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. కొత్త విదేశాంగ మంత్రిగా అమెరికా నిఘా సంస్థ (సీఐఏ) డైరెక్టర్ మైక్ పాంపియోను నియమిస్తున్నట్లు ట్రంప్ ట్విటర్‌లో తెలిపారు. 'పాంపియో ఈ పదవికి అత్యంత సమర్థుడనేది నా నమ్మకం. కొరియాలో నిరాయుధీకరణ, ప్రతికూల పరిస్థితులను సరి చేయడంలో పాంపియో తనదైన శైలిలో పనిచేస్తారని భావిస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు. సీఐఏ చీఫ్‌గా ఒక మహిళను నియమించడం ఇదే తొలిసారి.



చదువు భారం కాకూడదు

మార్చి వచ్చిందంటే చాలు... పిల్లల్ని మా స్కూళ్లో చేర్పించాలంటూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు పోటీపడి మరీ ప్రకటనలతో హోరెత్తిస్తాయి. రాష్ట్ర విద్యాశాఖ కూడా ఇదే తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టింది! 'చదువు ఎప్పుడూ భారం కాకూడదు.. మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చండి..' అంటూ ప్రధాన నగరాల్లో హోర్డింగులు ఏర్పాటు చేస్తోంది. విశాఖలోని గురుద్వారా జంక్షన్‌లో ఏర్పాటు చేసిందే ఈ హోర్డింగ్. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు వివరిస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది. - విశాఖపట్నం

22 మంది ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

'ఫిరాయింపు' పిటిషన్‌పై కౌంటర్‌కు ఆదేశం

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి టీడీపీలో చేరిన 22 మంది ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వీరిని అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిల్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు మంగళవారం ఈ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం రెండువారాల గడువు ఇస్తూ విచారణ వాయిదా వేసింది. మాజీ ఎమ్మెల్యే అన్నే రాంబాబు ఈ పిల్‌ను దాఖలు చేశారు. పార్టీ ఫిరాయించిన వారిలో అమర్‌నాథ్‌రెడ్డి, సుజయకృష్ణ రంగరావు, ఆదినారాయణరెడ్డి, భూమా అఖిలప్రియలను మంత్రులుగా కొనసాగించకుండా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌లో ప్రతివాదులుగా ఉన్న వారికి నోటీసులు జారీచేసి వారి వాదనలు వినాల్సి ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది. పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, బొబ్బిలి ఎమ్మెల్యే వెంకట సుజయ కృష్ణ రంగరావు, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, గిద్దలూరు ఎమ్మెల్యే ఎం.అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే పి.డేవిడ్‌రాజు, కందుకూరు మ్మెల్యే పి.రామారావు, అద్దంకి ఎమ్మెల్యే జి.రవికుమార్, గూడూరు ఎమ్మెల్యే పి.సునీల్‌కుమార్, బద్వేల్ ఎమ్మెల్యే జయరాములు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ, కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, జగ్గంపేట ఎమ్మెల్యే వెంకట అప్పారావు అలియాస్ జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుబ్బారావు, రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరమ్మ, పాతపట్నం ఎమ్మెల్యే కె.వెంకటరమణ మూర్తితోపాటు ఏపీ న్యాయ, శాసన వ్యవహారాల శాఖ, శాసనసభ ముఖ్య కార్యదర్శులను ఈ పిటిషన్‌లో ప్రతివాదులుగా చేర్చారు.

ఆటోలపై జరిమానాల భారాన్ని తగ్గిస్తాం: అచ్చెన్న

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి):ఆటోలు, ట్రాక్టర్లు ఇతర రవాణా వాహనాలపై ఫిట్‌నెస్ పెనాల్టీని తగ్గించే యోచనలో ఉన్నట్లు రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. మోదీ ప్రభుత్వం రవాణా వాహనాలపై 38 రకాల పన్నులు పెంచిందని, దీనివల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నారని మంత్రి తెలిపారు. ఈ సమావేశాల్లోనే భారం తగ్గించేలా నిర్ణయం తీసుకుంటామన్నారు. పదిపరీక్ష రాసినా లేక ఎనిమిది పాసైనా లైసెన్సు ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి చెప్పారు.

మైనారిటీల నిధులు ఖర్చు చేయిస్తాం: యనమల

మైనారిటీలకు బడ్జెట్‌లో కేటాయించే నిధులు ఖర్చు చేయిస్తామని ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పారు. ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది రూ.1,100కోట్లు కేటాయించామన్నారు. కదిరి ఎమ్మెల్యే అత్తరు చాంద్ బాషా మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతూ మైనారిటీలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు తప్ప విడుదల కావడం లేదన్నారు.

పోలవరం బాధితులకు పరిహారం

పోలవరం నిర్వాసితులకు కొత్త భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లిస్తున్నట్లు మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు తెలిపారు. ఇప్పటివరకూ 1.02 లక్షల ఎకరాల సేకరణ పూర్తయిందని, మరో 60,508 ఎకరాలు సేకరించాల్సి ఉందని తెలిపారు. ఇందుకు రూ.32,500 కోట్లు అవసరమవుతుందని, ఎప్పటికప్పుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళుతున్నామన్నారు.

ఉగాది వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి):విళంబి నామ ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ నెల 18వ తేదీన అమరావతిలో రాష్ట్ర స్థాయి వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. దీనిపై మంగళవారం ఆ శాఖ కార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా సమీక్షించారు. ఆయా రంగాల్లో ఖ్యాతి గడించిన ప్రముఖులకు పురస్కారాలు అందజేస్తామన్నారు.

సీఈవో నరసింహారావును రిలీవ్ చేశాం:టీటీడీ

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి):ఎస్వీబీసీ చానల్ నిర్వహణ బాధ్యతలను మాజీ ఐఏఎస్ అధికారికి అప్పగించామని టీటీడీ ఈవో హైకోర్టుకు మంగళవారం నివేదించారు. గతంలో చానల్ సీఈవోగా ఉన్న ఏవీ నరసింహారావును రిలీవ్ చేశామని తెలిపారు. విజిలెన్స్ నివేదిక, చార్టెడ్ అకౌంటెంట్ అభిప్రాయం ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ అంశంపై దాఖలైన పిల్‌పై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, జస్టిస్ విజయలక్ష్మిలతో కూడిన ధర్మాసనం విచారించింది.

వాకపల్లి కేసులో స్పెషల్ పీపీగా సుంకర

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం జిల్లా వాకపల్లిలో గిరిజన మహిళలపై గ్రేహౌండ్స్ పోలీసులు అత్యాచారానికి పాల్పడిన కేసులో విజయవాడకు చెందిన న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్‌ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎస్‌పీపీ)గా నియమించాలని ఏపీ న్యాయ, హోంశాఖ ముఖ్య కార్యదర్శులను ఉమ్మడి హైకోర్టు ఆదేశించింది. విశాఖపట్నంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టులో ఈ కేసు విచారణ సమయంలో సహకరించేందుకు ఓ న్యాయవాదిని స్పెషల్ పీపీకి సహాయంగా తీసుకోవచ్చని స్పష్టం చేసింది. స్పెషల్ పీపీకి రోజుకు రూ.4 వేలు గౌరవ వేతనం, విజయవాడ నుంచి రానుపోను రెండో తరగతి ఏసీ రైలు చార్జీలు చెల్లించాలని, అలాగే విశాఖపట్నం ఐటీడీఏ, సర్క్యూల్ హౌస్‌లో వసతి కల్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈమేరకు న్యాయమూర్తి జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి, జస్టిస్ జి.శ్యామ్‌ప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఆదేశాలు జారీచేసింది.

అన్నివర్గాలకూ అండ: జగన్

బాపట్ల, మార్చి 13: అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటానని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా గుంటూరు జిల్లా బాపట్ల నియోజకవర్గంలో మంగళవారం రెండో రోజు పాదయాత్ర కొనసాగింది. బాపట్ల నుంచి ఈతేరు వరకు ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సీట్లలో ఏదో ఒకటి తమకు కేటాయించాలని ముస్లిం నాయకులు, నివాస గృహాలు, స్థలాలు ఇవ్వాలని, ఆర్థికాభివృద్ధికి సహకరించాలని దివ్యాంగులు కోరారు. పొలాల్లో పనిచేసే కూలీలను కలిసి..వారికి అండగా ఉంటానని చెప్పారు. మహిళలు జగన్‌ను కలిసి సెల్ఫీలు దిగారు.



బాపట్ల పట్టణంలో పాదయాత్ర చేస్తున్న జగన్

ఏపీ కనపడదా?

(మూడో పేజీ తరువాయి)

చేయాల్సిందేనంటూ మంగళవారం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై చంద్రబాబు సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయా అంశాలను గణాంకాలతో సహా వివరిస్తూ... కేంద్రంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వివరాలు ముఖ్యమంత్రి మాటల్లోనే...

ఇదేనా మీ వైఖరి...

బెంగళూరు మెట్రోకు రూ.17వేల కోట్లు, ముంబైలో బుల్లెట్ రైలుకు రూ.20వేల కోట్లు ఇచ్చారు. అహ్మదాబాద్‌లో మెట్రో ప్రాజెక్టుకు 10,773 కోట్లు కేటాయించారు. ఆర్థిక మిగులు ఉన్న అన్ని రాష్ట్రాలకు ఒకే బడ్జెట్‌లో అన్ని వేల కోట్లు ఇచ్చారు. కష్టాల్లో ఉన్న ఏపీలో రాజధాని నిర్మాణానికి ఇప్పటిదాకా ఇచ్చింది రూ.1500 కోట్లు! అమరావతి కోసం 40వేల కోట్ల విలువైన భూములిచ్చిన రైతుల పట్ల కేంద్రం వైఖరి ఇదేనా?

పుణ్యకాలం గడిచిపోయాకా?

ప్రత్యేక హోదా ఐదేళ్లు ఇస్తామని మోదీయే చెప్పారు. అది కూడా... వెంకయ్య నాయుడు వల్లే ప్రత్యేక హోదా వచ్చిందనీ అన్నారు. కానీ... ఇవ్వలేదు. హోదాకు బదులుగా ఇస్తామన్న ప్రత్యేక ప్యాకేజీ కింద ఈఏపీల ద్వారా ఏటా రూ.3,500కోట్ల చొప్పున ఐదేళ్లు రూ.17,500 కోట్ల వరకు రావాలి. నాలుగేళ్లయినా ఒక్క పైసా ఇవ్వలేదు. ఇప్పుడేదో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) పెట్టుకోండి. చెక్ రెడీగా ఉంది అంటే ఎలా కుదురుతుంది? ఐదేళ్లలో నాలుగేళ్ల సమయం గడిచాక ఇప్పుడేదో చేస్తామంటే ఎలా? 14వ ఆర్థికసంఘం ప్రత్యేక హోదా ఇవ్వొద్దని చెప్పిందన్నారు. కానీ, ఆ సంఘం అధ్యక్షుడు వైవీ రెడ్డి, సభ్యుడు గోవిందరావు... తాము కేంద్ర, రాష్ట్రాల మధ్య నిధుల పంపిణీ గురించి చెప్పామే తప్ప హోదా గురించి చెప్పలేదన్నారు.

రోడ్ల గురించి మాట్లాడొద్దు!

జాతీయ రహదారులతో రాష్ట్రానికి చాలా చేశాం అంటున్నారు. అవన్నీ పీపీపీలో, టోల్ వసూలు చేసే పద్ధతిలో ఇచ్చినవే. ఒకరకంగా చెప్పాలంటే వాటిద్వారా కేంద్రానికి రాష్ట్రమే సాయం చేసింది. దయచేసి ఇక వాటిగురించి మాట్లాడకండి! కాకినాడ వద్ద పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌తో కూడా కేంద్రానికే ఎక్కువ లాభం. కేవలం విదేశీ మారకద్రవ్యం ఆదానే రూ.6,500కోట్లు ఉంటుంది. పన్నుల రూపేణా మరింత వస్తుంది. రాజస్థాన్ ప్రభుత్వం ఇలాంటి ప్రాజెక్టుకే 12శాతమే వయబులిటీ గ్యాప్ ఫండ్ భరించింది. మాది కొత్త రాష్ట్రం. తొమ్మిది శాతమే ఇస్తామన్నాం. అమరావతిని అభివృద్ధి చేసినా కేంద్రానికి ఆదాయం లభిస్తుంది. హోదాలో పారిశ్రామిక రాయితీలు లేవని విష్ణుకుమార్ రాజు అంటున్నారు. హోదా కింద 90 శాతం నిధులు మాత్రమే వస్తాయని సింప్లిఫై చేయొద్దు. హోదా ఉన్న రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీలు ఇస్తున్నారు. 60ఏళ్ల పాటు తాను సంపాదించుకున్న ఆస్తులు పోతే ఆయన ఎలా ఫీలవుతారు? ఇప్పుడు రాష్ట్రం కూడా అదే అనుకుంటోంది! దుగరాజపట్నం పోర్టు, పెట్రో కెమికల్ కాంప్లెక్స్, కడప ఉక్కు కర్మాగారం, విశాఖ రైల్వేజోన్... వీటన్నింటిపై ఆరునెలల్లో నిర్ణయం తీసుకుని వేగంగా అమలు చేయాలని విభజన చట్టంలో ఉంది. కానీ... ఇన్నేళ్ల తర్వాత దుగరాజపట్నం సాధ్యం కాదని, ప్రత్యామ్నాయం చెప్పాలని అంటున్నారు. రైల్వేజోన్ కుదరదని సోమవారం ఒక అధికారి అన్నారు. ఇది ఆయన అన్నారా, లేక అనిపించారా?

లోటుపై తప్పుడు లెక్కలు

ఆర్థిక లోటు విషయంలో కేంద్రం తప్పుడు లెక్కలు వేసింది. రాష్ట్రం గవర్నర్ పాలనలో ఉన్నప్పుడు ఆర్థిక లోటు తేల్చేందుకు కేంద్ర అధికారులతో ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ రూ.16వేల కోట్లపైన ఆర్థిక లోటు ఉన్నట్లు నిర్ధారించింది. అప్పటికి నేను ఇంకా సీఎంను కూడా కాదు. తర్వాత తొలి ఏడాది రెవెన్యూలోటు ఇచ్చారు. కానీ, రెండో ఏడాది నుంచి వారి వైఖరి మారిపోయింది. లెక్కల్లో మతలబు మొదలుపెట్టారు. రుణమాఫీ, పింఛన్లు, విద్యుత్ బకాయిలు తీసేసి... ఇవ్వాల్సింది రూ.4098కోట్లే అన్నారు. ఇవ్వాల్సింది పోగా ఇక రూ.138కోట్లే అని తేల్చేశారు.

2019కైనా నీళ్లు ఇవ్వాలి కదా...

పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా చేపడతామని, పునరావాసం ఖర్చు ఎంతైనా భరిస్తామని యూపీఏ చివరి మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు. తర్వాత ఎన్డీయే ప్రభుత్వం కూడా పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా చేస్తామంది. 2014 ఏప్రిల్ ఒకటి కంటే ముందు ఈ ప్రాజెక్టుపై పెట్టిన ఖర్చు రాష్ట్రానిదే అంది. పోలవరం ద్వారా 2018కి నీళ్లిస్తామన్నాం. కానీ ఇప్పుడు 2019కైనా ఇవ్వాలి కదా! అలా చేయాలంటే పోలవరం డీపీఆర్-2ను వెంటనే ఆమోదించాలి. పారిశ్రామిక కారిడార్‌ను ఢిల్లీ-ముంబై కారిడార్‌లో 10వేల కోట్ల డాలర్ల పెట్టుబడులు వచ్చేలా అభివృద్ధి చేస్తున్నారు. ప్రాజెక్టు ఖర్చులో 49శాతం భరిస్తున్నారు. కానీ విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు ఏడీబీ రుణం ఇప్పించారు. నియోజకవర్గాల సంఖ్యను పెంచుతామని చట్టంలో పేర్కొన్నారు. ఇది అడిగితే రాజకీయ లబ్ధికోసమే అడుగుతున్నామని అంటారని... దీని గురించి పట్టించుకోలేదు. ప్రజలు గెలిపించేటప్పుడు అవి 175స్థానాలైనా, 225స్థానాలైనా ఒకటే.

యూసీలన్నీ పంపాం

యూసీలు పంపలేదని అంటున్నారు. అన్నింటికీ యూసీలు పంపాం. రాజధానికి ఇచ్చిన నిధులకు యూసీలు పంపాం. వెనుకబడిన జిల్లాలకు వచ్చిన వాటిలో రూ.946కోట్లకు యూసీలు పంపాం. యూసీలు పంపినా వీటికి ఈ ఏడాది ఖాతాలో వేసిన రూ.350 కోట్లు తిరిగి వెనక్కి తీసుకున్నారు. అదేమంటే ప్రధానమంత్రి కార్యాలయం అనుమతి లేదన్నారు. విజయవాడలో కనకదుర్గ ఫ్లైఓవర్ పనులను కాంట్రాక్టర్ సరిగా చేయడంలేదు. దాని వల్ల రాష్ట్రం పరువు పోతోంది. ఆ ప్రాజెక్టు కేంద్రం చేతిలో ఉండడం వల్ల రాష్ట్రం ఏమీచేయలేకపోతోంది.

విద్యాసంస్థలు ఇలాగైతే ఎప్పటికి?


విభజన చట్టం ప్రకారం రావాల్సిన ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలకు అరకొర నిధులే ఇస్తున్నారు. ఐఐటీకి ఇవ్వాల్సింది రూ.3,150కోట్లు ఇచ్చింది రూ.150కోట్లు. ఎన్ఐటీకి రూ.420కోట్లు రావాల్సి ఉండగా.. ఇచ్చింది రూ.114కోట్లు. ఐఐఎంకు రూ.691కోట్లకుగాను...రూ.85కోట్లు ఇచ్చారు. ఐఐఎస్ఈఆర్‌కు రూ.1610కోట్లకుగాను...రూ.10కోట్లు, ఎయిమ్స్‌కు 1618కోట్లకుగాను... 88కోట్లు కేటాయించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంపై ఇంకా చట్టమే చేయలేదు. గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.400కోట్లకు గాను రూ.10కోట్లు కేటాయించారు. కర్నూల్లో జరగాల్సిన ఐఐఐటీ తరగతులు కంచిలో జరుగుతున్నాయి. అరకొర నిధులు ఇస్తే ఎప్పటికి పూర్తవుతాయి? మరోవైపు 9, 10షెడ్యూళ్లలోని సంస్థల విభజన ఆలస్యం కావడంతో రూ.3,120కోట్ల ఆదాయం తెలంగాణకే వెళ్లిపోతోంది. తల్లిని చంపి బిడ్డను బతికించారని నాడు కాంగ్రెస్ విమర్శించిన మోదీ... తల్లికి న్యాయం చేయాలి.

అక్కడే న్యాయం జరగాలి!

సస్పెండ్ అయినా వెనక్కి తగ్గొద్దు

ఎంపీలకు చంద్రబాబు ఆదేశం

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సమన్యాయం లేకుండా విభజన చేసి పార్లమెంటులో ఏపీకి అన్యాయం చేశారని, అక్కడే న్యాయం జరగాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అప్పటిదాకా విశ్రమించరాదని టీడీపీ ఎంపీలకు సూచించారు. సోమవారం ఉదయం ఆయన ఢిల్లీలో ఉన్న పార్టీ ఎంపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్లమెంటులో ఎంపీలు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. "ప్రత్యేక హోదా తమ హక్కని... దానిని ఎందుకు ఇవ్వరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల గొంతు పార్లమెంటులో ప్రతిధ్వనించాలి. మన పోరాటం నిర్మాణాత్మకంగా జరగాలి. అభివృద్ధి ఆగిపోవద్దు. పార్లమెంటులో ఇతర పార్టీల ఎంపీలను సమన్వయం చేసుకొని కేంద్రంపై ఒత్తిడి పెంచాలి" అని తెలిపారు. ఎంపీలెవరూ సభకు గైర్హాజరు కారాదని, సస్పెండ్ చేస్తే పోరాటం మరింత ఉధృతం చేయాలని ఆదేశించారు.



ఆహా.. ఏం లాబీయింగ్!

(మూడో పేజీ తరువాయి)

పవర్‌ఫుల్ లాబీయింగ్! ఒకవైపు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రత్యేక హోదా ఇచ్చే శక్తి మోదీకే ఉందంటారు. ఆయనే చేయగలరంటారు. మరోవైపు అవిశ్వాసం పెడతామంటారు. దానిపై మా పార్టీ ఎంపీలు సంతకాలు చేయాలంటారు. ఇలా చేయడమంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదడం లాంటిదే. తప్పులు చేసినవారికి అధికారం దగ్గర స్వేచ్ఛ ఇవ్వకూడదు. కేసుల్లో ఉన్న వారు ప్రధాని కార్యాలయానికి ఎలా దగ్గరయ్యారు? ప్రత్యేక హోదాపై రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలకు లేని విశ్వాసం వైసీపీకి ఎలా ఉంది? ఇలాంటి కుట్రలతో ప్రజలను మోసం చేయలేరు. కుట్రలు చేసినవారు శాశ్వతంగా నష్టపోతారు. (మంగళవారం ఉదయం ఎంపీలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లోనూ ఇదే విషయాన్ని సీఎం ప్రస్తావించారు. అప్పుడేమన్నారంటే...) ఆర్థిక నేరగాళ్లు ప్రధానిని కలవడం ఎక్కడైనా ఉందా?11 కేసుల్లో ఏ2గా ఉన్న నిందితుడు ప్రధాని కార్యాలయం చుట్టూ ప్రదక్షిణాలు చేయడం ఎలాంటి సంకేతాలు పంపిస్తోంది? వైసీపీ నేతలు నాటకాల్లో ఆరితేరిపోయారు. రాష్ట్రం పేరు చెప్పి ఢిల్లీలో తమ కేసుల కోసం రాయబారాలు చేసుకుంటున్నారు. వారిని ప్రజలు ఛీకొట్టే రోజు దగ్గర్లోనే ఉంది!

బాబు-మోదీ జోడీ చేస్తుందన్నారు

రాజధాని కోసం 40వేల కోట్ల విలువైన 33వేల ఎకరాలను రైతులు ఇచ్చారు. బాధ్యత కలిగిన ప్రభుత్వాలుగా మనం ఇచ్చేది రూ.1500 కోట్లా? బాగా ఆదాయం ఉండే రాష్ట్రాల్లో మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చినంత కూడా ఇవ్వలేదు. మోదీ అమరావతి శంకుస్థాపనకు వచ్చినప్పుడు.. విభజన చట్టాన్ని బాబు-మోదీ జోడీ సంపూర్ణంగా అమలుచేస్తుంది అని ఆయనే అన్నారు. ప్రధాని ఆలోచించాలి. నేను మోదీకి, బీజేపీకి చెప్పడం లేదు. కేంద్రానికి చెప్తున్నా. అమరావతిని 'డ్రీమ్ సిటీ' అంటూ బీజేపీ వాళ్లే హేళనగా మాట్లాడుతున్నారు. ప్రపంచానికి తెలుగోడి సత్తా చూపించేలా అమరావతి నిర్మిస్తాం.

బాబు కంటి తడి.. రాజధాని అమరావతి గురించి మాట్లాడుతున్నప్పుడు చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. 'ఇంత పెద్ద నగరాన్ని నిర్మించాలని అంటే... సాయం చేయకుండా డ్రీమ్ సిటీ అంటారా? రైతుల త్యాగాలను అవమానపరుస్తారా?' అంటూ గద్గద స్వరంతో అన్నారు. ఈ సమయంలో ఆయన కంట తడి కనిపించింది.

జనంలోకి జనసైన్యం!

నేడు జనసేన పార్టీ ఆవిర్భావ మహా సభ

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జనంలోకి జనసైన్యం వస్తోంది. జనసేన పార్టీకి దశా దిశా వెల్లడించేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సిద్ధమయ్యారు. బుధవారం గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ప్రాంతంలోని కాజా వద్ద నిర్వహిస్తున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభా వేదిక తుది మెరుగులు దిద్దుకొంది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన దిశగా తెలుగు ప్రజలు కదులుతున్న తరుణంలో, జరుగుతున్న ఈ బహిరంగ సభను భారీ సక్సెస్ చేసేందుకు ఆ పార్టీ శ్రేణులు నడుం బిగించాయి. ఈ సభకు భారీ ఎత్తున జనసమీకరణ చేపట్టాయి. దీనికోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేశాయి. సభా వేదిక ఏర్పాట్లు, సభలో ప్రస్తావనకు వచ్చే అంశాలపై మంగళవారం విజయవాడలో ముఖ్యనేతలతో పవన్ సమీక్ష నిర్వహించారు. అనంతరం సభా వేదికను ఆయన పరిశీలించారు. మరో పదివేల మందికి సరిపోయేలా వేదిక వద్ద ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఇదే తొలి ఆవిర్భావ సభ..

నిజానికి, జనసేన ఏర్పడిన నాటి నుంచీ, ఆవిర్భావ సభల జోలికి ఆ పార్టీ వెళ్లలేదు. రాష్ట్ర విభజన సమయంలోనూ.. ఆ తర్వాతా రాష్ట్ర ప్రజల సమస్యలపై కేంద్రం నిర్లక్ష్యంపై తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు జనసేనాని పలు సభలను నిర్వహించారు. జాతీయ భావాలను వ్యక్తం చేస్తూనే.. దక్షిణాది రాష్ట్రాలపై ఉత్తరాది నిర్లక్ష్యం చూపుతోందంటూ పలు సందర్భాల్లోనూ.. పలు వేదికల్లోనూ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ వస్తున్నారు. 2018-19 కేంద్ర బడ్జెట్ తీరుపై తెలుగు ప్రజలు మండిపడుతున్నారు. ఈ బడ్జెట్‌తో రాష్ట్ర విభజన గాయాల నుంచి కోలుకోని ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రానికి మట్టి, నీళ్లు తప్ప ఏమీ ఇవ్వని ప్రధాని మోదీ సర్కారుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సోమవారం శాసనసభలో తెలుగు ప్రజల మనోభావాలకు గొంతుకగా మారారు. రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకపోగా.. దెబ్బ మీద దెబ్బ కొడుతున్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తూ వస్తోంది. ప్రత్యేక హోదా ఇవ్వబోమని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కుండ బద్దలు కొట్టారు. ప్రజల సెంటిమెంటును చూసి పథకాలు అమలు చేయలేమని స్పష్టం చేశారు. జైట్లీ చేసిన ప్రసంగంతో రాష్ట్ర ప్రజల్లో ఆవేశం కట్టలు తెంచుకొంది. ఇంతటితో చాలదన్నట్లుగా ఉత్తరాంధ్ర వాసులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్న రైల్వే జోన్ అంశంపైనా కేంద్రం నీళ్లు చల్లేసింది. ఈ నేపథ్యంలో జరుగుతున్న జనసేన మహా సభ వేదికగా, పవన్ కల్యాణ్ తన పార్టీ దిశా దశ వివరించనున్నారు.



ఆవిర్భావ సభకు సిద్ధమైన ప్రాంగణం

వైఖరి తేలే వేదిక!

పవన్ తన భావజాలం, సిద్ధాంతం, ప్రజా సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో అనుసరించబోయే కార్యాచరణను వెల్లడిస్తారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం జిల్లా నుంచి పోటీ చేస్తానని ఇప్పటికే పవన్ ప్రకటించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తన రాజకీయ కార్యాచరణ ఏమిటనేది ఇప్పుడు ఆయన స్పష్టత ఇవ్వాల్సిన సమయం వచ్చింది. ఇదే సమయంలో పార్టీలోని 40,000 మంది క్రియాశీల యువ కార్యకర్తలతోపాటు..సీనియర్ నేతల సేవలనూ వినియోగించుకుంటామని చెప్పడం ద్వారా తన పార్టీ స్వరూపం ఎలా ఉండబోతుందో స్పష్టం చేశారు. బుధవారం నాటి సభలో రాష్ట్రం పట్ల కేంద్రం చూపిస్తోన్న వివక్షతోపాటు .. రాజకీయ పక్షాల వైఖరిపైనా పవన్ మాట్లాడతారని పార్టీ వర్గాలు వివరించాయి. తానెవరితోనూ వ్యక్తిగతంగా శత్రుత్వం పెట్టుకోనని చెబుతూనే .. ప్రజా సమస్యలపై మాత్రం ఎంతటివారినైనా నిలదీస్తానని చెప్పడం ద్వారా.. తన వైఖరేంటో పవన్ కుండబద్దలుకొట్టారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటనతో ముందుకొచ్చిన మూడో ప్రత్యామ్నాయం ప్రతిపాదనను ఇప్పటికే పవన్ స్వాగతించారు. ఈ నేపథ్యంలో మరో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేనను తీర్చిదిద్దడంపై తన ఆలోచనలను సభావేదికగా పంచుకొంటారని అంటున్నాయి.

జనసేన ఆవిర్భావ సభ కోసం పోలీస్ శాఖ అందిస్తున్న భద్రత, తీసుకుంటున్న జాగ్రత్తల పట్ల జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ సంతృప్తి వ్యక్తం చేశారు. డీజీపీ మాలకొండయ్యకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయనకు మంగళవారం లేఖ రాశారు. సభ పూర్తయ్యేవరకు తన వ్యక్తిగత భద్రతను కొనసాగించాలని అందులో కోరారు.

కృష్ణారావు ఆధ్వర్యంలో 16కిలోమీటర్ల పాదయాత్ర

'నోవా' విద్యా సంస్థల అధినేత ముత్తంశెట్టి కృష్ణారావు ఆధ్వర్యంలో బుధవారం 16 కిలోమీటర్ల మేర పాదయాత్ర జరగనుంది. తడేపల్లి నుంచి కాజాలోని ఆవిర్భావ సభ వేదిక దాకా ఈ యాత్ర సాగుతుంది. రాష్ట్ర లోటు బడ్జెట్ రూ. 16,000 కోట్లు అనేది గుర్తు చేస్తూ... ఆయన 16 కిలోమీటర్ల దూరం నడవనున్నారు.

సాఫీగా ఇంటర్ పరీక్షలు

ప్రిన్సిపల్ సెక్రటరీ ఉదయలక్ష్మి

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు సాఫీగా సాగుతున్నాయని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ బీ ఉదయలక్ష్మి తెలిపారు. వెలగపూడి సచివాలయంలో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలను సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తుండడం వల్ల ఎలాంటి అవాంతరాల్లేకుండా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 10.26 లక్షల మంది పరీక్షలు రాస్తున్నారని అందులో 5.16 లక్షల మంది ఫస్ట్ ఇయర్, 5.10 లక్షల మంది సెకండియర్ విద్యార్థులు ఉన్నారని చెప్పారు. మాల్ ప్రాక్టీస్‌కు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని ఉదయలక్ష్మి అన్నారు. ఈనెల 15న ప్రధాన పరీక్షలు ముగుస్తాయని, వృత్తివిద్య, బ్రిడ్జి కోర్సుల వారికి మాత్రం 19 వరకు జరుగుతాయని తెలిపారు. ఇక ఫలితాలను త్వరగా విడుదల చేసేందుకు ఇప్పటికే స్పాట్ వాల్యూయేషన్ ప్రారంభించామని చెప్పారు.



ఒక పనైపోయిందోచ్!

ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. 'హమ్మయ్య' అంటూ విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. ఆనందంగా కేకలు వేశారు. సెలవుల్లో సొంత ఊరికి బయలుదేరిన మిత్రులకు భావోద్వేగంతో వీడ్కోలు పలికారు.

రేపటి నుంచి టెన్త్ పరీక్షలు

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పబ్లిక్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 నుంచి 12:15 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయి. వీటికి రాష్ట్రవ్యాప్తంగా 6,17,484 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో 6,08,190 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా... 9,294 మంది ప్రైవేట్ విద్యార్థులు ఉన్నారు. పరీక్షలు రాసే వారిలో 6,15,650 మంది ఎస్ఎస్‌సీ, 1834 మంది ఓఎస్ఎస్‌సీ విద్యార్థులు ఉన్నారు. ఈ పరీక్షల కోసం 2,834 సెంటర్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలను సులభంగా గుర్తించేందుకు పాఠశాల విద్యాశాఖ ఎస్ఎస్‌సీ-2018 మొబైల్ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించింది. సెంటర్, సెంటర్ కోడ్, సెంటర్ పేరును టైప్ చేయడం ద్వారా విద్యార్థులు సెంటర్ ఉన్న ప్రాంతాన్ని గుర్తించవచ్చు. గూగుల్ మ్యాప్ ద్వారా ఈ అప్లికేషన్‌ను వినియోగించుకోవచ్చు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ నియంత్రణ చర్యల్లో భాగంగా 156 ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. విజయవాడలోని డైరెక్టర్ కార్యాలయం, డీఈవో కార్యాలయాల్లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు.




విజయవాడలో ఇంటర్ విద్యార్థినుల ఆనందం

ఇంత నిర్లక్ష్యమా?

▸ శాసనసభలో ప్రత్యేక తీర్మానం

కేంద్రం వైఖరిని నిరసిస్తూ, రాష్ట్రానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీలో చేసిన తీర్మానం సారాంశం ఇది... "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని అంశాలు, ఆనాటి ప్రధాని ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యం, వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్ర శాసనసభ తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర విభజన అశాస్త్రీయంగా జరిగింది. నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం చేసింది. ఆస్తులు, అప్పుల విభజనలో, విద్యుత్ పంపిణీలో, పన్నుల వసూళ్లు - తిరిగి చెల్లింపుల్లో మిక్కిలి నష్టం జరిగింది. విభజన బిల్లు రాజ్యసభలో ఆమోదింప జేయడానికి ఆనాటి ప్రధాని ఆరు హామీలతో కూడిన ప్రకటన చేశారు. అందులో ముఖ్యమైనవి... ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రెవెన్యూ లోటు భర్తీ, బుందేల్‌ఖండ్ తరహాలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక సాయం! రాజధాని నిర్మాణానికి ఆర్థిక సాయం, రైల్వేజోన్, ఉక్కు కర్మాగారం, ఓడరేవు, పెట్రో కెమికల్ పరిశ్రమ రావాలి. నియోజకవర్గాల సంఖ్య పెరగాలి. అనేక విద్యా, పరిశోధన సంస్థలు ప్రారంభించాలి. ఉమ్మడి సంస్థల విభజన పూర్తి కావాలి. ఇప్పుడు రైల్వే జోన్ ఇవ్వడం కుదరదంటున్నారు. ఉక్కు కర్మాగారం లాభసాటి కాదంటున్నారు. ఓడ రేవుకు అభ్యంతరాలు పెడుతూ తాత్సారం చేస్తున్నారు. పెట్రో కెమికల్ పరిశ్రమకు రూ.ఐదు వేల కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్ రాష్ట్రం భరించాలంటున్నారు. విద్యా సంస్థల పురోగతి మందగమనంగా ఉంది. నియోజకవర్గాల పునర్విభజన ఊసే లేదు. విజయవాడ, గుంటూరు పట్టణాలకు డ్రైనేజీ కోసం ఇచ్చిన డబ్బు కూడా రాజధానికి ఇచ్చినట్లు చూపిస్తున్నారు. యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇచ్చినా ఇవ్వలేదన్నట్లు ప్రకటనలిచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సాయం నామమాత్రంగా ఉంది. రాష్ట్రం పట్ల కేంద్రం అవలంబిస్తున్న ఈ నిర్లక్ష్య ధోరణిని శాసనసభ తీవ్రంగా ఖండిస్తోంది. పోలవరానికి అందాల్సిన సాయం మందగించడం దురదృష్టకరం. ఈ ప్రాజెక్టుపై రాష్ట్రం ఖర్చు చేసిన రూ.2500 కోట్ల మొత్తం కేంద్రం నుంచి ఇంకా రావాల్సి ఉంది. 14వ ఆర్థిక సంఘం సిఫారసుల దరిమిలా ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదని, ఇప్పుడు హోదా కలిగి ఉన్న రాష్ట్రాలకు కూడా కొనసాగించబోమనీ కేంద్రం చెప్పింది. దీనికి సమాన ప్రయోజనాలు కలిగించే ప్రత్యేక సహాయాన్ని ఇస్తామన్నారు. కానీ రావాల్సిన నిధులు పెద్దగా రాకపోగా, ప్రత్యేక హోదా రాష్ట్రాలకు పన్ను రాయితీలు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు కొనసాగిస్తున్నారు. 14వ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇవ్వద్దంటూ ఎక్కడా చెప్పలేదనీ ఆ సంఘం అధ్యక్షుడు, సభ్యులు బహిరంగంగా చెప్పారు. అలాంటప్పుడు ఏపీకి ఎందుకు హోదా నిరాకరిస్తున్నారని కేంద్రాన్ని శాసనసభ ప్రశ్నిస్తోంది. రాష్ట్రానికి చట్టపరంగా దక్కాల్సిన అంశాల పట్ల కేంద్రంలో బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న వారు హేళనగా మాట్లాడడాన్ని శాసనసభ తీవ్రంగా పరిగణిస్తోంది. కేంద్రానికి రాష్ట్రం పట్ల బాధ్యత ఉంది. రాష్ట్రం నిలదొక్కుకుని, దక్షిణ భారతంలోని ఇతర రాష్ట్రాలతో సమానంగా ఎదిగేవరకూ చేయూత అందించాలి. చట్టంలో లేనివీ, పార్లమెంటు సాక్షిగా ప్రధాని ఇచ్చిన హామీల్లో లేనివీ మేం అడగడం లేదు. ఏపీవి చట్టబద్ధమైన డిమాండ్లనీ, న్యాయమైన కోరికలనీ కేంద్రం గుర్తించి వ్యవహరించాలని కోరుతూ శాసనసభ తీర్మానం చేస్తోంది!"



జగన్‌తో రహస్య ఒప్పందాల్లేవు

▸ హోదా వస్తుందో లేదో చెప్పలేను

▸ రైల్వే జోన్ రాదని ఎవరు చెప్పారు?

▸ తెచ్చే బాధ్యత బీజేపీదే: విష్ణుకుమార్‌రాజు



అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌తో తమకు రహస్య ఒప్పందాలేవీ లేవని బీజేపీ శాసనసభాపక్షనేత విష్ణుకుమార్‌రాజు చెప్పారు. మంగళవారం అసెంబ్లీలో ప్రత్యేక హోదా, విభజన హామీలపై చర్చ సందర్భంగాను, మీడియా పాయింట్ వద్ద, ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడారు. 'జగన్‌తో పబ్లిక్‌గా గానీ, రహస్యంగా గానీ మేమెలాంటి సంప్రదింపులూ జరపలేదు. అలాంటివి ఉంటే తప్పకుండా చెబుతాం. ప్రత్యేక హోదాపై అవగాహన లేకుండానే ప్రస్తుత పరిస్థితుల్లో హోదా వస్తుందో రాదో చెప్పలేను. రైల్వే జోన్ రాదని ఎవరు చెప్పారు? మా పార్టీ తరఫు నుంచి ఎవరూ చెప్పలేదు. రైల్వే అధికారుల కమిటీ పరిశీలించి, సాంకేతికంగా సాధ్యం కాదని నివేదిక ఇచ్చింది. అయితే దీనిపై రాజకీయ నిర్ణయం తీసుకోవలసిఉంది. అధికారుల మాటలు పట్టించుకోవాల్సిన అవసరంలేదు. ఇతర రాష్ట్రాలతో చర్చించి వారికి ఇబ్బంది కలగకుండా నిర్ణయం తీసుకోవాలి. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ వచ్చి తీరుతుంది. తెచ్చే బాధ్యత మాదే. త్వరలో కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకుంటుంది' అని స్పష్టం చేశారు. రెవెన్యూ లోటు రూ.16078 కోట్లని రాష్ట్ర ప్రభుత్వం లెక్కిస్తే అందులో రుణమాఫీ, పెన్షన్, డిస్కంలకు చేసిన వ్యయం ఉందని.. అన్నీ కలిపి రూ.4117 కోట్లు మాత్రమే రెవెన్యూ లోటుగా ఉందని కేంద్రం చెప్పిందని అన్నారు. తానైతే రూ.20 వేల కోట్లకు రెవెన్యూలోటుగా ప్రతిపాదనలు ఇచ్చేవాడినని... అప్పుడు మరిన్ని నిధులు వచ్చేవని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కేంద్రం డబ్బులు ఇవ్వకుండానే రెండంకెల వృద్ధి రాష్ట్రంలో ఎలా జరిగిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల రోడ్లు ఎక్కడున్నాయని ప్రశ్నిస్తున్నారని, ప్రత్తిపాడు-కాకినాడ, విశాఖపట్నం-నర్సన్నపేట ఆరులైన్ల జాతీయ రహదారి విస్తరణతో పాటు రాష్ట్రంలో పలు రహదారుల విస్తరణ జరగడం లేదా అని అడిగారు.సమైక్యాంధ్ర ఉద్యమంలో ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ఎంతో నష్టపోయారని.. రాజకీయ లబ్ధి కోసమే మరోసారి ప్రత్యేక హోదా పేరుతో ఎన్జీవోలను, ఉద్యోగులను, ప్రజలను, విద్యార్థులను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.

2019లో ఓట్ల కోసం టీడీపీ యూటర్న్ తీసుకుని.. ప్రజలను రెచ్చగొట్టి రోడ్లపైకి తీసుకురావాలని చూస్తోందన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మరో బీజేపీ సభ్యుడు ఆకుల సత్యనారాయణ చెప్పారు. చట్టపరంగా రాష్ట్రానికి రావలసిన నిధులన్నీ వస్తాయన్నారు. రైల్వే బోర్డు, సాంకేతిక కమిటీ నివేదికతో పని లేదన్నారు.

సీఎం నిజాలను వక్రీకరించారు

▸ కేంద్రంపై తీవ్ర పదజాలం తగదు: మాధవ్

విజయవాడ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం సభలో చేసిన ప్రసంగంలో నిజాలను వక్రీకరించారని బీజేపీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. దీనిని తాము తీవ్రంగా ఆక్షేపిస్తున్నామని చెప్పారు. మంగళవారం విజయవాడలో విలేకరుల సమావేశంలో పార్టీ మీడియా సమన్వయ కర్త దిలీప్‌తో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్రమే దోషి అంటూ తీవ్ర పదజాలాన్ని వినియోగించడం సీఎంకు తగదన్నారు. ఆయన ప్రసంగం చూస్తే మిత్రపక్షం అంటూనే బీజేపీతో ప్రత్యక్ష యుద్ధానికి దిగినట్లుగా ఉందని చెప్పారు. సమైక్యంగా రాష్ట్రం ఉండదని తెలిసినా నాటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి సమైక్య ఉద్యమాన్ని వెనుకుండి నడిపించారని, ఇప్పుడు చంద్రబాబు ఉద్యోగ సంఘాలను, ఇతరత్రా వ్యవస్థలను మేనేజ్ చేసి ప్రత్యేక హోదా కోసం ఎన్‌జీవో నేత అశోక్ బాబు ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రదర్శనలు చేయించడమేంటని ప్రశ్నించారు. కియ సంస్థ మేకిన్ ఇండియాలో భాగంగా వచ్చిందే తప్ప బాబును చూసి కాదన్నారు. ప్రత్యేక హోదా ప్రజల సెంటిమెంట్‌గా మారిందని, దీనిని బీజేపీ గౌరవిస్తుందా లేదా అన్న ప్రశ్నకు.. హోదా అనేది పేరు మాత్రమేనని, దానికంటే ఎక్కువ నిధులు ఇచ్చాం.. ఇస్తున్నాం.. ఇక ముందూ ఇస్తాం' అని బదులిచ్చారు.

ఏపీకి అన్యాయం జరిగితే..

తిరుగుబాటే!

కౌరవులు, పాండవులు కలిపితే 105 మందే.. 18 కోట్ల మంది తెలుగువారు తిరగబడతారు

▸ కేంద్రానికి విప్ కూన రవి హెచ్చరిక

▸ విభజన హామీ అమలుపై అసెంబ్లీలో చర్చ

▸ మోదీ సర్కారు తీరుపై టీడీపీ ఎమ్మెల్యేల ఫైర్



అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ప్రత్యేకహోదా, విభజన హామీల విషయంలో కేంద్రం అనుసరిస్తున్న వైఖరిపై టీడీపీ శాసనసభ్యులు అసెంబ్లీలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విభజన హామీలపై శాసనసభలో మంగళవారం చర్చ జరిగింది. ఈ చర్చలో మొదట ప్రసంగించిన ప్రభుత్వ విప్ కూన రవికుమార్ మాట్లాడుతూ..'ప్రత్యేక హోదా రాష్ట్ర ప్రజలకు సెంటిమెంట్‌గా మారింది. మహాభారతంలో కౌరవులు 100 మంది, పాండవులు 5 మందే అయినా వారిపై ఎవరైనా యుద్ధానికి వస్తే తాము 105 మందిమని చెబుతారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో 8 కోట్ల మంది తెలుగువారిని విభజించారు. ఏపీకి అన్యాయం జరిగితే మాత్రం ప్రపంచవ్యాప్తంగా ఉన్న 18 కోట్ల మంది తెలుగువారు ఒక్కటై కేంద్రంపై తిరగబడతారు' అని హెచ్చరించారు. విభజన హామీలను నెరవేర్చాలని సీఎం చంద్రబాబు 29 సార్లు ప్రధాని, కేంద్రమంత్రులు చుట్టూ తిరిగినా కేంద్రానికి కనికరం కలగలేదన్నారు. ఏపీలోని వెనుకబడిన జిల్లాలకు రూ.350 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం, ఈ విషయం ప్రధాని కార్యాలయానికి తెలియదని మళ్లీ వెనక్కి తీసేసుకున్న ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. విభజన చట్టంలో ఏపీకి 11 జాతీయ సంస్థలను ఏర్పాటు చేయాలని ఉండగా..వీటికి రూ.9,654 కోట్ల నిధులు ఇవ్వాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకూ 9 సంస్థలనే కేటాయించి రూ.680 కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. అదేసమయంలో ఏపీ ప్రభుత్వం 9 జాతీయ సంస్థల ఏర్పాటుకు రూ.11,182 కోట్లు విలువ చేసే భూములు కేటాయించిందని వివరించారు. దీనిపై బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు స్పందించారు. ఆ భూములు మొత్తం కేంద్రానికి, ఢిల్లీ ప్రభుత్వానికి ఇచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని విద్యార్థుల సదుపాయాల కోసం కేటాయించారని చెప్పారు. దీనికి కూడా రవికుమార్ బదులిచ్చారు. మీరు ఎప్పుడో నిధులు ఇస్తారని వేల కోట్లు విలువ చేసే భూములు ఇప్పటి నుంచే ఇవ్వాలా అని ప్రశ్నించారు.

రాజధానికి ఇవ్వరా..

ఇతర రాష్ట్రాల్లో విగ్రహాలు పెట్టేందుకు ఇస్తున్న నిధులు కూడా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి ఇవ్వడం లేదని పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత విమర్శించారు. రూ.3.25లక్షల కోట్లకు రూ.12వేల కోట్లు ఇచ్చారని తెలిపారు.



ఎవడబ్బ సొమ్మూ అవసరం లేదు

రైల్వే జోన్ రాష్ట్రానికి ఇచ్చి తీరాల్సిందేనని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు. ఎవడబ్బ సొమ్మూ తమకు అవసరం లేదని, ఇవ్వాల్సినవే అడుగుతున్నామని ఆయన పేర్కొన్నారు. కేవలం రూ.12,500కోట్లు ఇచ్చి బీజేపీ సభ్యులు ఏదో పొడిచేశాం అన్నట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదా 5 కోట్ల మంది ప్రజల హక్కు అని, కేంద్రం కచ్చితంగా ఇవ్వాలని కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా అన్నారు. ఢిల్లీ తరహా రాజధాని కడతామని చెప్పి చివరికి మట్టి, నీరు కొట్టిపోయారని వ్యాఖ్యానించారు. విభజన హామీల అమలుపై జరిగిన చర్చలో చాంద్‌బాషా హిందీలో మాట్లాడారు. ఇక్కడి భాష మోదీకి అర్థమవ్వాలని తాను హిందీలో మాట్లాడాలని నిర్ణయించుకున్నట్లు ఆయన సభలో చెప్పారు. తిరుపతి సభలో తల్లిని చంపి బిడ్డను తీశారని అప్పట్లో మోదీ అన్నారని, ఈ నాలుగేళ్లలో ఆ తల్లికి ఏం చేశారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ప్రశ్నించారు. రాయలసీమ డిక్లరేషన్ చేసిన బీజేపీకి నిజంగా అంత ప్రేమ ఉంటే అమరావతిని దేశ రెండో రాజధానిగా ప్రకటించి, సుప్రీంకోర్టు బెంచ్‌ను కర్నూలులో ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు.

వేతన బకాయిల పోటు రాష్ట్రానిదే!

▸ లోటులో భర్తీ చేయలేం.. రెవెన్యూ లోటు 4117 కోట్లే

▸ కేవీపీ ప్రశ్నకు కేంద్రం జవాబు

న్యూఢిల్లీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వమన్నాక ఉద్యోగుల సంక్షేమం చూడాలి! పరిస్థితులకు అనుగుణంగా వారి జీత భత్యాలూ పెంచాలి. గత వేతన సవరణ సంఘం (పీఆర్సీ) సిఫారసుల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 42 శాతం ఫిట్‌మెంట్ లభించింది. కానీ... కేంద్రం మాత్రం రాష్ట్ర ఉద్యోగుల జీతాలు పెంచడమే తప్పు అనే వైఖరిని ప్రదర్శిస్తోంది. విభజన చట్టం ప్రకారం భర్తీ చేయాల్సిన రెవెన్యూ లోటులో ఉద్యోగులకు చెల్లించిన పీఆర్సీ బకాయిల మొత్తాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. ఈ విషయాన్ని మంగళవారం పార్లమెంటులో కేంద్రం లిఖితపూర్వకంగా మరోసారి తెలిపింది. "పీఆర్సీ సిఫారసుల మేరకు బకాయిల చెల్లింపును రెవెన్యూ లోటు కింద పరిగణించి, ఆ వ్యయాన్ని రాష్ట్రానికి చెల్లించలేం" అని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పొన్ రాధాకృష్ణన్ వెల్లడించారు. రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్ర రావు అడిగిన ప్రశ్నకు ఈ మేరకు మంగళవారం ఆయన లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. "2014 జూన్ 2 నుంచి 2015 మార్చి 31 వరకు రాష్ట్ర రెవెన్యూ లోటు రూ. 16078.76 కోట్లు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెబుతోంది. ఆ కాలంలో రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 46(2)(1) నిబంధన మేరకు రెవెన్యూ లోటు రూ.4117.89 కోట్లు ఉంటుందని కేంద్ర ప్రభుత్వ లెక్కల్లో తేలింది." అని కేంద్ర మంత్రి వివరించారు.

విద్యుత్తు వివాదాల పరిష్కార కమిటీ రద్దు

▸ నివేదికపై తెలంగాణ సంతకం చేయలేదు: ఆర్కే సింగ్

విభజన అనంతరం ఏపీ, తెలంగాణ మధ్య తలెత్తిన విద్యుత్తు వివాదాల పరిష్కారానికి ఏర్పాటు చేసిన కమిటీని రద్దు చేసినట్లు కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రి ఆర్కే సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో ఎంపీ ఎంఏ ఖాన్ అడిగిన ఓ ప్రశ్నకు ఆయన మంగళవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్తు విషయంలో కేంద్ర ఉత్పత్తి స్టేషన్ల నుంచి విద్యుత్తు, పునరుత్పాదక వనరుల కేటాయింపులతో పాటు వివిధ అంశాల్లో రెండు రాష్ట్రాల మధ్య అనేక వివాదాలు తలెత్తాయని పేర్కొన్నారు. వీటి పరిష్కారానికి కేంద్ర విద్యుత్తు సంస్థ చైర్మన్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ అధికారులు, పోసోకో సంస్థ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు సభ్యులుగా ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు.

'కాకినాడ సోలార్' గడువు ముగిసింది: కేంద్రం

కాకినాడను సోలార్ సిటీగా అభివృద్ధి చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించామని కేంద్ర పునరుత్పాదక వనరులు, విద్యుత్తు శాఖ మంత్రి ఆర్కే సింగ్ వెల్లడించారు. అయితే, రాష్ట్ర పునరుత్పాదక అభివృద్ధి కార్పొరేషన్ నుంచి ప్రతిపాదనలు రానందువల్ల దానికి నిధులు విడుదల చేయలేకపోయామని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన మంగళవారం సమాధానం ఇచ్చారు. 12వ ప్రణాళిక కాలం మార్చి 2017తో ముగిసినందున ఈ పథకానికి ఇకపై నిధుల మంజూరు ఉండబోదని తెలిపారు.

అమరావతి వేదికగా.. హోదా కోసం దీక్ష

▸ ఇంకా కేంద్రంతో ఉంటే సమాధే: సాధన సమితి

విజయవాడ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదాకోసం అమరావతి వేదికగా త్వరలో దీక్ష చేపట్టనున్నట్టు హోదా సాధనసమితి నాయకుడు, సినీ హీరో శివాజీ వెల్లడించారు. దీనిపై త్వరలో తేదీలు ప్రకటిస్తానని విజయవాడలో చెప్పారు. విభజన గాయంపై కేంద్రం తీరును ధైర్యంచేసి, ఎండగట్టిన కేసీఆర్‌ను అభినందించలేకుండా ఉండలేకపోతున్నామని ఆంధ్రా మేధావుల ఫోరం నేత చలసాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రత్యేకహోదా కోసం సీఎం చంద్రబాబు చేస్తున్న పోరాటం పరిపూర్ణం కావాలంటే ఎన్‌డీఏ నుంచీ తక్షణం బయటకు రావాలని సీపీఐ కార్యదర్శి రామకృష్ణ అన్నారు.

కేంద్రంపై అవిశ్వాసానికి మద్దతు: సీపీఎం

ఒంగోలు క్రైం, మార్చి 13 : మోదీ ప్రభుత్వంపై పార్లమెంట్‌లో వైసీపీ పెట్టే అవిశ్వాస తీర్మానానికి సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు ఒంగోలులో అన్నారు. టీడీపీ ఎన్‌డీఏలోనే కొనసాగుతూ దొంగనాటకం ఆడుతోందని మధు విమర్శించారు.

ఒక్క క్లిప్పింగు చూపిస్తే రాజీనామా చేస్తా

▸ మోదీని ఒక్కసారైనా నిలదీశారా?

▸ జగన్‌పై ఎస్వీ మోహన్‌రెడ్డి ఆగ్రహం

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదాపై వైసీపీ నాయకులు రాష్ట్రంలో, ఢిల్లీలో ధర్నాలు చేస్తున్నా.. ప్రధాని మోదీపై జగన్ ఒక్కసారికూడా ఎందుకు మాట్లాడడం లేదని కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రత్యేక హోదాపై మోదీని జగన్ నిలదీసినట్లు ఒక్క క్లిప్పింగు చూపించినా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. లోపల కాళ్లు పట్టుకుని బయట వీరోచిత పోరాటాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హోదా ఇచ్చే అధికారం ప్రధానికి ఉంటుంది తప్ప సీఎంకు ఉండదనే ఇంగిత జ్ఞానం కూడా వైసీపీ నాయకులకు లేదని మండిపడ్డారు. మంగళవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రాయలసీమకు కేంద్రాన్ని రూ.14 వేల కోట్లు అడిగితే రూ.400 కోట్లు ఇచ్చి సిగ్గులేకుండా రాయలసీమ డిక్లరేషన్ చేశారని వ్యాఖ్యానించారు. 20 కుర్చీలు, నాలుగు టేబుళ్లు వేసుకునే పార్టీ ఆఫీసునే నాలుగేళ్లుగా వైసీపీ కట్టలేకపోయిందని, అలాంటిది రాత్రికిరాత్రి పరిశ్రమలు ఎలా వస్తాయని ప్రశ్నించారు.

చివరి పైసా వరకూ వస్తాయి: ఆకుల

రాష్ట్రానికి రావలసిన నిధుల్లో చివరి పైసా వరకూ వస్తాయని బీజేపీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ అన్నారు. నిధులిచ్చేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఐదు డిమాండ్లు తప్ప ఇప్పటికే మిగిలినవి నెరవేర్చిందని చెప్పారు. చంద్రన్న బీమా పథకానికి నిధులు పెట్టారని, అయితే ఆ పథకాన్ని తొలుత ప్రారంభించి ప్రధాని మోదీ అని.. దానిని చంద్రబాబు అందిపుచ్చుకున్నారని అనగా, టీడీపీ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తంచేశారు. కాగా, జగన్ అధికారంలోకి రావడం కల్ల అని పార్వతీపురం ఎమ్మెల్యే చిరంజీవులు అన్నారు. అబద్ధాలతో ఆయన ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మధ్యాహ్నభోజన పథకంలో వారానికి ఐదు గుడ్లు ఇవ్వడం వల్ల పిల్లల్లో ఎదుగుదల లోపం దూరమవుతుందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. శానిటరీ న్యాప్‌కిన్స్‌కు రూ.27 కోట్లు కేటాయించడం పట్ల మహిళగా, డాక్టర్‌గా గర్వపడుతున్నానని చెప్పారు.










విజయవాడలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఉద్యోగుల జేఏసీ నేతలు అశోక్‌బాబు, చంద్రశేఖర్, విద్యాసాగర్ తదితరులు, పార్లమెంటు ఆవరణలో నినాదాలు చేస్తున్న టీడీపీ, వైసీపీ ఎంపీలు



ఆందోళనలో పాల్గొన్న ఎంపీ గల్లా జయదేవ్ కుమారుడు సిద్ధార్థ

హోరెత్తిన హోదా పోరు

(మూడో పేజీ తరువాయి)

జ్యుయలరీ షాపుల బంద్ చేపట్టారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.పోతులూరి ఆచారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ చేపట్టి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో ప్రకాశంజిల్లా ఒంగోలులో ర్యాలీ నిర్వహించారు. విజయవాడ మున్సిపల్ స్టేడియం వద్ద ఏజేసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. 'మా ఆశల్ని, ఆశయాల్ని తల్లకిందులు చేయొద్దు..రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి ఆదుకోండి' అంటూ శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్ తిరుపతిలో క్రేన్‌కు తలకిందులుగా వేలాడుతూ నిరసన తెలిపారు.

కేంద్రం కక్షసాధింపు: అశోక్‌బాబు

విజయవాడ(గవర్నర్‌పేట), మార్చి 13(ఆంధ్రజ్యోతి): విభజన హామీలు అమలుపరిచే వరకూ ప్రజల పక్షాన రాజీలేని పోరాటానికి ఉద్యోగ సంఘాల జేఏసీ సిద్ధంగా ఉందని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌బాబు స్పష్టం చేశారు. విభజన హామీలపై కేంద్ర ప్రభుత్వ ధోరణికి నిరసనగా మంగళవారం సాయంత్రం నగరంలో జేఏసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

▸ మరో ఉద్యమం: బొప్పరాజు

విజయవాడ: రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం సమైక్యాంధ్ర ఉద్యమం తరహాలో ఉద్యోగ సంఘాలు మరో పోరాటానికి సిద్ధం కాబోతున్నాయని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. ప్రణాళిక రూపొందించడానికి కేఆర్ సూర్యనారాయణ, ఫణి పేర్రాజు బృందంతో ఓ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

ఏడో రోజూ స్తంభనే!

▸ టీడీపీ ఎంపీల పోరు ఉధృతం

▸ లోక్‌సభ వెల్‌లోకి వెళ్లి ఆందోళన

▸ సర్దార్ పటేల్‌గా శివప్రసాద్

న్యూఢిల్లీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలంటూ టీడీపీ ఎంపీలు వరుసగా ఏడోరోజు కూడా లోక్‌సభను స్తంభింపజేశారు. హోదా, రైల్వే జోన్, కడప స్టీల్‌ప్లాంట్, దుగరాజపట్నం పోర్టును వెంటనే ప్రకటించాలంటూ నినదించారు. మంగళవారం ఉదయం సభ ప్రారంభం కాగానే.. టీడీపీ ఎంపీలు ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి వచ్చారు. వైసీపీ ఎంపీలు కూడా వెల్‌లోకి వచ్చి నిరసనకు దిగారు. రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన తర్వాత తొలిసారి కర్నూలు ఎంపీ బుట్టా రేణుక వెల్‌లోకి వచ్చారు. వైసీపీ ఎంపీలతోనే ఆమె నిలబడి చేతిలో ఎటువంటి ప్లకార్డు పట్టుకోకుండా నినాదాలు చేశారు. మరోవైపు.. రిజర్వేషన్ల అంశంపై రాష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వాలంటూ టీఆర్ఎస్ ఎంపీలు, పలు అంశాలపై అన్నాడీఎంకే, తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు స్పీకర్ పోడియం చుట్టూ చేరి.. చిన్న మోదీ పెద్ద మోదీ వేర్వేరుకాదంటూ పెద్దఎత్తున నినాదాలిచ్చారు. సభ ప్రారంభమైన రెండు నిమిషాల్లోనే స్పీకర్ సుమిత్రా మహాజన్ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైనా పరిస్థితిలో మార్పులేదు. పది నిమిషాలు నిరసనల మధ్యే సభ జరిపారు. ఆ సమయంలో ఎంపీలు నినాదాలు మానేసి 'ఓ' అంటూ పెద్దపెట్టున అరవడంతో స్పీకర్ ఏకంగా చెవులు మూసుకున్నారు. సభంతా గందరగోళంగా మారడంతో బుధవారానికి వాయిదా వేశారు. బీజేపీ అభిమానించే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వేషధారణలో టీడీపీ ఎంపీ శివప్రసాద్ సభకు వచ్చారు. మాగంటి బాబు సభలో తిరుపతి లడ్డూ ప్రసాదం పంచిపెట్టారు. సభ వాయిదా పడ్డాక కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, అనంత్‌కుమార్‌లతో టీడీపీ ఎంపీలు చాలాసేపు చర్చించారు. ప్యాకేజీ విషయంలో మొండిచేయి చూపడంతోనే కేబినెట్ నుంచి వైదొలిగామని ఎంపీలు వివరించారు.

చర్చకు అనుమతిస్తా.. ప్లకార్డులొద్దు: వెంకయ్య

నిబంధనల ప్రకారం ఎంపీలు లేవనెత్తిన అంశాలపై తాను చర్చకు అనుమతిస్తానని.. అయితే ప్లకార్డులు, బ్యానర్ల వంటివి సభకు తీసుకురావద్దని రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. సభ సజావుగా జరగకపోవడంపై మంగళవారం ఉదయం సభ ప్రారంభమైన వెంటనే వెంకయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ మట్లాడారు. వెంకయ్య మాట్లాడిన వెంటనే ఎంపీలు వెల్‌లోకి రావడానికి ప్రయత్నించగా మధ్యాహ్నానికి, తర్వాత రోజంతా సభ వాయిదా పడింది.

అశోక్, సుజనా ప్రసంగ పాఠంపై అభ్యంతరాలు

▸ రాజీనామా చేసి 4 రోజులైనా వివరణకు నోచుకోని కేంద్ర మాజీ మంత్రులు

న్యూఢిల్లీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): కేంద్రమంత్రివర్గం నుంచి అశోక్‌గజపతిరాజు, సుజనాచౌదరి రాజీనామా చేసి 4 రోజులు దాటినా నిబంధనల ప్రకారం వారు ఉభయసభల్లో చేయాల్సిన ప్రసంగ పాఠాలకు రెండు సభల సచివాలయాలు అభ్యంతరం తెలుపుతున్నట్లు తెలిసింది. ఒక మంత్రి రాజీనామా చేసిన తర్వాత లోక్‌సభలో 199(1), రాజ్యసభలో 241 నిబంధనల ప్రకారం రాజీనామాకు దారితీసిన కారణాలను ఆయా సభలకు తెలిపే అవకాశం ఉంటుంది. వారిద్దరూ ప్రసంగ పాఠాన్ని సభాపతులకు, సచివాలయాలకు పంపారు. అయితే ప్రసంగాన్ని మార్చుకోవాలంటూ సచివాలయాల నుంచి, సభాపక్ష నాయకుల నుంచి అభ్యంతరాలు వచ్చినట్టు తెలుస్తోంది. ఇందుకు అశోక్‌గజపతిరాజు ఒప్పుకొన్నా... మార్పులు చేసేందుకు తాను సిద్ధంగా లేనట్లు సుజనాచౌదరి తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది.